స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ. 92

గోల్కొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

నంపుటి 15 సంచిక 144 | హైదరాబాద్ | ఆదివారం | 3.6.1962 | 8 పేజీలు 10 నయాపైసలు

పారిశ్రామిక గృహనిర్మాణ సహాయ పథకం

రాష్ట్ర ప్రభుత్వాలకు రు. 49 కోట్లు మంజూరు

న్యూఢిల్లీ, జూన్ 2: పారిశ్రామిక గృహనిర్మాణ సహాయ పథకం క్రింద కేంద్ర ప్రభుత్వం రు. 4285.89 లక్షలు మంజూరు చేసింది. ఆ మొత్తంలో రాష్ట్ర ప్రభుత్వాలు, యూనియన్ ప్రాంతాలు 149866 ఇళ్ళు నిర్మించవలసివుండగా 116824 ఇళ్ళను ఇప్పటికినిర్మించడము జరిగింది. ఈ పథకం క్రింద అత్యధిక సంఖ్యలో ఇళ్ళను నిర్మించిన ఘనత ఉత్తరప్రదేశ్‌కు దక్కింది. ఆంధ్రప్రదేశ్ 4180 ఇళ్ళను నిర్మించింది. యజమానులు 18883 ఇళ్ళను నిర్మించారు.

ఇరాక్‌ను వదలి వెళ్లుమని యు.ఎస్. రాయబారికి ఆదేశం

బగ్దాద్, జూన్ 2

ఇరాక్ ప్రభుత్వం అమెరికన్ రాయబారి జాన్‌డి జాన్సెగన్‌ను తమదేశంనుండి వెళ్లిపోవలసిందిగా ఆదేశించింది. వాషింగ్‌టన్‌లోని తన రాయబారి అలిహైదర్ సులేమాన్‌ను ఇరాక్ ప్రభుత్వం అదేవిధంగా ఉపసంహరించుకుంటున్నది. తనదిగా ఇరాక్ క్లెయిముచేసే కువైత్‌కు స్వతంత్ర రాజ్యంగా యునైటెడ్ స్టేట్సు గుర్తించినందుకు ఇరాక్ ఇట్టి చర్యను తీసుకుంటున్నది.

సెకండరీ గ్రేడ్ బేసిక్ ట్రెయినింగ్ పరీక్ష ఫలితాలు

హైదరాబాద్, జూన్ 2

గత ఏప్రిల్‌లో నిర్వహింప బడిన సెకండరీగ్రేడ్ ఒక సంవత్సరం బేసిక్ ట్రెయినింగ్ పరీక్ష (తెలంగాణ ప్రాంతం) ఫలితాలు దిగువనీయబడినవి.

థియరీ ప్రాక్టికల్స్‌లో ప్యాసయినవారు

2 3 6 8 9 11 12 13 14
15 16 19 20 21 22 24 25
26 27 28 29 30 31 32 33
34 35 36 37 38 39 40 41
42 43 44 45 48 49
50 51 52 54 55 58 59 60
61 62 63 64 65 66 67 68
70 71 73 74 75 76 77
78 79 80 81 82 83 84 86
87 88 89 90 91 92 93 94
95 96 98 99 100
102 3 4 5 6 7 8 9 10 11
12 14 15 16 17 18 19 211
12 13 14 15 16 17 18 19 20
21 22 23 24 25 26 28 29
30 32 33 34 35 36 37 38
39 40 41 42 50 51 52 53
54 56 58 59 60 61 62
63 64 65 66 72 73 74 75
76 77 78 79 80 82 84 85 87
88 91 92 94 95 98 99 300
2 5 6 7 8 9 10 11 12 13
14 15 16 17 18 19 20 21
22 23 24 25 26 27 28 29
30 31 32 33 34 35 36 37
38 39 40 41 42 43 44 45
46 47 48 49 50 51 52 53
54 55 56 57 58 59 60 61
62 63 64 65 66 67 68 69
70 71 72 73 74 75 76 77
78 79 80 81 82 83 84 85
86 87 88 90 91 92 93 94
95 96 97 98 99 400 2 3 4
5 6 7 8 9 10 11
12 13 14 15 16 17 18 19
20 21 22 23 24 25 52 53
54 55 56 57 58 59 60 61
62 63 64 65 66 67 68 69
70 71 72 73 500 1 2 3 5
6 7 8 9 10 11 12 13 14
15 16 17 18 19 20 21 22
23 24 25 26 30 31 32 34
35 36 37 38 39 40 41 42
43 44 45 46 48 49 50 51
52 53 54 55 56 57 58 59
60 61 63 64 65 67 68 69
71 73 74 75 76 77 78
79 81 82 83 85 86 88 90
92 95 98 602 3 4 5 6 7 8
9 10 11 12 13 14 15 16
17 18 19 20 21 22 23 24

(రెండవపేజీ చూడుడు)

కొత్తగా మూడు అఖిల భారత సర్వీసులు

ఏర్పాటు చేయుటకు కేంద్రం తలంపు

న్యూఢిల్లీ, జూన్ 2

ఇండియన్ సర్వీస్‌ఆఫ్ ఇంజనీర్స్, ఇండియన్ ఫారెస్టుసర్వీస్, ఇండియన్ మెడికల్ సర్వీస్ పేరిట తలపెట్టబడిన మూడు అఖిలభారత సర్వీసులుప్రస్తుత మున్న అఖిల భారత సర్వీసులమాదిరిగానే యుండగలవని అధికార రీత్యా ప్రకటించబడింది.

కేంద్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ నిర్వహించు పోటీ పరీక్షల ద్వారా యీ సర్వీసులకు నియామకం జరుగుతుంది. అయితే ప్రతిరాష్ట్రంలోకొన్నిస్థానాలు ప్రమోషన్‌ల ద్వారా భర్తీచేయబడును. మూడు నూతన సర్వీసుల ఏర్పాటును గూర్చి తమ అభిప్రాయాలు తెలియజేయాలని రాష్ట్ర ప్రభుత్వాలు కోరబడినవి, రాష్ట్రాల అభిప్రాయాలందినతర్వాత కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌తో సంప్రదించి పథకానికి తుదిరూపమీయబడును.

ప్రతి జిల్లాకొక వృత్తిశిక్షణ ఉన్నతపాఠశాల

ఏర్పాటుకు వృత్తి విద్యా శిక్షణ కౌన్సిల్‌లోప్రతిపాదన

వివిధ వృత్తులలో శిక్షణ సౌకర్యాల పెంపొందింపునకు విద్యామంత్రి సూచన

హైద్రాబాద్, జూన్ 2

వృత్తి శిక్షణ ఉన్నత పాఠశాలల అవసరం చాలా యుందని, ప్రతి జిల్లాలో కనీసం ఒక వృత్తిశిక్షణ ఉన్నతపాఠశాల, మరొక మాధ్యమిక పాఠశాల యుండాలని అప్పుడే వివిధ వృత్తులందు పెక్కు మందికి సరియైన శిక్షణ నీయ వీలౌతుందని ఆంధ్రప్రదేశ్ విద్యా మంత్రి శ్రీ పి.వి.జి. రాజు సూచించారు.

వృత్తి విద్యా వ్యాపార శిక్షణ రాష్ట్ర కౌన్సిల్ రెండవ సమావేశములో శ్రీ పి. వి. జి. రాజు ప్రసంగిస్తూ మూడవ ప్రణాళిక మొదటి మూడు సంవత్సరాల్లో దేశమందలి వృత్తి శిక్షణ సంస్థల సంఖ్యను 167 నుండి 318కి పెంచి, అందు ఒక లక్ష మందికి సౌకర్యం కల్పించుటకు ఉద్దేశించబడిందని, యీ విస్తరణ పథకం క్రింద ఆంధ్రప్రదేశ్‌కు 8 కొత్త సంస్థలు లభిస్తాయని, అవసరముగా 8180 మందికి అందు శిక్షణావకాశ ముంటుందని తెలియజేశారు.

నేత, వడ్రంగము, కమ్మరిపని మొదలైనవి కొన్ని కులాల వృత్తులుగా మన దేశంలో మన్నవి. అట్టి వృత్తులను వేర్పుతో నభిలషించువారందరికి శిక్షణాసౌకర్యాలు కల్పించాలి. అప్పుడే జనాభా పెరుగుదల వల్ల ఉత్పన్న మగుచున్న నిరుద్యోగ సమస్య తీరగలదు. పారిశ్రామికాభివృద్ధితోపాటు మనకు సుశిక్షితులైన వృత్తి పరులు అవసరమౌతారు. భారత దేశంలో 80శాతం జనాభాకు మాత్రం ఉన్నతవిద్య లభ్యమౌతుంది. మిగతా 70 శాతానికి వృత్తి విద్యలో శిక్షణ సౌకర్యా లొనగూర్చాలి. కనుకనే వృత్తివిద్యా పాఠశాలలకు అవకాశం కల్పించాలని శ్రీ పి. వి. జి. కోరారు.

8 వ తరగతి చదివేవరకు విద్యార్థుల అభిరుచులను తెలుసుకొనుటకు వీలౌతుంది. సాధారణ విద్య, వృత్తి విద్యగరపాల్సిన విద్యార్థులను అప్పుడే విడదీయాలని విద్యా మంత్రి సూచించారు.

విజ్ఞానశాస్త్రం, సాంకేతిక శాస్త్రం అభివృద్ధితో పశ్చిమ దేశాలందు సాధించబడుచున్న ప్రగతిని భారతీయులు అనుసరించుటలేదని, పారిశ్రామిక విప్లవాన్ని నిజానికి భారతదేశం అధిగమించిందనే చెప్పవచ్చును. ప్రస్తుతము మన దేశములో జరుగుచున్న పారిశ్రామికవిప్లవం యింతవరకు మన మందుకొనని స్థాయి నందుకొనుటకై త్వరితగతిని సాగిపోవుచున్నదని ఆయన అన్నారు.

అంతకు ముందు సాంకేతిక విద్య డైరెక్టర్ శ్రీ సి.వి.డి.మూర్తి స్వాగతము చెబుతూ ప్రస్తుత మున్నవాటిని విస్తరించి నూతనంగా 8 పారిశ్రామిక శిక్షణ పాఠశాలలను స్థాపించుటకు మూడవ ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్‌కు 2 కోట్లు కేటాయించబడినవన్నారు. వీటిలో విద్యార్థులే గాక పారిశ్రామిక సంస్థల్లో పనిచేయు కార్మికులకు తీరిక సమయంలో శిక్షణ యేర్పాటు చేయుట కుద్దేశించబడిందని ఆయన చెప్పారు.

నాగ విద్రోహులకు గస్తీ దళాలకు ఘర్షణ

8 గురు నాగవిద్రోహుల మృతి, మరో ముగ్గురికి గాయాలు

ఇంఫాల్, జూన్ 2

మణిపూర్ లోనియుఖ్రుల్ సబ్‌డివిజన్ సెరిహో పర్వత ప్రాంతములో సాయుధ వాగా విద్రోహులు, గస్తీ దళాలకు మొన్న జరిగిన ఘర్షణ ఫలితంగా 8 గురు నాగవిద్రోహులు మరణించారని, మరోముగ్గురు గాయపడ్డారని, గాయపడిన వారిలో తన్ తకుశాను గవర్నర్ గౌరవించువాడు ఒకడున్నాడని, గాయపడినవారందరు అరెస్టు చేయబడ్డారని తెలిసింది.

గయజిల్లాలో వడదెబ్బకు 25గురి మృతి

గయ, జూన్ 2

గతవారం గయ మీదుగా వీచిన వడగాలికి గయ జిల్లాలో 25 గురు చనిపోయారని అనధికార రీత్యా తెలిసింది. నూరు మందికి పైగా వడదెబ్బకు గురికాగా చికిత్సకయి వైద్యాలయాలలో చేర్చారట. చనిపోయిన వారిలో 9 మంది గయ నగరానికి చెందిన వారే వున్నారు. గత మంగళవారం గయలో 11.7 డిగ్రీల ఫారన్‌హీట్ ఉష్ణోగ్రత ఉంటుంది.

గుజరాత్-రాజస్థాన్ మధ్య ఉత్తరప్రత్యుత్తరాలు

ఇకపై హిందీలోనే జరుపుటకు నిర్ణయం

త్రివేంద్రం, జూన్ 2

గుజరాత్ ప్రభుత్వంతో రాజస్థాన్ ప్రభుత్వం ఇకపై దేవనాగరలిపి హిందీలో అధికార ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతుందని ప్రకటించబడింది.

రాజస్థాన్ ప్రభుత్వం యింతవరకే మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బిహార్, హిమాచల్‌ప్రదేశ్, ఢిల్లీ ప్రభుత్వాలతో హిందీలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుచున్నది.

కంట్రాక్టులుపొందని 14 గ్రూప్‌సొసైటీలు

లైసెన్సులుపునరుద్ధరించాలని రాష్ట్రగిరిజనవారి సమాఖ్యతీర్మానం

హైద్రాబాదు, జూన్ 2

వర్తమానసంవత్సరంలో కాంట్రాక్టులుపొందని 14 గ్రూప్ సొసైటీలు లైసెన్సుల పునరుద్ధరించ వలసిందని రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతూ రాష్ట్ర గిరిజనవారల సహకార సంస్థల సమాఖ్య కార్యవర్గంనిన్న జరిగినసమావేశంలో ఒక తీర్మానంచేసింది.

కాటి గిరిజన వారల గ్రూప్ సహకారసంస్థలకు గ్రామాలలోని గిరిజన సహకారసంస్థలకు నడుస్తున్న సంవత్సరానికి లైసెన్సులు మంజూరు చేయవలసిందని రాష్ట్రప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ రాష్ట్రగిరిజన సహకార సంస్థల సమాఖ్య కార్యవర్గం తీర్మానం చేసింది.

సంస్థకు సంబంధించిన అంశాలను గురించి మరోరెండు తీర్మానాలు చేయబడినవి.

.....

అస్సాం శాసనసభ బడ్జెట్ సమావేశం

షిల్లాంగ్, జూన్ 2

ఈ నెల 5వ తేదీనుండి ప్రారంభం కాగల అస్సాంశాసనసభ బడ్జెట్‌సమావేశంలో, ఇటీవల 170 మంది కాగా తిరుగుబాటు దారులు తూర్పు పాకిస్థాన్‌కు పారిపోవడం గూర్చి చర్చకు తెలబడుతుంది. ఈ అంశంపై ఒక ప్రతిపాదన మరోతీర్మానము చర్చకు పెట్టడానికి అనుమతి కోరబడింది గూడా.

దొంగకుబదులు కానిస్టేబుల్‌కు చావుదెబ్బలు!

హైద్రాబాద్, జూన్ 2

పోలీస్ కానిస్టేబుల్‌నే దొంగ అనుకొని చావమోదిన సంఘటన నిన్నరాత్రి జరిగింది.

దోవల్‌గూడాలోగల గోల్కొండ సిగరెట్ ఫ్యాక్టరీ ప్రైవ్రయిటర్ ఇంటి కాంపౌండులోకి ముగ్గురు నల్గురు దొంగలు దూరి కిడికీ ఇనుపచువ్వలవంచి ఇంటిలోన ప్రవేశించ ప్రయత్నించుతుండగా చౌకీదార్ కనిపెట్టి వీధిలోకివచ్చి "దొంగలు దొంగలు" అని కేకలువేయ ప్రారంభించాడు. గస్తీపైనున్న ఇద్దరు పోలీస్ కానిస్టేబుల్‌లు వాచ్‌మన్‌ను దొంగగా అనుమానించి పరికించేలోగా అసలు దొంగలు ఇంటినుండి బయటికివచ్చి పారిపోసాగారు. కానిస్టేబుల్ సంత్‌సింగ్ ఒక దొంగను పట్టుకోగా ఆ దొంగ తనవద్దగల ఇనుప కడ్డీతో కానిస్టేబుల్‌ను కాది వడగొట్టి తప్పించుకోపోయాడు. ఆతర్వాత ఇంటినుండి బయటికివచ్చిన గృహయజమాని పడిఉన్న కానిస్టేబుల్‌నే దొంగఅనుకొని తాను మందు నింపి తెచ్చిన తుపాకి మడమతో చావగొట్టాడు. తెలివితప్పి పడిఉన్న కానిస్టేబుల్‌ను వెలుతురుకు లాగుకోవచ్చిన తర్వాతగాని యథార్థస్థితిని గ్రహింపగలుగలేదు. కానిస్టేబుల్ ఉస్మానియా ఆస్పత్రిలో చేర్పబడినాడు.

.....

శ్రీమతి సీతాయుద్ధవీర్ (రాజ్యపత్ర సభ్యురాలు) మహిళా విద్యా వ్యవహారాల జాతీయ మండలి సభ్యురాలుగా నామినేట్ చేయబడ్డారు.

ఆంధ్ర ప్రదేశ్ భవనాల కంట్రోల్ శట్టముక్రింద అకామడేషన్ కంట్రోలర్‌గా శ్రీ పి. ఆర్. రాధాకృష్ణయ్య నియమింపబడ్డారు.



రాష్ట్ర ప్రభుత్వ దేవాదాయ, స్మాల్ సేవింగ్స్ శాఖల మంత్రిణి శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి హైద్రాబాద్‌లో 8 వ క్వార్టర్లీ బహుమతి కాండ్ల డ్రాకు ఈనెల మొదటితేదీన ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ జి. ఎస్. మెల్‌కోటే ఎం. పి. అధ్యక్షత వహించారు.

ఎం.ఏ., ఎం.ఎస్సి., బి.ఎస్సి పార్టు-2 (3వై.డి.సి.), బి.ఎస్సి నర్సింగ్ పరీక్షాఫలితాలు

హైద్రాబాద్, జూన్ 2

ఉస్మానియా విశ్వ విద్యాలయము గత మార్చిలో నిర్వహించిన ఎం.ఎస్సి. (ప్రీవియస్, ఫైనల్), కెమిస్ట్రీ, జువాలజీ, ఎ ఎస్.సి.(ప్రీవియస్) ఆస్ట్రానమి ఫలితాలు దిగువ ఇవ్వబడినవి:

ఎం.ఎస్.సి. కెమిస్ట్రీ (ప్రీవియస్)

34 35 37 38 39 41 42
43 44 45 46 47 48 49 51
52 53 55 56 57 58 59 60
64

ఫైనల్

మెరిట్ వారీగా ప్రథమశ్రేణి

194 ఎ. మురళీ కృష్ణ.
193 కె.ఎస్.ఆర్. కృష్ణమోహన్ రావు
195 ముప్పనేని మోహన్ రావు.
201 సుధా మోహన్.
200 కొలిపాక శ్రీలక్ష్మి.

ద్వితీయ శ్రేణి

190 91 92 96 97 98 99
202.

జువాలజీ (ప్రీవియస్)

152 53 54 56 57 58 59
60 61 62 63 64 65 66 67
68 69 70 71 72.

ఫైనల్

మెరిటువారీగా ప్రథమశ్రేణి

244 సయ్యద్ మహ్మద్ గౌసుద్దీన్
257 నవియా సుల్తానా.
246 కె. వెంకటేశ్వరరెడ్డి
252 జయదేవి
253 పి ఎస్. లలిత కుమారి
239 గుండారెడ్డి
254 కె-ఎస్-రుక్మిణి
240 ఎ. కైలాస్ మోహన్ జాన్సో
249 కాంత్
251 ఇందు ఆర్. కట్టి
241 మహ్మద్ జాఫర్ ఇక్బాల్
248 చంద్రమణి
245 సురయ్యా రషీద్
243 లోకా బంకట్ ప్రసాద్
256 ఎం. సరళాదేవి
255 రత్నమాల
250 జి. నళిని

ద్వితీయ శ్రేణి

242 47

ఆస్ట్రానమి ప్రీవియస్

1 2 3 4 5 6.

ఎం.ఏ. (ఫయినల్), రివిజియన్ కల్చర్, ఎం-ఏ- మరాఠి, ఫిలాసఫి ప్రీవియస్ మరియు ఫయినల్ ఫలితములు:

(చివరిపేజీ చూడుడు)

చిత్తూరు ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు

హైదరాబాద్, జూన్ 2

చిత్తూరు నుండి లోకసభకు జరిగే ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి టి. ఎన్. విశ్వనాథరెడ్డిని బలపరచ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టి కార్యవర్గం నిర్ణయించింది. రాష్ట్ర కమ్యూనిస్టు పార్టి కార్యవర్గం శ్రీ ఎన్. రామారావు అధ్యక్షతన సమావేశమైంది. చిత్తూరు నుండి జరిగే ఈఉపఎన్నికలో స్వతంత్ర పార్టి అభ్యర్థులు ఆచార్యరంగా పోటీ చేస్తున్నారు.

ఈ నియోజక వర్గంలో కమ్యూనిస్టు పార్టికి గమనార్హమైన బలం ఉన్నా స్వయంగా ఈస్థానాన్ని గెలువగలుగలేదని పార్టి తన అభ్యర్థిని నిలబెట్టడంవల్ల ప్రజాస్వామిక ఓట్లను చీలదీసి స్వతంత్ర పార్టి విజయానికి తోడ్పడట మవుతుందని ఈకార్యవర్గం అభిప్రాయపడింది; తెలాలి ఓటర్ల వలెనే ఆచార్య రంగాను చిత్తూరు పజలు ఓడించాలని కోరింది.

పెరుగుచున్నధరల నరికట్టాలి

గవర్నరుకు సోషలిస్టు కార్యకర్తల నివేదిక

హైద్రాబాద్, జూన్ 2

హైద్రాబాదు, నికింద్రాబాదు నగరాలకు చెందిన సోషలిస్టుకార్యకర్తలు దాదాపు 500 మంది గతరాత్రి గవర్నరుకు ఒకనివేదిక నందజేస్తూ ఆహారధాన్యాలు, యితర జీవితావసర వస్తువుల ధరల పెరుగుదలను అరికట్టాలని అభ్యర్థించారు- అంతకుముందు వారు డిరేగింపుజరిపి పెరుగుచున్న ధరలనరికట్టాలని నినాదాలు చేశారు.

రెండు రోడ్డుప్రమాదాలు

హైద్రాబాద్, జూన్ 2

నేటి ఉదయం సంగం వద్ద ఒక ముదుసలి స్త్రీ కారుక్రిందికి వచ్చి తీవ్రముగా గాయపడి చనిపోయింది. కారుడ్రైవరుకుంటా డ్రైవరు తప్పించుకొని వెళ్ళాడు. గాయపడిన వ్యక్తి ఆస్పత్రిలో చేర్పబడ్డాడు.

.....

రాజకీయఖైదీలందరిని విడిచిపెట్టాలి

నేషనల్ అసెంబ్లీ నూతనసభ్యుల అభ్యర్థన

ఢాకా, జూన్ 1

రాజకీయఖైదీలందరిని, మాజీప్రధాని హెచ్. ఎస్. సుహ్రవర్దీతోసహా విడిచిపెట్టాలని పాక్ నేషనల్ అసెంబ్లీకి యీమధ్య యెన్నుకోబడిన సభ్యులు ముగ్గురు, తూర్పుపాకిస్థాన్ ప్రాంతీయ అసెంబ్లీ కౌన్సిలర్లు 8 గురు అభ్యర్థించారు.

నేషనల్ అసెంబ్లీ నూతనసభ్యుడు ఒకరు రాజకీయఖైదీలను విడిచిపెట్టాలని పాక్ ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ ప్రస్తుతం జైళ్ళలోనున్న కొందరు రాజకీయనాయకుల కుటుంబాలు ఆర్థికంగా పెక్కు కష్టాలకు గురియగుచున్నవని తెలియజేశారు.

...—

జూన్ 2, 3 తేదీలలో ఏర్పాటైన 8 వెన్యూమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి కరీంనగర్ పర్యటన రద్దు అయింది.

28 సం॥ ల అనుభవం—వేల కొలది కేసులు బాగు చేసి నాము వరిబీజము, బుడ్డ బోద బుడ్డ (పురుషులు ఎక్కువ తక్కువ) సంబంధమైన వ్యాధులు అపరేషన్ లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును.

వివరములకు:— రే అండ్ కో (రిజిస్టర్డు)
దవాఖానా
నయా బస్‌డిపో దగ్గర గౌలిగూడా.
హైద్రాబాద్
టెలిఫోన్ నెంబర్: 5870.

ప్రకటన
హైద్రాబాద్ కెమికల్ & ఫార్మస్యూటికల్ వర్క్సు లిమిటెడ్
హైద్రాబాద్
ఈథర్ ఎనాస్థెటిక్, ఈథర్ సాల్వెంట్ & ఇన్‌ఫెక్టాన్ గ్రైవాటర్ మినహా మిగతా అన్ని ప్రొడక్టులకు హైద్రాబాద్, సికింద్రాబాద్, నగరములకు మెసర్స్ ఫార్మ ఏజన్సీస్ సుల్తాన్‌బజార్, హైద్రాబాద్ వారిని ఏజంట్లుగా నియమించామని తెలుపుటకు సంతసించుచున్నారు అన్నివిధములైన విచారణల నిర్వహించుటకు (A. A.) పై ఏజంట్లకు పంపగోరుచున్నాము.

హాస్య శృంగార రసప్రధానమైన వాస్తవిక కుటుంబ గాథ

విజయా వారి
గుండమ్మ కథ
డైరెక్షన్: కె. కామేశ్వరరావు బి.ఏ
చిత్రాలు.... నాగిరెడ్డి & చక్రపాణి

తా: బాగేశ్వరరావు, జి. మున, ఎన్. టి. రామారావు, పి. సి. శ్రీ, ఎస్. వి. రంగారావు, విజయలక్ష్మి, రమణారెడ్డి, సూర్యకాంతం.

7-6-62 (గురువారం) గొప్ప విడుదల

ప్రభాత్ హైద్రాబాదు & అలంకార్ సికింద్రాబాదు
మరియు రామా- వరంగల్. మోహన్- నిజామాబాద్
విజయ విడుదల.



అతని వంకచూడు

అతనిముక్కు దురద పెట్టును లేదా గొంతు జలుబుచేయును.

అతడు ప్రక్కమీద కూర్చుండును లేదా కిటికీవైపు పరుగెత్తును.

అతడు శ్వాస నిరంధము ను అనుభవిస్తూ ఊపిరికై ఎగరోజును.

అతని శ్వాస పొట్టిది, శీఘ్రమైనది.

అతని ఉచ్ఛ్వాసకఠినము, దీర్ఘము. దగ్గువప్పుడు చెమర్చును. అతని పెదవులు పాలిపోయినవి.

అతని ముఖము ఒక చరిత్ర చెప్పును.

అదిఉబ్బసము

మూర్తీభవించిన జాలి మరియు ఆదుర్దా, కన్నీరు చాల అగాధమైనట్లు దీనిని అశ్రు సంతోషము కలుగునదిగా చేయును.

నవరత్న కల్ప

సేవించుడు.

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి

NAVARATNA KALPA
Pharmacy,
Jullundur City (India)

అలహాబాద్ బ్యాంక్ లిమిటెడ్

స్థాపితం: 1865

భారత్ బ్యాంకుకు అనుబంధించబడినది.

రిజిస్టర్డు కార్యాలయము
14, ఇండియా ఎక్స్ఛేంజి ప్లేస్
కలకత్తా-1.

అధికారము పొందిన మూలధనము
రు. 1,00,00,000
చందా మూలధనము
రు. 60,00,000
చెల్లించబడిన మూలధనము
రు. 45,50,000
రిజర్వుఫండ్-
రు. 1,08,00,000

హైదరాబాద్ ఆఫీసు:-
జవహర్ లాల్ నెహ్రూరోడ్.

అన్ని విధములైన బ్యాంకు వ్యాపారములు నిర్వహించబడును.

ఇండియా అంతట బ్రాంచీలు మరియు ప్రపంచములోని ముఖ్య పట్టణములలో ప్రతినిధులు

ఎం. జె. మ్యాక్ లారెన్
జనరల్ మేనేజర్.

SABA.

నేవీ ఆఫీస్,

విశాఖపట్నం

నావల్ స్టోర్స్‌కు నిరుపయోగమై పెద్ద మొత్తములో నిల్వయున్న బూట్లు, బ్యాటరీలు వెట్ అండ్ డ్రై సెల్స్/రబ్బర్ కవర్డు ఎలక్ట్రిక్ కేబుల్స్, స్టీల్ వైర్ రోప్స్ బ్రాస్ రాగి అల్యూమినియం లెడ్, కొయ్య మున్నగు వాటి స్క్రాప్ వస్తువులను విశాఖపట్నం నావల్ స్టోర్స్ డిపోవద్ద 19.6-1962 ఉ. 10-00 నుండి సా. 4-30 మధ్యన బహిరంగ వేలంలో అమ్మబడును. 1962 జూన్ 15, 16, 18 తేదీలలో ఆఫీసు పనివేళలలో వస్తువులను తనిఖీ చేసుకోవచ్చును. ఎవరిపాటను అంగీకరించబడునో అట్టివారు వేలం ప్రదేశమున అమ్మకపు మొత్తంలో 25% డిపాజిట్ చెల్లించి మిగతా పైకమును 8 రోజులలోపు స్టేట్ బ్యాంక్/ ట్రజరీలో చెల్లించవలెను. ఇతర వివరములు డిప్యూటీ నావల్ స్టోర్ ఆఫీసర్, విశాఖపట్నం నుండి పొందవచ్చును.

D-A 206(14)/62

శుభకృత్ సం॥ జ్యేష్ఠ శు॥ పాడ్యమి
పా 5-81 మృగశిర రా 9-26
ఉ వ 9-22 మొ॥ 10-58 వరకు
(శాలివాహన శకము: 1884, 8-6-1962 ఆదివారము

శుభకృత్ సం॥ జ్యేష్ఠ శు॥ విదియ
పా 4.43 అర్ద్రా రా 8-38
ఉ వ 11-54 మొ॥ 1-31 వరకు
(శాలివాహన శకము: 1884) 4-6-1962 సోమవారము

"కలవాడు లేని వాడు సబలుడబలుడు మూఢ బుద్ధి ప్రౌఢుడనగా వలదెవ్వరికైన జనని కలిమియ యత్యంత సౌఖ్యకరమై యుండున్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

8 జూన్ 1962

ఆదివారము

ఆంధ్ర ప్రదేశ్‌కు అన్యాయం

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి న్యాయం జరుగని, జరుగుతు లేని విషయాలు చాలా ఉన్నవని చెప్పవచ్చును. అయితే మన రాష్ట్రానికి అన్యాయం అనగానే రైల్వే మొట్ట మొదటగా స్ఫురించు తుందనడంలో మాత్రం యెట్టి సందేహం లేదు. ఎందుకంటె రైల్వే రంగములో మన రాష్ట్రానికి దొరుకుతున్న ప్రాధాన్యము అంత స్వల్పమైనది, అంత అల్పమైనది. అసలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనేది ఒకటి రైల్వే ఉన్నతాధికారుల, రైల్వేశాఖ మంత్రుల దృష్టిలో ఉన్నదా అన్న అనుమానం సైతం మనకు కలుగకమానదు. లేకుంటే యిది యీ నాటి సమస్యగనుకనా! ఎన్ని సంవత్సరాల నుండి విన్న వించుకుంటున్నాం! అయితే ఫలితం మాత్రం శూన్యం. తప్పు మనది కాని విన్నపాలతో పనులు నెరవేరు తాయనుకోవడం వొట్టి అమాయకత్వం. కనీసం మన విన్నపాలను, విజ్ఞప్తులను సానుభూతితో పరిశీలించే వాడు గుడ ఉన్నట్టులేదు. మనదంతా అరణ్యరోదనముగా తయారయినది.

వాలుగయిదు సంవత్సరాల క్రిందటనే ఆంధ్ర ప్రదేశ్ ఆర్థిక, వాణిజ్య, వ్యాపార విషయాల దృష్ట్యా ప్రత్యేకమైన రైల్వే మండలం అవసరమైన రాష్ట్రం. ఈనాలుగయిదు సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం మన పైన ప్రేమాభిమానాలను ఒలకబోసి పరిశ్రమల కేటాయింపులో మనకు ప్రాముఖ్యతను యివ్వకపోయినా గడ్డిలో మెల్లవలె ఆంధ్ర ప్రదేశ్ పారిశ్రామికంగా అభివృద్ధి చెందినదనే చెప్పవచ్చును. పారిశ్రామికీకరణముతో బాటుగా వ్యవసాయ రంగములో ఉత్పత్తులు బాగా పెరిగిపోయినవి. బియ్యము మొదలైన ఆహారధాన్యాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము పుష్కలముగా బయటి రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నది. మాటలకు మామిడి పండ్లనే తీసుకొనవచ్చును; మన రాష్ట్రంలో పండిన ఉత్తమ శ్రేణి రసాల ఫలాలను ఎగుమతిచేయడానికి తగినన్ని వ్యాగన్లే దొరుకడంలేదనిఒక వార్త. మొత్తము మీద మనరాష్ట్రములో వ్యాగన్ల కొరత తీవ్రముగా నున్నదనియే భావించవలెను. ఎగుమతి దిగుమతులు గూడ అంచనాలను మించిపోయినవి. ఉదాహరణకు ఒక్క విజయవాడలోని సరుకుల రవాణా గిద్దినే పరిశీలించుదాము; గడచిన పది సంవత్సరాలలో విజయవాడలో సరుకుల రవాణా రోజుకు 100 వ్యాగన్ల నుండి 600 వ్యాగన్లకు పెరిగిపోయింది. ఈ సంఖ్య తృతీయ ప్రణాళికాంతానికి పదహాండు నూర్ల వరకు పెరుగవచ్చునని అంచనా వేయబడుతున్నది. మన రాష్ట్రంలోని రైల్వే అవసరాలను, యిప్పుడు మనము యెదుర్కొంటున్న సమస్యలను, మన అసౌకర్యాలను తెలుపడానికి యిటువంటి అంకెలను, యిట్టి నిదర్శనాలను యెన్నిటినైనా చూపవచ్చును. అయితే ఊరికే చూపి లాభంలేదు; బధిర శంఖారావం తప్ప వేరుకాదు.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ప్రయాణీకుల రద్దీ, తొక్కిడి, తోపిడి మరొక విషాదకథ. ఇది అఖిల భారతంలో ఉన్న సమస్యలే అంటే యిక చెప్పేదేమీ ఉండదు. ఇప్పుడు దేశం ప్రణాళికల విజయంమీద దృష్టిని కేంద్రీకరించినది; ప్రణాళికల కొరకు ప్రజలు కొన్ని కష్టాలను సహించవలసిందే అంటే అభ్యంతరంపలికే వారెవరూ ఉండరు. అయితే ప్రణాళికా బద్ధమైన ఆర్థిక ప్రగతిలో దేశ లోని అన్ని ప్రాంతాలకు, అన్ని వర్గాలకు అభివృద్ధి కార్యక్రమాలలో సమానమైన ప్రాతినిధ్యం, ప్రాధాన్యత లభించడము ప్రాథమికమైనఆవశ్యకత. అంతేకాదు; వెనుకబడిన ప్రాంతాలపై యిమ్మడి శ్రద్ధను చూపడము విస్మరించరాని విధి. అందువలన యేవో రైల్వే జోనల్ కమిటీ సమావేశాలను మీ రాష్ట్రంలో జరుపుతామని మన కన్నీరు తుడిచితే ఒరిగేదియేమీ ఉండదు. కావలసింది ప్రత్యేక రైల్వే మండలం; అదనముగా కొత్త రైలుమార్గాలు, ఉన్న రైలు మార్గాలపై యెక్కువ రైళ్ళు. ఇవి గొంతెమ్మ కోరికలుకావు; కనీసమైన అవసరాలు.

——

వర్కింగ్ జర్నలిస్టులకు 2 వ వేజ్ బోర్డు

కలకత్తా వర్కింగ్ జర్నలిస్టుల మద్దతు

కలకత్తా, జూన్ 2

వర్కింగ్ జర్నలిస్టులకు రెండవ వేతన నిర్ణాయక సంఘాన్ని యేర్పాటు చేయాలని యీమధ్య భారతీయ వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్యచేసిన తీర్మానాన్ని బలపరుస్తు కలకత్తా వర్కింగ్ జర్నలిస్టుల వార్షిక సమావేశం తీర్మానించింది.

.....

డక్కా విశ్వవిద్యాలయ విద్యార్థులు

పరీక్షలకు హాజరు కాగూడదని నిర్ణయం

డక్కా, జూన్ 2

జూన్ 4, 5 తేదీలనుండి ప్రారంభం కానున్న పరీక్షలకు వెళ్ళకుండా నుండుటకు డక్కా విశ్వవిద్యాలయ విద్యార్థులు నిర్ణయించుకున్నారు.

××

డచ్ - ఇండోనేషియా సంప్రదింపులు

వచ్చేవారం వాషింగ్టన్‌లో ప్రారంభం కాగలవని స్టీవెన్‌సన్ ఆశాభావం

న్యూయార్కు, జూన్ 2

పశ్చిమ న్యూగినీ సమస్యపై డచ్-ఇండోనేషియా సంప్రదింపులు వచ్చేవారం వాషింగ్టన్‌లో ప్రారంభం కాగలవను ఆశాభావాన్ని సమితిలోని అమెరికా ముఖ్య ప్రతినిధి అడ్లాయ్ స్టీవెన్‌సన్ వెల్లడించారు.

దేశభద్రత, మిత్రరాజ్యాల స్నేహ విరుద్ధ చర్యలు

పాశ్చాత్య రాజ్యాల కూటమికి వాయకత్వం వహించే యునైటెడ్ స్టేట్సుతో భారత దేశ సంబంధాలు అప్పుడప్పుడు పొరుపులకు గురవుతుండటం రాజకీయ పరిశీలకులకు క్రొత్త విషయం ఏమీ కాదు. నేటి అంతర్జాతీయ క్లిష్ట రాజకీయాల్లో తటస్థదేశాల ఉనికి కత్తిమీది సాములాంటిది. నిష్పాక్షికంగా వ్యవహరించడంలో యేదో ఒక కూటమికి బాధకలుగుట ఆశ్చర్యకరము అపహాస్యం కాదు. అన్ని దేశాల సంతృప్తి పరచాలన్న కాంక్ష ఎంత పరిగాఢంగా ఉన్నా అందర్నీ సంతోష పెట్టగలుగడం సులభసాధ్యం కాదు గూడా.

ఆసియాలో కమ్యూనిస్టు రాజ్యమైన చైనా దురాక్రమణను రాజ్యవిస్తరణ కాంక్షను యెదుర్కొనడానికి భారతదేశం తీవ్రంగాకృషిచేస్తున్న సంగతి పాశ్చాత్య రాజ్యాలు ఎరిగినదే ఇండియా చైనాల మధ్య ఉత్పన్నమైన సరిహద్దు వివాదాన్ని ఊతగా తీసుకొని భారత దేశాన్ని మరింత ఇరకాటంలో పెట్టి కాశ్మీర్ సమస్యను తనకు అనుకూలముగా పరిష్కరింప చేసుకోవాలని పాకిస్తాన్ మొదటినుండీ తంటాలుపడుతున్నది. కాశ్మీరు సాధించుకోవడానికై తన స్వేచ్ఛాస్వాతంత్ర్యాలను పరిమితం చేసుకొని సీటో లాంటి యుద్ధకూటములలోచేరింది. ఇతర దేశాలతో సైనిక ఒప్పందాలకు దిగింది.

కాని వాస్తవంలో చైనా - ఇండియా సరిహద్దు సమస్య అంత తీవ్రమైనది కాశ్మీర్ వివాదం కాదు. ఇండియా చైనాలమధ్య గల సుదీర్ఘమైన సరిహద్దు రక్షణ సామాన్యమైనదికాదు అటు పాకిస్తాన్. యిటు చైనా భారత దేశంపై దురాక్రమణజరిపి విశాల భూభాగాల ఆక్రమించుకొన్నాయి కావున ఈ రెండు వైపుల సరిహద్దు రక్షణకు భారత ప్రభుత్వం ఎక్కువ జాగ్రత్తల తీసుకోవలసి వస్తున్నది రక్షణ వ్యయాన్ని పెంచి సాయుధ సంపత్తిని పెంచుకోవలసి వస్తున్నది ఈ మధ్య రష్యన్ మిగ్ విమానాలకొనే ప్రతిపాదనపై పాశ్చాత్య రాజ్యాలు ముఖ్యంగా బ్రిటన్. అమెరికాలనుండి విచిత్రమైన ఆక్షేపణలు వచ్చాయి. ఈ ఆక్షేపణలు క్రొత్తఅంశాన్ని మనముందు తెచ్చిపెట్టాయి.

దేశ రక్షణకు అవసరమైన ఆయుధ సామగ్రిని గాని దేశఆర్థికాభివృద్ధికి కావలసిన యంత్రాలనుగాని ఏదేశము నుండైనా పొందే హక్కు మనకు ఉన్నది. ఒక దేశంనుండి ఆర్థికసహాయాన్ని పొందుతున్నంతమాత్రాన ఆదేశం మన విదేశాంగ విధానము పైగాని లేక యే యితర అంశాలలోగాని ఒత్తిడి తేదలచి మన విధానాల మార్పుదలుస్తే సహించేదిలేదు ఇట్టి సహాయాలకు మన స్వాతంత్ర్యాన్ని సర్వసత్తాక ప్రతిపత్తిని పణంగా పెట్టబోము అని స్పష్టం చేశాము. లోకసభలో ఈ మధ్య మన రక్షణ శాఖ పద్దులపై జరిగిన చర్చలో పార్లమెంటు సభ్యులు ఈ విషయాన్నే స్పష్టం చేశారు.

మనదేశం ఇటు పాశ్చాత్య సామ్రాజ్యవాద రాజ్యాల కబంధ హస్తాలలోగాని అటు కమ్యూనిస్టు కూటమి ఇనుప విడికిలిలోగాని చిక్కుకున్న దేశం కాదు కొనకు ఏ లావోసో లేక పాకిస్తాన్‌వంటి దేశమో కాదు మన భారతదేశం. అగ్ర రాజ్యాల ప్రచ్ఛన్నయుద్ధప్రభావానికి మనం అతీతంగావ్యవహరిస్తున్నాం.మనకు కావలసిన రకపు విమానాలు ఒక దేశంనుండి లభించకపోతే మరొక దేశంనుండి వాటిని పొందుతాం. విమానాలను గాని ఇతర ఆయుధ సామగ్రిని గాని అన్ని దేశాలు సరఫరా చేస్తామన్నా మనకు ఇష్టమయిన దేశంనుండే వానిని పొందే హక్కు మనకుఉన్నది. ఉన్నప్పటివిషయంపై గొప్పగా రాద్ధాంతం అవసరంలేదు గూడా

భారత దేశం అగ్ర రాజ్యంగా తగు కాఠిన్యతలు గౌరవప్రతిపత్తులు గల దేశంగా తొలినుండి వ్యవహరిస్తున్నది అంతర్జాతీయ రాజకీయాలలో ఉదాత్తంగా వ్యవహరిస్తూ ఉన్నతసాంప్రదాయాల నెలకొల్పుతున్నది అగ్ర రాజ్యంగా అన్ని అంశాలలో గూడా అది ఇతరుల చెప్పు చేతలకు లోనుకాకుండా వ్యవహరించగలదు; తనకాళ్లపయి తాను మనగలదు. అన్ని రకాల ఆయుధాలుస్వయంగాభారతదేశం ఉత్పత్తిచేసుకోగలదు మనవిధానం శాంతియుతంగా అభివృద్ధిని పూరించుకోవడంకావున మనసాధన సంపత్తిని శక్తి యుక్తులను ఆయుధ సామగ్రి ఉత్పత్తిలో యెక్కువగా కేంద్రీకరించడం లేదు కాని స్వల్ప కాలంలోనే అన్నిరకాల విమానాలను ఆయుధాలను మనం ఉత్పత్తి చేసుకోగలం గూడా.

దేశ భద్రతకు ప్రమాదం కలిగే పరిస్థితుల సహించం. ఎట్టిదురాక్రమణలనయినా సమర్థవంతంగా త్రిప్పికొట్టగలం. ప్రభుత్వంతో పాటు ప్రజలు గూడా తమ బాధ్యతల గుర్తెరిగి ఉదాత్తంగా వ్యవహరించవలసి ఉన్నది రక్షణ మంత్రి శ్రీ కృష్ణ మీనన్ లోకసభలో తమశాఖ పద్దులపై జరిగిన చర్చకు సమాధాన మిస్తూ ఇదే అంశాన్ని మరింత సుస్పష్టంగా వెల్లడి చేశారు. దేశ రక్షణ విషయంలో తగుప్రోమతను చేకూర్చుకోవడంలో రక్షణ శాఖకు సిద్ధాంతాల ప్రమేయం లేదని వివరించి చెప్పారు.

పాశ్చాత్య సామ్రాజ్య వాద దేశాలు తీయతీయగా మాట్లాడగలవు కాని మనసిచ్చివ్యవహరింపలేవు. అవిమన భద్రతకు అవసరమయిన సూపర్ సానిక్ విమానాల తయారీవ్యవహారంలో సాంకేతిక సమాచారాన్ని అందచేయడము లేదు గూడా వానికి కావలసిండి ఏదో విధంగా భారత దేశాన్ని తమ చెప్పుచేతల్లో ఉంచుకోవడమే. వర్తమాన ఆర్థిక సంవత్సరంలో రు. 878 కోట్లరక్షణ అవసరాలకై ఖర్చు చేస్తున్నాము ఈ మొత్తం గత సంవత్సరము ఖర్చు చేసినదానికన్నా రు. 65 కోట్లు ఎక్కువైనా మన జాతీయాదాయములో 24 శాతం మాత్రమే; ఇది పాకిస్తాన్ లాంటి ఇతర దేశాలుచేసే రక్షణ వ్యయంకన్నా చాలా తక్కువ.

భారత దేశానికి ఏమాత్రం దురాక్రమణోద్దేశ్యం రాజ్య విస్తరణ కాంక్ష లేదు తన విశాలమైన సుదీర్ఘమైన సరిహద్దుల పరిరక్షణకు యిప్పుడు చేయబడుతున్న వ్యయము చాలా తక్కువే దేశ రక్షణ వ్యయాన్ని చైనా పాకిస్థాన్‌లనుండి మనకుగల ప్రమాదం దృష్ట్యా ఇంకా పెంచాల్సిన అవసరం ఉన్నదికూడా. పాకిస్తాన్‌కు ఒకవైపు ఆయుధసహాయాన్ని అపారంగా ఇస్తూ భారత దేశ భద్రతకు ప్రమాదాన్ని కల్పించేచర్యల మిత్రరాజ్యాలుగా చెప్పుకొనే పాశ్చాత్య రాజ్యాలు కొనసాగించుతూ వుండడం సహింపరాని విషయం.

[సిహెచ్]

సెకండరీ గ్రేడ్ బేసిక్ పరీక్షా ఫలితాలు

(మొదటిపేజి తరువాయి)

25 26 27 28 29 30 31 33
34 35 36 37 38 39 40 41
42 43 44 45 46 47 48 49
50 51 52 55 60 62 63 64
65 66 67 68 69 70 73 74
75 76 77 78 79 80 81 82
84 85 86 88 89 90 92 93
94 95 96 97 98 99 700 2 3
4 5 6 7 8 9 10 11 12 13 14
15 17 18 19 20 21 22 23
24 25 26 27 29 30 31 32
33 34 35 36 37 38 39 40
42 43 44 45 46 47 48 49
52 53 54 55 57 59 60
61 62 63 64 65 66 67 68
69 70 71 72 73 75 7 78
79 80 81 82 84 86 87 88
89 90 91 92 93 94
95 96 97 98 99
801 3 4 5 6 8 9 10 11
12 61 63 64 65 66 67
68 69 70 71 72 75 76 78
7 80 83 84 85 86 87 89
90 91 92 93 94 904 5 6
7 8 9 11 12 13 14 15 17
18 22 23 24 26 27 28 30
31 33 34 35 36 37 38 39
40 41 42 43 44 46 48
49 52 53 56 59 61 65 66
67 68 71 72 73 74
1016 17 18 19 20 21 22
23 26 27 28 29 30 31
32 33 35 36 37 38 39 40
41 43 44 45 46 47 48 49
50 51 52 53 54 55 56 57
58 59 60 61 63 64 65 66
67 68 69 70 71 72 73 74
75 76 77 80 81 82 83 84
85 86 87 88 89 90 91 92
93 94 95 96 97 98
99 1100 1 2 3 4 5.

ప్రాక్టికల్స్‌లో మాత్రమే ప్యాసయినవారు

1 4 5 7 10 17 18 23 46
47 53 56 57 72 85 97 113
231 55 68 69 70 81 86 89
90 93 96 301 3 4 89 474
504 27 28 29 33 47 62 66
70 72 80 84 87 89 91 93
94 96 97 99 600 71 72 83
87 701 16 28 50 51 56 58
74 76 83 800 2 7 62 73
74 77 82 88 910 16 55
57 58 60 62 63 69 70
1024 34 42 78.

థియరీలో మాత్రం ప్యాసయినవారు

120 881

దిగువవారు గ్రూపు పద్ధతిపై థియరీ పరీక్ష పూర్తిచేశారు

1120 22 24 27 33 45 46
52 53 54 55 56 57 58
61 73 7 81 82
83 85 86 87 88 89 91 92
94 95 96 97 98 99
1202 7 10 12 13 14 15
19 20 21 22 28 31

మెథడ్స్ ఆఫ్ టీచింగ్ ఇంగ్లీష్ (ఆప్షనల్)లో ప్యాసైనవారు:

9 14 18 22 25 26 34
359 61 63 65 78 80 87
98 407 9 11 13 15 20
518 19 25 26 31 34 35
38 45 46 50 52 53 54 55
56 57 60 61 63 65 85
605 6 7 8 14 17 19 22 24
27 34 35.

1065 69 70 72 74 75
76 77 81 82 83 84 86 89
94 95 99 1101 3.

హాజరీ తక్కువ వున్నందున దిగువ ఫలితాలు అవివేయబడినవి:

243 44 45 46 47 48 49
57 67 71 83 97 401 26
27 28 29 30 31 32 33 34
35 36 37 38 39 40 41 42
43 44 45 46 47 48 49 50
51 75 76 77 78 79 80 81
82 83 84 85 86 87 88 89
90 91 92 93 94 95 96 97
98 99 653 54 56 57 58
59 61 91 741 85 895
96 97 98 99 900 1 2 3
19 20 21 25 29 32 45 47
50 51 54 64 71 75 76
77 78 79 80 81 82 83
84 85 86 87 88 89 90
91 92 93 94 95 96 97 98
99 1000.

1 2 3 4 5 6 7 8 9 10 11
12 13 14 15 62.

అవసర వివరాలందనందున దిగువ ఫలితాలు అవివేయబడినవి:

69 101 21 22 23 24 25
26 27 28 29 30 31 32 33
34 35 36 37 38 39 40 41
42 43 44 45 46 47 48 49
50 51 52 53 54 55 56 57
58 59 60 61 62 63 64 65
66 67 68 69 70 71 72 73
74 75 76 77 78 79 80 81
82 83 84 85 86 87 88 89
90 91 92 93 94 95 96 97
98 99 100 1 2 3 4 5 6 7 9
10 14 15 16 17 18 19 20
21 22 23 24 25 26 28 29
30 31 32 33 34 41 42 43
45 47 50 53 54 55 56 57
59 60 61 62 63 66 67 68
69 71 72 73 74 75 76 77
78 80 81 82 83 85 86 87
88 90 91 92 93 94 95 96
98 99 200 1 2 3 4 5 6 7 8
9 11 12 13 16 18 19 20
21 22 23 24 25 27 28 29
34 35 36 37 40 42 44 45
49 51 55 58 59 60 62 23
66 68 69 70 71 73 75 357
60 61 62 63 65 66 68 69
72 75 77 78 79 82 83 84
85 87 88 89 90 91 92 93
95 97 99 400 1 2 4 5 7 9
10 11 13 14 15 16 17 18
19 20 21 22 23 24 25 26
27 28 29 30 31 32 33 34
35 36 37 38 39 40 41 42
43 44 46 48 49 50 51 53
54 55 58 59 60 61 62 63
64 65 66 67 68 69 70 71
72 73 74 75 76 77 78 79
80 81 82 83 84 85 86 87
88 89 90 91 92 93 94 95
96 97 98 99 500 1 2 3 4
5 6 7 8 9 11 12 13 14 15
16 17 18 19 20 21 22 23
26 27 28 29 30 31 32 33
34 35 36 37 38 39
40 41 42 43 44 45 46
47 48 49 50 53

56 57 59 60 61 62 63 64
67 69 71 73 76 77 78 79 81
82 84 85 86 87 88 90 91
92 93 94 96 99 600 3 4
5 6 7 8 9 11 12 14 15 18
19 20 23 24 30 31 32 33
35 37 40 41 43 44 45 46
47 48 49 50 51 52 53 54
55 56 57 59 60 61 62 63
64 65 65 67 69 70 71 72
73 74 76 77 78 79 80 81
82 83 84 85 86 87 88 89
90 91 92 93 94 95 96 97
98 99 700 1 2 3 4 5 6
7 8 9 10 11 12 14 15 16
17 18 19 20 21 22 23 24
26 27 28 29 30 31 32
33 34 35 36 37 38 39 40
41 43 44 45 46 47 48
49 50 51 52 53 54 56 58
60 62 63 64 67 69 70 72
73 78 84 85 87 90 91 93
94 95 800 1 2 3 5 6 7 8
9 10 11 13 14 15 16 19
20 22 23 24 26 27 28 29
30 32 33 36 37 39 40 41
42 43 44 45 46 47 48
49 51 52 53 54 55 56 57
58 59 60 61 62 63 65 66
67 69 70 71 72 73 74 75
77 79 80 81 82 83 84 86
87 88 966 68 70 71 72 74
75 76 77 82 84 88 90 91
92 95 96 97 98 1000 1 4
5 9 13

ప్రాక్టికల్స్‌లో మాత్రం ప్యాసైనవారు

1 2 6 7 19 22 26 27 28
30 31 34 40 46 47 48 51
59 61 65 66 69 70 72 73
83 88 93 108 11 12 13 27
48 58 64 79 84 89 97 210
14 15 16 17 26 38 39 41
43 46 47 50 54 56 64 67
72 74 76 78 356 58 59 64
67 70 71 73 74 76 80 81
86 94 96 98 403 6 47 52
56 57 524 51 52 54 55 58
72 80 83 89 95 601 2 10
13 16 17 21 22 25 26 27
28 29 34 36 38 39 42 68
75 742 57 59 61 65 66 71
74 75 76 77 79 80 81 82
83 86 88 89 92 96 97 98
99 804 12 17 18 21 25 31
34 35 38 50 64 68 76 78
85 964 65 67 69 73 79 80
81 83 85 86 87 89 93 99

థియరీలోమాత్రంప్యాసైనవారు

978 మాత్రమే.

గ్రూపుపద్ధతిపై థియరీపూర్తిచేసిన వారు:

10 6 17 18 21 22 23 25
26 27 29 30 31 38 39 44
49 50 52 57 58 69 71 72
73 76 82 83 88 92 94 95
96 97 99 1101 2 3 5 6 7
8 9 11 14 18.

హాజరీ తక్కువ వున్నందున దిగువ ఫలితాలు అవివేయబడినవి:

53 56 57 58 135 నుండి
40 44 46 49 51 52 65 70
230 నుండి 33 48 52 53 57
77 82 84 565 66 68 70 74
75 97 98 658 768 897
1002 3 6 7 8 10 11 1112

పూర్తి సమాచారం లేదనందున దిగువ ఫలితాలు అవివేయబడినవి:

261 65 79 80 81 83
285 నుండి 355 445 510 25
713 25 55 889 నుండి 896
898 నుండి 963 94

——

పుమోరి శిఖరారోహణ

జర్మన్-స్విస్ బృందం విజయం

ఖాట్మండు, జూన్ 2

జర్మన్-స్విస్ పర్వతారోహణ బృందం 28742 అడుగుల యెత్తయిన పుమోరి శిఖరాన్ని గత మాసం 17వ తేదీన అధిరోహించిందని నేపాల్ విదేశీయాంగ శాఖ ప్రకటించింది. ఈ వేసవిలో నేపాల్ హిమాలయాల శిఖరారోహణ విజయపరంపరలో ఇది అయిదవది.

షెడ్యూల్డు కులాల విద్యార్థులకు స్కాలర్ షిప్పులు

పార్లమెంటు ప్రశ్నోత్తరాలు

న్యూఢిల్లీ, జూన్ 2

షెడ్యూల్డు కులాలకు చెందిన 41442 నుండి విద్యార్థులకు, షెడ్యూల్డు తెగలకు చెందిన 6877 మంది విద్యార్థులకు 1960-61 లో మెట్రిక్యులేషన్ అనంతర విద్యాస్కాలర్ షిప్పుల మంజూరు చేశారు. వాటికి మొత్తం రు. 18906788 వ్యయమయినాయని 1961-62 శాలూకు వివరాలు రాష్ట్ర ప్రభుత్వాలనుంచి ఇంకా అందలేదని కేంద్ర విద్యామంత్రి డా॥ కె. ఎల్. శ్రీమాలి లోకసభలో తమశాఖ పద్దులపై అడిగిన ప్రశ్నకు లిఖితంగా సమాధానం ఇచ్చారు.

విదేశ పౌరులు

భారతదేశం నుంచి 141 మంది విదేశీయులు 1960-61లో బయటికి పంపివేయబడ్డారని పాకిస్తాన్ పౌరులు కామన్ వెల్తు దేశాల పౌరులు సంఖ్య పైచానిలో చేర లేదని, అక్రమంగా భారతదేశానికి వచ్చినవారు గడువును మించివున్న వారు విద్రోహక చర్యలు దేశవ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్నవారు వారిలో వున్నారని కేంద్ర దేశీయాంగ మంత్రిత్వశాఖలో మంత్రి శ్రీ వి. యన్. దాతార్ శ్రీ రిసాంగ్ కెమిన్ ప్రశ్నకు లిఖితంగా సమాధానం చెప్పారు.

భారత విశ్వవిద్యాలయాలలో విదేశ విద్యార్థులు

భారత విశ్వవిద్యాలయాలలో 1959-60లో 8871 మంది విదేశ విద్యార్థులు వున్నారని కేంద్రవిద్యా మంత్రి డా॥ కె. యల్. శ్రీమాలి శ్రీయుతులు ఎస్. పాండే, కె. మి సింగ్‌ల ప్రశ్నకు లిఖితంగా సమాధానం చెప్పారు.

సింధ్రీ ఎరువుల ఫ్యాక్టరీ ఉత్పత్తి వ్యయం తగ్గింపునకు చర్యలు

సింధ్రీ ఎరువుల ప్రాజెక్టులో కేంద్ర ప్రభుత్వం 17 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టింది 1960-61లో దిగుమతి చేసుకొన్న రసాయనిక ఎరువులలో అమోనియం సల్ఫేటు మెట్రిక్ టన్ను సగటు ఖరీదు 217 రూపాయలు, యూరియా మెట్రిక్ టన్ను సగటు ఖరీదు 479 రూపాయలు. రసాయనిక ఎరువుల ఉత్పత్తి వ్యయం తగ్గింపు ఉత్పత్తులను పెంపొందించడం పథకాలను సమర్థవంతంగా నిర్వహించడం పైనే ఆధారపడివుంది. ఈ సమస్యను కూలంకషంగాపరిశీలించిన ప్రవీణుల సంఘం కొన్ని చర్యలను సూచించింది. ఆ ఫ్యాక్టరీ మానేజ్‌మెంటు వాటిని అమలు జరుపుతున్నది. కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం డా॥ ఎల్. ఎమ్ సింఘ్వీ ప్రశ్నకు ఇచ్చినలిఖితసమాధానంలో పైవిధంగా తెలియజేశారు.

అసభ్య సాహిత్యం

పోలీసులు అసత్యకరంగా వున్నదని భావించిన ప్రచురణలను సత్వరమే పరిశీలించి కొట్టి సందేహం వున్న సందర్భాలలో సహా ప్రాసిక్యూషన్ దాఖలు చేయాలని ఢిల్లీ పాలక వ్యవస్థ నెలకొల్పిన అసభ్య సాహిత్య నిరోధక సలహా సంఘం సిఫార్సు చేసింది అట్టి సాహిత్యాన్ని స్వాధీనం చేసుకోవడంలో విద్యావేత్తలు, ప్రజానాయకుల సహకారాన్ని అధికారులు పొందాలి. అనుమానాస్పదమైన గ్రంథవ్యతిరేక కాలలపై అధికారులు అనేకసార్లు దాడులుకూడా జరిపారు. కేంద్రదేశీయాంగ మంత్రిత్వశాఖలో మంత్రి శ్రీ వి. ఎస్. దాతార్ శ్రీయుతులు డి. సి. శర్మ మహేశ్వర వాయ్‌ల ప్రశ్నకు చెప్పిన సమాధానంలో పైవిధంగా తెలియజేశారు.

.....

ప్రధానమంత్రి కార్యాలయం ఎల్. డి. సి.

భవనం 4వ అంతస్తునుండిదూకి ఆత్మహత్య

న్యూఢిల్లీ, జూన్ 2

ప్రధానమంత్రి కార్యాలయానికి చెందిన ఎల్. డి. సి. సంతోష్ సింగ్ (88) నిన్న విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నాల్గవ అంతస్తునుండి క్రిందకుదూకి మరణించాడు దాదాపు 9 సంవత్సరాల పాటు ఉద్యోగంలో నున్న సంతోష్ సింగ్‌కు స్వల్పంగా పిచ్చి యుండిందట గత సంవత్సరం జూలైలో అమృత్సర్ పిచ్చి ఆసుపత్రిలో చికిత్స కూడ పొందాడు. కార్యాలయం నిబ్బంది తమ తమ గృహాలకు వెళ్ళుచున్నప్పుడు గత సాయంత్రం 4.30 గంటలకు సంతోష్ సింగ్ ఆత్మహత్య చేసుకున్నాడు.

——

కార్యాలయం మార్పు

హైదరాబాద్, జూన్ 2

హిమాయత్ నగర్ లోగల మునిసిపల్ పరిపాలన ప్రాంతీయ డైరెక్టరు కార్యాలయాన్ని మే 31 వ. తేదీ నుంచి ఖైరతాబాదు, హైదరాబాద్-4 కు మార్చబడింది.

గోలకొండ పత్రిక వ్యాసానుబంధం

హైద్రాబాద్ 3-6-1962 ఆదివారము

కథానిక:

తాను చేసిన నేరమే!

"టి. వి. రత్నావళి"

"ఏమండీ? ఎక్కడి నుంచీ ఆ చెలి గ్రామం? మన వాడేమన్నా వస్తాడా?" అని భర్తను అడిగింది.

ఊ! వస్తాడు .... వస్తాడు .... వాడెందుకు వస్తాడే! పిచ్చిరానా! వచ్చేమాటుంటే వాడు యిదివరకే వచ్చేవాడు! వాణ్ణి అక్కడ ఏదో పట్టే ఉంటుంది! ఏ లవ్‌లోనో పడిపోయి వుంటాడు వాడు! ఆ దెయ్యం వదిలితేనే గానీ.... వాడు రాడే-రాడు ...."

"అయ్యో! అలా అనకండీ! వాడు అసలుఅందరిలాటివాడు....కాడు...."

"ఆఁ .... అలాగని వెనకేసుకొచ్చేశాంప ముంచేశావు. ఇంతకీ తప్పంతా నీది! నన్ను కాదని వెనకేసుకొచ్చి.... ఈగవాలనిచ్చావా వాడిమీద! చేతులారా చేసికొన్నావు అనుభవించు! ఈవేళటికీవైరు మూడో రి! .... ఏముంది టి. యమ్. ఓలు పంపిస్తే కులుకుతూ కూర్చుంటాడు అక్కడ!"

అవిడామాట అనే సరికి అగ్గిమీద గుగ్గిలం పోసినట్లు మండిపడుతూ కారాలు మిరియాలునూరడం ప్రారంభించాడు రాజేశ్వరరావుగారు భార్య మీద.

వైర్ రావడం కొడుకుదగ్గరనుంచీ ఆయనకది మూడోసారి! అన్ని కాలేజీలకు సెలవులిచ్చేసి అప్పుడే పది పదిహేను రోజులైపోయింది! ఒక్క రవి బాబుకి తప్ప! జానకమ్మగారి కడుపు తరుక్కు పోతుంది! కొంపలో నుంచి వెళ్లిపోయి రెండేళ్ళయింది! ప్రతిసెలవులకి ఎదురు చూసి చూసి ఆదంపతుల కళ్ళు కాయలు కాచి పోయాయి. ఏడాది నుంచి ఉత్తరాలికూడ వ్రాయడం లేదు. వెలకి రెండు మూడుసార్లన్నా టి. యమ్. ఓ. లు పంపమని వైర్లు జారీ అయిపోతాయి. ఈకుర్రకుంకలు అన్నం తినడం మానేసి కేవలం డబ్బే తినేట్లున్నారు. ఇంతకీ వీడివరస ఏమీ బాగా లేదు! కొంపదీసి ఎవర్నయినా "లవ్, చేసి "రిజిస్ట్రీ" మారేజ్ గానీ చేసికోలేదు గదా! ఈ అప్రాచ్యుడు!" ఆమాట తట్టడంతోటే రాజేశ్వరరావుగారి బుర్ర పరిపరివిధాల పరిగెట్టింది.

ఒహ మూల పెళ్ళి సంబంధాలు వదివేలిస్తామని....పాతిక వేలిస్తామనీ.... కుప్పలుకుప్పలుగవచ్చివడుతున్నాయి! రేపు ఆదివారంనాడు జమీందారుగారికి శాంబూలాలు పుచ్చుకుందుకు వస్తున్నామని ఉత్తరం కూడా వ్రాసేశాడు తమ! ఆపైఆదివారమే వివాహ ముహూర్తం కూడ పెట్టుకున్నారు. శుభలేఖలుకూడ అచ్చయిపోయాయి. తనకిష్టం లేకపోతే ముందే చెప్పాలిగానీ .... ముక్కు చివరి కొచ్చాక యిలా చేస్తే అప్రతిష్ట కాదూ! ఇంతకీ తమ యింటికి రమ్మని డబ్బు పంపి వారం కూడ కాలేదు! ఏమయితేనేం. ఈసారి తనచేస్తే డబ్బుపంపకూడదని గట్టిగా నిశ్చయించుకున్నాడు భార్య సమక్షంలో మాత్రం.

"అయ్యో! అయ్యో! డబ్బుపంపకపోతే ఇంకా ఏంఅఘాయిత్యంచేస్తాడో నండి! ఒక్క గానొక్క కొడుకు!" అని భార్యామణి కంట కన్నీరొలకగానే .... మనిషి కరిగిపోయాడు .... అతని కళ్ళుకూడ చెమ్మగిల్లాయి. ఎంతయినాకడుపుతీపే! కాళ్ళుచుద్రాసుమైలెక్కాయి. వెంటనే! మద్రాసు మైలు ఎక్కగానే కళ్ళ ముందు మద్రాసుప్రత్యక్షమయి ఎవరో కొంపముంద తెళ్ళున చరచినట్లయింది. ఏ నాడో మరచిపోయిన మద్రాసు .... మళ్ళీ యీనాడు తనకి కళ్ళముందు కట్టినట్లు తాండవమాడుతూంది. ఒక్కసారి తన చిన్ననాటి చరిత్రంతా తన మనోక్షేత్రాలముందు సినిమారీలుగా తిరగడం ప్రారంభించింది. పాతిక సంవత్సరాల క్రితంనాటి .... మద్రాసు .... యువకరూపంలో తనముందు సాక్షాత్కారమైంది. ఒక్కసారి హృదయం దడదడలాడింది.

ఆనాటి తను రాజేశ్వరరావుగారు కాదు. రాజు. ఇరవై .... ఇరవై రెండేళ్ళ యువరాజు తను! .... ఒకపెద్ద ప్రసిద్ధికెక్కిన మొ కాసాదారుని సుపుత్రుడు .... బి. ఏ. పరీక్ష వ్రాసి రిజల్టు కోసం ఎదురుచూస్తూన్నరోజులవి. ఆవాడు తన నవతి తల్లితో .... తగువేసికొని తండ్రితో చెప్పకుండానే నాలుగైదు వందలు డొంగతనంగా.... తండ్రి పెట్టెలోనుంచి తస్కరించి పారిపోయి వచ్చేశాడు తను .... తన విధి తనని మద్రాసుదాకా తరుముకొని మరీవచ్చింది. వెలిగినంతసేపు కాగడా మొహంమీద వెయ్యమని .... చేతిలో డబ్బున్నంత కాలము అనుభవించవలసిన భోగాలన్నీ అనుభవించేశాడు. తీర్చుకోవలసిన కోర్కెలన్నీ తీర్చేసుకున్నాడు .... కాని అవన్నీ రెణ్ణాళ్ళ పట్టపగలు కావురం అయిపోయింది. దగ్గరున్న డబ్బంతా ఐదురోజులలోనే హారతి కర్పూరంలా హరించిపోయింది. తనకడుపు సమస్య .... ఎదురయింది. తను ఓడిపోయిన జీవితంతో నిలబడ్డాడారోజున-రోడ్డుమీద చిల్లి గవ్వకి కూడ కొరగాని జీవితంతో ఆ మైనురోడ్డు బస్సుస్టాండు దగ్గరే .... ఉన్న పెద్దహోటలులోకి చూశాడు. మరింత ఆకలి కరకరమంది. వేగులు బ్రేవుమన్నాయి .... ఆకలిని గుర్తుచేస్తూను. తను ఎంతకాలమని అలా....కడుపులో కాళ్ళు పెట్టికొని .... వీధికుళాయితో దాహం తీర్చికొని బ్రతకగలడు? ప్రక్కనే భోజన హోటలులో ఎంగిలాకులకోసం .... ఎంగిలాకుల్ని నాకే కుక్కల్ని తరుముతూన్న భిక్షుగాని దృశ్యం తన కళ్ళ బడింది! "ఛీ! ఇదా జీవితం?" అని చీదరించు కున్నాడు" అతను, మానవ జీవితాన్ని మొదటిసారిగ .... వెంటనే అతని కడుపు భగభగమండిపోవడం ప్రారంభించింది. ఆకలితో .... ఆనాటికి సరిగ్గా వారం రోజులైంది .... తను .... భోజనము చేసి! తన జీవితం తల్చుకుంటే.... తనకి నవ్వాలో ఏడ్వాలో కూడ తోచడం లేదు! చివరికి యిలా అయింది తన బ్రతుకు .... తనసవతితల్లితోటి ఒక్కమాట పట్టుదలకొద్దీ.... తను యింతవరకు తెచ్చుకున్నాడు! ఎన్నడులేనిది ఆవేళ ఆవిడ ఆమాట అనబట్టి .... "ఛీ నీమొహం చూడనని" మొహం మీదే నాలుగు కడిగేసి .... క్షణం కూడ నిల్చోకుండ ఆ .... ఉద్రేకములోనే తిరిగి కూడ చూడకుండ వచ్చేశాడు! ఇంతకీ తన కావిడ చేసిన ద్రోహము యేమిటంటే .... ఆ వేళ ప్రత్యేకించి అక్కయ్యదగ్గరనుంచి ఉత్తరంవచ్చింది. అప్పుడే ... "అందులో .... నాన్నకి యేమీలేదు .... విషయాలన్నీ తల్లికే ఉన్నాయి .... సవతితల్లికి .... "అమ్మా! నేను నీ కడుపున పుట్టిన.... దురదృష్టానికీ యింత అదృష్ట హీనురాలనయ్యానేమోను!. నీ వు సవతితల్లివికావు .... తల్లివికూడ కాదు .... దేవతవు! మీకు సూ మీద ఉన్న అభిమానం నా కష్టాల్ని చూడలేక బాధపడుతున్నారు. అందుచేత నాకష్టాల్ని మీకెప్పుడు నేను తెలియజేయకపోయినా .... మీ రే అర్థం చేసికొని ఆదుకుంటున్నందుకు తుఫాను లో మెరపులాగ .... నాకీ చితమంతా చెప్పలు కుట్టి దానంచేసినా మీఋణం తీర్చుకోలేను. పెళ్ళయి పదిహేను సంవత్సరాలయింది. పస్థిర ముహూర్తాన అత్తవారింట్లో అడుగు పెట్టాక్షణాని .... పుట్టింటికి దూరమయ్యాను! నేను కాపరానికి వచ్చేసరికి నాతమ్ముడుకి పదేళ్లుంటాయి. ఇప్పుడువాడు బి. ఏ ప్యాసై ఉద్యోగం చేసికుంటూ ఉండి ఉంటాడు .... ఈ నాడు .... మిణుకు మిణుకు రెపరెప కొట్టుకుంటూన్న గుడ్డిదీపంలాంటిమీ అల్లుడిగారి సహాయముకూడ నాకు లేకుండా పోయింది! .... విజయని నీకడుపులో పెట్టుకొని .... నీ కోడలినిగా చేసికొని నా ఈ జన్మకల్లా ఉన్న ఒక్కకోరికను తీర్చమని .... ప్రార్థిస్తున్నాను. నాన్నగారి కన్ని విషయాలు చెప్పి నచ్చచెప్పు! తమ్ముడు నామాట కాదనడు. ఊరుదూరంగా ఉన్నా .... మీ ఒక్క అండని చూసికొని యిక్కడే జీవించగల్గుతున్నాను .... పట్టుదలతోడ ప్రాణాలు పోయినా .... మొహాలు చూసుకోకుండ బతికి పోయాయి. ప్రపంచంలో ఎవ్వరూ చెడ్డవాళ్లు కారు .... కానీ మంచికి ఎక్కడా కాపు లేకుండ పోతూంది .... మంచికి చెడుకి ఒక విధమైన ఫలితమే జరుగుతూన్నప్పుడు .... పైగా చెడుకే .... గొప్ప మంచి ఫలితం లభిస్తూంటే మంచికి.... విలువ కట్టడం అనవసరము .... మీ పట్టుదల ఫలితంగా లభించిన ఫలితం నాకు కష్టాలు .... ఇద్దరి మధ్యన నలిగిపోయాను. నాకూతురు జీవితమైనా నిలబెట్టమని ప్రార్థిస్తున్నాను.

ఇట్లు
సుభద్ర

"విన్నారా?" అని అడిగింది. చదివి వినిపించి సవితితల్లి సావిత్రమ్మ తండ్రికి తనకి.

"వింటాను....వింటాను.... విసకేం జేస్తాము.... అందితేజుట్టు అందకపోతే కాళ్లు.... నేను అనాడు కోర్టులో నీకు తండ్రికావాలా.... రా నాతో .... లేదు.... నాకునీకు చెల్లు"అని చెప్పేశాను. దానికి విశ్వాసం లేకపోయింది. ఐదేళ్లువిడిచి చంపడానికి ప్రయత్నించిన పాపాత్ముడితో తండ్రిని కాదని ఏనాడయితే వెళ్ళిందో.... ఆనాడే దానికి వాకు రుణం తీరిపోయింది. నాకు అది .... లేదు .... నేను దానికిలేను....అంటూ ఆ ఉత్తరాన్ని అందుకొని చదువకుండానే చింపేసి ముక్కలు ముక్కలుచేసి వీధిలోకి ఎగరేశాడాయన ఆవేశంతో మంచం మీద పక్షవాతంతో లేవలేక పోయినా....

కిటికీలోంచి.... ఆ ఉత్తరము ముక్కలు ఉత్తరందిక్కుకే రెపరెపలాడుతూ కొట్టుకుంటూ యెగిరి.... మాయమయ్యాయి. "తనవులు శాశ్వతాలు కావు.... మమతలు మాసిపోనివి! రాజు! మన మూర్ఖత్వంతో మన కడుపులో మనమే చిచ్చుపెట్టుకుంటామాచెప్పు! ఆయనకి తెలియకుండ ఇదిగో ఈ వెయ్యిరూపాయలు మనియార్డరుచేసి.... ఉత్తరం వ్రాయి బాబూ!" అని వెయ్యి రూపాయల సంచి అందించింది చేతికి సావిత్రమ్మ. తనకికూడ మరొక్కవెయ్యి యిస్తేనే వెడతానని పట్టుపట్టాడు తను! "నా దగ్గరలేదు బాబూ!" అంది. "అయితే యిదెక్కడినుంచి వచ్చింది?" అని కొంచెం నిర్మొహమాటంగాను.... ఖచ్చితంగానే అడిగాడు తను....

"ఇది మరెక్కడిది.... ఆయన మొన్న పొలంఅమ్మితెచ్చిన పన్నెండు వేలలోను.... ఎనిమిదివేలు అయిపోయాయి. మిగిలిన దానిలో ఆయనతో చెప్పకుండ తీసి యిచ్చాను. తర్వాత నా పాట్లు నావని! యిచ్చాను. నువ్వయినా పాపం విజయిని వెళ్లిచేసికో!.... ఒక్కయింట పుట్టినా....దాని ఖర్మం" అని కన్నీటి తడిపెట్టుకుంది సావిత్రమ్మ. "ఆవెయ్యి యిచ్చినట్లే ఈ మూడువేలు ఇయ్యి. లేకపోతే నా చేతిలో పెట్టిన ఈ సొమ్మును పంపను." "ఆయన తలక్రిందే పెట్టుకున్నారు బాబూ! అరయినా ఆయన జబ్బుకావలసిందేగా!.... వాటికి రెట్టింపు ఖర్చులు ముందు పెట్టుకొని మరీ.... సొత్తంతా నీదికాదు....

"ఔను నాది చెయ్యడానికి ఆస్తి అంతా అమ్మించి సొమ్ము చేసికుంటున్నావుకదూ! నాన్నగారు మంచాన పడగానే నాటకాలు వేస్తున్నారు. నాఇంట్లో నా సొత్తతో నాకు అధికారం లేకుండా పోతూంది. డబ్బుచేతిలో పట్టుకొని నాన్నగార్ని ఆడిస్తున్నావు. యస్. యస్. యల్. సి. వరకు చిన్నతనం.... ఆ తరువాత పెద్ద చదువుకి పొరుగూరు వెళ్ళడంవల్ల.... నన్ను కళ్ళుకప్పి... కళ్ళలో దుమ్ము కొట్టి నాన్నగారిచేత ఆస్తంతా వ్రాయించుకొన్న దొంగాటగం.... మీ రెవ్వరు నాకు చెప్పకపోయినా.... విషయాలు తెలియకపోలేదు. నన్నుచేతికి చిప్పయిచ్చి బైటికి గెంటించాలనే కదా నీ అభిప్రాయం! సవతితల్లి ప్రేమ పాము పగలాంటిదని యిప్పటికి తెలిసింది....

"పొరపాటు పడుతున్నావు రాజు! నీతల్లి నువ్వుపుట్టిన ఐదవరోజునే చచ్చిపోతే అక్కున ముక్కున పెట్టుకొని పెంచినందుకు తగిన ఫలితమే లభించింది. కానీ బాబూ! ఒక్క విషయం మాత్రం మరిచిపోకు.... యీ ఆస్తంతా అప్పులపాలయితే పోయింది పోగా.... ఈ యిల్లు.... రెండెకరాలు మాత్రమే నాపేర అదికూడ .... అప్పులవాళ్లకి వెళ్ళకుండా నిన్ను ఉద్ధరించ గలందులకు వ్రాశారు.... ఆ తండ్రికి కొడుకువికావు! ఏ గూటి చిలుక ఆ గూటి పలుకు పలుకుతుంది. గువ్వపిట్టని పాలుపోసి పెంచినా గుయిగుయి మంటుంది కాని....రామరామ అనదుకదా!" అని ఏడ్చింది. బాధగా.... "ఛ! ఇంట్లో నాకెవ్వరూ లేరూ! నీ మొహం చూడనులే అని విసురుగా ఆవేశంతో. కట్టుబట్టలతోటి ఆ క్షణమే బయటికి వచ్చేశాడు తను. లోపల సవతితల్లి ఏడ్చి మొత్తుకొని పెడబొబ్బలు పెట్టినా వినపించుకోకుండా....చావుబ్రతుకుల్లో నున్న తండ్రిని విడిచిపెట్టేసి!.... అలాంటి పరిస్థితులలో వచ్చేశాడు తను ఇల్లు విడిచిపెట్టేసి....

ఇంతలోకి హోటలుగుమ్మంముందు కారువచ్చి ఆగింది. కారుదిగి హోటల్లోకి ప్రవేశించాడు ఆసామి. ఆహోటలులో నున్న వాళ్ళంతా చాలబిజీగా ఉన్నారు. గుమ్మంలోంచే ఆ ఆసామి అరుస్తాన్నాడు. "ఏమయ్యా! ఇంత పెద్ద హోటలున్నదన్న మాటే గాని ఒకరోజల్లా కూర్చున్నా.... వడ్డించే దిక్కు మొక్కులేదా! అన్ని హోటళ్ళ కన్నా రేట్లెక్కువనేనా? అని అరుస్తున్నాడాయన.

"అందరు ఎక్కడ చచ్చిపోతున్నారర్రా!" ఒక గావుకేక పెట్టగానే సర్వర్సందరు గడగడవణుకుతూ వచ్చి వడ్డించేశారు. హోటలు యజమాని. మురుకుంటూ.... కళ్ళీనములుకుంటూ వచ్చికూర్చున్నాడు బొజ్జని బేర్వుమని తేడుస్తూ ఒక పెద్ద పర్వతంలా.... రాజుబుర్రలో అలోచన మెరవులా మెరిసింది. వెంటనే గబగబ మెట్లెక్కి యజమాని దగ్గరకు వెళ్లి నిలబడ్డాడు. యువర్ మోస్టు వొబీడియంటు లాగ చేతులుకట్టుకొని "మీకు సర్వరు కావాలా?" అన్నాడు. తను తెలుగులో చెప్పినా అర్థం చేసికున్నాడు అయ్యరు. ఆమణి అయ్యరుచేతి ఉంగరాలు ఒక్కసారి మెరిశాయి. తన హృదయంలో కూడ ఆశాజ్యోతి తళుక్కుమంది. వెంటనే తనకి ఉద్యోగమిచ్చాడా దాత! తను కళ్ళ కద్దుకొని ప్రవేశించాడు పనిలో ఆనాడే! తమ కప్పులు కడగడంలో ప్రవీణుడైపోయాడు. తన మనస్సుకి తనే నచ్చచెప్పుకున్నాడు. ఏ పనిచేసినా తప్పులేదు. దొంగతనం కూడ ఒక కళేఅయినపుడు పాకీపనికూడ ప్రజానేవే అవుతుంది. కూటికోసం కోటివిద్యలు. ఏ విద్య అయితేనేం కడుపు.... జేబు నిండుతూన్నప్పుడు.... జానిసత్వంలో కూడ భేదాలేమిటి? ఆఫీసరు గవర్జలకి....అడుగులకి మడుగు లొత్తడం.... హోటలు యజమాని అరుపులకీ అంతే.... జానిసత్వంలో బంగారు సంకెళ్లు ఇనుపసంకెళ్లు.... జానిసత్వానికి బాగానే అలవాటుపడి పోయాడు తను. శారీరకంగా.... కానీ తన ఆలోచనలకి భావనా ప్రపంచానికి మాత్రం బేడీలు వెయ్యలేరు యెవ్వరూను.

రాత్రి హాయిగా హోటలుకి వెనకవైపు డాబాలో తన ఊహా రేఖలు తిరిగే ప్రపంచమంతా తనకళ్ళముందే ఉంటుంది ఆ హోటలు డాబాకి ప్రక్కనే అంటుకొని వెనకవైపుకి ఒక డాబా యిల్లు ఉంది.... అందులోనే ఉంది (తన) రాణి. ఆ అమ్మాయి పేరు యేమైనాగాని.... ఆమె తనహృదయరాణి. అజ్ఞాతంగా తన హృదయాన్ని శాసించే రాణి.... రెండు హృదయాలు స్పందిస్తేనే ప్రేమలు ప్రతిఫలిస్తాయి.... అతను తన హృదయంలో కోటలు కట్టడం ప్రారంభించాడు. తన ప్రేమ సందేశాన్ని యెలా తెలియజెయ్యాలి? అదే అతనికి అతకని సమస్యగా తయారయింది.... తను ప్రేమలేఖలు ఏ పేరుతో .... ఏ యడ్రసుకి వ్రాస్తాడు? ఈ అజ్ఞాత జీవితంలో. పోనీ ఆ అమ్మాయి కాలేజీకి వెళ్ళి వచ్చేటప్పుడు రోడ్లు కాద్దామా అనుకుంటే జానిసత్వం తనని బంధించేసింది. పైగా తను గుమ్మందాటడుగా.... తను రోడ్డు మొహంచూసి యెన్ని యుగాలయిందో. మళ్ళీ రోడ్డుమొహం చూడడానికి యెన్నిజన్మలెత్తాలో.... ఔను? తను తనజీవితాన్ని గురించే మరిచిపోతున్నాడు. ఒక హోటలుసర్వరుగా.... ఒక కాలేజీ అమ్మాయిని ప్రేమించే హక్కు తనకేముంది?.... కానీ తన అంతరాత్మ దానికొప్పుకోవడం లేదు. అదిదానికోరికలు జన్మసంస్కారాన్ని బట్టేపోతూఉంటుంది....ఏమైనాగానీ.. తనకి రాణియే కావాలి! ఎంతచక్కని పేరు....పేరుకితగ్గ ప్రతిమ. గులాబి మొగ్గల్లా ఎరుపెక్కిన అబుగ్గలు తనని చూడగానే మరీ యెరుపెక్కుతాయెందుకు మరి?....ఆకళ్ళుకూడ తనని అన్వేషించకపోలేదు. ఆసంగతి తను ఏదో పుస్తకం చదువుతూనే ఆమె యౌవ్వనాన్ని ఆస్వాదిస్తూన్న సంగతి కూడ ఆమె గ్రహించకపోలేదు....ఇలా అలోచిస్తూన్న ఆలోచనలకి అంతరాయం కలుగజేస్తూ.... "ఏమండీ?" అన్నశబ్దం విని ఉలిక్కిపడ్డాడతను.అదేపనిగా ఆమెనుగురించే ఆలోచిస్తూన్న అతడు తలయెత్తేసరికి.... ఆ అబ్బాయి. పదిపన్నెండేళ్ళ అబ్బాయి.... పిట్టగోడ అవతల నిలబడి ఉన్నాడు. తలయెత్తగానే తన శబ్దేంద్రియం ఒక్కసారి దెబ్బతింది. తన ఊహా సుందరి .... మధురస్వరకోకిలధ్వని వినడానికి ఎదురు చూస్తూన్న చెవికి ఆశబ్దం....కర్ణకఠోరంగా....చెవితో పాటు హృదయం కూడ దెబ్బతింది.

ఒక్కసారి.... మేపత్రిక.... యిమ్మంది మా అక్క! అన్నాడతను కాస్త బెదిరిమాలుతూన్న గొంతుతో.. హమ్మయ్య.... "మాఅక్క" అన్న శబ్దంముందర పెట్టుకోకూడదూ? వైధవ సన్నివేశను వీడాను....హృదయంకాస్త కుదుటబడింది. ఒక పత్రిక యేమిటి.... తన హృదయాన్ని కూడ యిచ్చేస్తాడు తనుతప్పు ఇచ్చేస్తా నేమిటి....ఎప్పుడో యిచ్చేశాడతను....కానీ ఈనాటికైనా అందిపుచ్చుకోగల అవకాశం కలిగి నందుకు.... ధన్యుడు అనుకుంటూనే వెంటనే తనుచదవడం కూడ మానేసి యిచ్చేశాడు. ఈవిధంగాకథాపరిచయమైన తమ కథే కథగా మారుతుందని తను కలలోకూడ అనుకోలేదు....ఆపరిచయాన్ని పురస్కరించుకొని.... తల వెంట్రుకతో కొండకి యెగబ్రాకదానికి ప్రయత్నించి ఆడాబా మీది నుంచే.... "రఘుబాబూ!" అని పిలిచారు తను పత్రికచేతితో పట్టుకొని అందిచ్చేనెపంతో.... ఆ మరువారము కూడ. "ఇంట్లోలేడండీ?" అంది ఆ మధురధ్వని లోపలినుంచే.... "ఆఏమీ లేదు! ఈ పత్రికలో సీరియల్ మీరు చదువుతారని" అన్నాడు. ఆ నాగస్వరం వినబడగానే నాగలోకం నుంచి బయటికివచ్చి అందుకుంది ఆ నాగాంగన అపుస్తకాన్ని.... అపుస్తకాలు.... బజారులో కొనమని పంపితే మా తమ్ముడు అయిపోయా యని చెప్పాడు. తమరు వ్రాసిన సీరియల్, చదువుదామని మీదగ్గరకు పంపాను!" అంది నాగరికతగా నవ్వుతూ.....

ఆ కళ్ళల్లో .... వెయ్యి కాగడాలు వెలిగాయి. ఆ నవ్వు తనహృదయాన్ని నవ్వించింది.

"ఫరావా లేదు.... నాకెలాగు వస్తూనే ఉందిగా .... మీకు అభ్యంతరం లేకపోతే ....

"మీరు మరోలా అనుకోకపోతే.... మా తమ్ముడు మిమ్మల్ని అడగడానికి భయపడుతున్నాడు. ఇంగ్లీషులెక్కలు చెబుతారేమోనని .... " అని సంకోచంతోటి సతమతమైందిఎలాచెప్పాలో తెలీక "నిరభ్యంతరంగా.... చెబుతాను కాని .... నాకు రాత్రి తొమ్మిదిగంటలకు గాని .... తీరుబడి ఉండదు-పైగా హోటలులో చెప్పడం అంతకన్నా అసభ్యతగా ఉంటుందని .... అని అతను తన అభిప్రాయాన్ని తెలియజేశాడు. తనగుట్టు బయట పడుతుందేమోనన్న భయంతో.

"అంతకన్నానా .... మీకు సుస్వాగతం .... ఇప్పుడే రాగలిగితే అందిరమ్మని ప్రత్యక్షంగా పిలవడానికి సిగ్గుపడుతాను.

"అంతే తను ఆనాడే గృహప్రవేశమయ్యాడు ఆ యింట్లోకి. మళ్ళీతన జీవితంలో రాగోదయం ప్రారంభమయింది. పగలల్లా హోటలులో మధుర స్మృతిలో- మననం చేసికుంటూ రాత్రల్లా మధురాను భూతులలో చిత్రితమవుతున్నారు తను. వసంతం చిగిర్చి వర్ణాలు దిద్దుతూంది. ఋతువు రూపం దిద్దుకొని అలంకరించుకుంది. ఇప్పుడు తనకాలంలోని ప్రతిక్షణము రాణిరాగంలోనే విలీనమైపోతూఉంది. ఆ రాగంలో తను తనని, గతాన్నే కాకుండ.... భవిష్యత్తునికూడ మరిచిపోయాడు పూర్తిగా.

ఆవేళ రాణి తమ్ముడురఘు ప్రొద్దున్నే వెళ్ళితెచ్చాడు పేపరు "జావగారూ! బి. యే. రిసల్టు పడ్డాయంటూ. తను మనస్సులోనిఆత్రాన్ని బయటికి చూపించకుండా పేపరులో నెంబరు....నెంబరు వెతికాడు.... అరే తను ప్యాసవడమేకాదు. ఫస్టు క్లాసులో కూడ వచ్చాడు, ఒక్కసారి హృదయం సంతోషంతో గంతు వేసింది కాని మరుక్షణమే.... విషాదరేఖలా గంతుల్ని కొరడాలా కొట్టి కూర్చోబెట్టింది. అతను ఎంత తుడిచివేసికొన్నప్పటికి అవి చెరగడం లేదు.

రాణీ! రఘూ! మనం ఫస్టు క్లాసులో ప్యాసయ్యాం?" అని హృదయం లిప్పి చెప్పేసాడు. రాణి, రఘూల కన్నా వాళ్ళ నాయనమ్మ మరీ సంతోషించింది .... బోసి నోటితో.

(ఇంకావుంది)

మేఘసందేశము

★

శ్రీ బాలాంత్రపు వీర్రాజు

(2)

జడుల దాకాగ్ని సర్వంబు సంహరించు
సరస మిత్రుని నిను శిరసావహించి
యామకూటాద్రి యాయాన మవనయించు;
జగతిఁ బూజ్యోపకారి యానన్నఁడైన
క్షుద్ర మానవుడును విముఖుండు గాడు;
ఉత్తముడు వేరువిధమున నుండువాడె?!

పార్శ్వములయందు నిండారఁ బండియుండు
కావనగ్రామ వనమ్ముల కాంతి వెలయ,
శిఖరమున నీవు లలితకైలాస సవర్ణ
మూర్తివైనిల్వ, చూచుక ముఖ్యనీల
శేషపాండు ధాత్రీస్తన శేషమగుచు
నాయుగ మనుర్త్యయుగ వీక్షణీయమగును.

అటఁ గిరాతాంగనా క్రీడలందగించు
నీరమల వేడ్క సరయూను నింతనేపు
మెఱిగి, నీరఁబుఁ గురియించి, మీఁదటేగి,
గజము మేన శృంగారంబు కరణిఁ దోచు
విషమశీర్షోపల విశీర్ణవేష, రేవ
నిర్వ్యపాద ప్రదేశాన వెలయుఁ గనుము.

పరగ వర్షింతి యద్భుత; పవనజమద
తిక్తవాసిత, జంబూప్రతిహత వేగ,
తన్మదీయోయ ఘూరంబుఁ బ్రవియోగు
ప్రవహిత సారత వాయునిగ్రహణ పటిమ;
పారిపూర్ణత గౌరవ భాజనంబు
పరఁగ రిక్తుడు లాఘవం బమను గాదె!

అప్పుడప్పుడె కేసరా లంకరించఁ
బద్మ పల్లవులగల నీపంబు కొఱికి
నవ్యమకుళంబులైన కందళులఁ దినుచు
ఘన సురభి వ్యాప్తతుల మూర్కొనుచుఁ జెలగి
రహులుమీఱఁ జరించు సారంగతతులు
నీవు తిన్కుచు నేగెడి త్రోవఁ దెల్పు.

పాలయ నేరుపు జలబిందువుల గ్రహించు
చాతకంబులఁ దిలకించు చారుతనులు,
శార్దులీయ బలాకలఁ బరిగణించు
సిద్ధులను గగనచరులు చెంతనీవు.

స్తనిత మొనరింపఁ బ్రియతులు జిక్కిలసుమ
సంధ్రమమున హర్షాత్తుగాఁ జారులీల.
దార కాగళ్ళఁ జేయు సందర్భమునకు
నెంకెయోమెచ్చి నిను గొంనింతురయ్య!

కొడిళవూఁ బరిమళ బుల ఘను ఘూమించు
పర్వతంబుల దారిలోపలను గలవు,
ప్రియము జాజావరింపగాఁ బయనమరుగు
నప్పు డఁదందు నాలస్యమగునో! యేమొ!

వెన్నెలల నీను గడగఁటి వీక్షణముల
నమ్మదాక్షులు కన్నులఁ గ్రమ్మకొనఁగఁ,
గేకలను స్వాగతంబిచ్చు కేకగముల
యెరుగుకోలలు నీకు లభించఁ గలవు!

భ్రాత! యటువంటి పట్టులఁ బారవశ్య
మెఱులో పోకార్చి, శీఘ్రంబ, యేగునమ్మ!

కొనల విరిసినకేతకి కుసుమరాజి
దనర ధాన్యశ్య మొలయు నుద్యానములును
శాక ముఖ్యా దజంబులు కలసి గూండ్లు
చేసికొన సందడిలు రచ్చచెట్లుఁ గలిగి.

పండ్ల నిండిన నేరేళ్ళ భానురమయి,
నీవు వచ్చెడి కాలము నికటమైన

తరిని, నాదళాగ్రంబులఁ తద్దవెలయుఁ
గొన్ని నాళ్ళుఁచలువనింపఁ గొమరుమీఱి.

రాజధాని యలదశార్ణ రాజ్యమునకు
వెలయును విశాల శాలోక వికుతంబు
నీకు సువలభ్యమానట నీటు మెఱయుఁ
గామకాపేక్షనీయ శృంగార ఫలము.

సరసక్షేత్రవతీ నది దరి సరసను
సుఱమి యాంపుగ, సంచల దూర్మిలలిత
జారిఁ ద్రావుము బొనుముడి పాటుతోడి
యంబుజాసన యుద్ధరామృతంబు వోలె.

వారహోలావతీ రతి పరిమెళములఁ
జాల వెదజల్లు కందరస్థలులచేతఁ
బురియు పోద్దామ యువ్వన స్ఫురణఁ దెల్పి
నపటి నీ వైర్గిరియిందు విశ్రాంతి నీకు.

నీదు గాలికి పుష్పించు నీ పనికతి
తోడి యానగమమరెదుఁ, దూర్ణమీవు
దవగ, మిత్రనసూగము జనితమైత్రి
నొంగ నిండారఁ బులకించు పాలుపుగలిగి.

అపట మార్గశమంబు వాయుగ నిలతి,
ముందు జరగుము, నీకు నా మోదమెనయ
వన నదీతీర జాతోప వనములందు
మొల్ల మొగ్గలపైఁ జిక్కు జల్లు గురిసి.

ఆవనంబులఁ బుష్పంబు లవతరయించు
దతుర శాంతులు గల్గుదు రతుల గతులు;
చెక్కుటద్దాల చెమట లూడ్చిన కతానఁ
గమలు కారిన కర్ణోత్పలములతోడ;
నిమిషమాత్రము నీఛాయ నెరయఁగల్పి
వారి ముఖదర్శన ప్రాప్తి బడయుమయ్య!

ఉత్తరాశకుఁ బోవగానుండు నీకుఁ
జుట్టుదారియే యైనను, జూడకుండ
బోకు ముజ్జయినీ సౌధ భోగములను;
మెఱపు తీగెల గమి మిరుమిట్లు గొల్ప.

నపటి పారాంగనా లోపశాంచలములఁ
జంచలానూన మోహనస్థాయి వెలసు
నా మనోహర దృశ్యంబు నవధరించి
శాంతమొందుదు! కన్నులు గలుగు ఫలము.

ఉజ్జయిని త్రోవ నీకగు నుత్సవంబు;
అలల నూనుచుఁ గూజించు నందజాలి
శాంతి సూత్రంబువలె జొప్పు, గమనలీల,
నుద్గతయై యనురాగ విస్ఫూర్తి దెల్పు.

నట్టి నిర్విఘ్న యమన నది నపటఁ బొందు
మంబుదా! రసాధ్యంతరత్వంబు నొంది;
చేష్టలేగద, శాంతలు చెలువుఁ జాతి
ప్రథమమునఁ జేయు ప్రణయ సంభావనములు.

ఈవు గత వర్షమున నీవి యేగు నొందలి
సన్నగిలి జేజీమాత్రమై సలిలమొప్పఁ,
బ్రాంత భూరుహములనుండి రాలినదిన
యొందుటాకుల పెల్లనై; యిట్లు విరహ

భారమునఁ జేసి నీ సురూపత్వ గరిమ
దెలుపుచున్న యా నదికి నదీనగతిని
హర్ష వర్ష ప్రపూర్ణత నందఁజేయు
సుఖత ధర్మంబుగాదె నీకో పయోద!

(ఇంకావుంది)

వారఫలములు

శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

3-6-1962 ఆదివారమునుంచి 9-6-1962 శనివారము వరకు

గ్రహగతి: మేషములో కుజుడు-వృషభములో రవి, బుధులు-మిథునములో శుక్రుడు - కర్కాటకములో రాహువు - మకరములో శని, కేతువులు - కుంభములో గురుడు - వృషభ, మిథున, కర్కాటక, సింహములలో చంద్రుడును సంచరించెదరు.

మేషం:

అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము.

ఈవారము వ్యయముతో ప్రారంభమై నష్టముతో అంతమవుతుంది. సౌఖ్యప్రదమైన కాలము, లాభము ద్విగుణీకృతముగా ఉంటుంది. కాని వైరము, భీతి, కలహము, ఖేదము సంప్రాప్తమవుతవి. 4,5 తేదీలు మంచివి. అశ్విని-సంగీతసాహిత్యసరసల్లాపములయందు ఆసక్తి. 7 ఇష్టమిత్రగోష్ఠి శరీర పీడ. భరణి-మిత్రజన సల్లాపము 8 ఇష్టమిత్రగోష్ఠి, ధనవ్యయము 7 బంధుదర్శనము. నీటికి సంబంధించిన వస్తులాభము. కృత్తిక-ఆకస్మిక ధనవ్యయము,

సర్వజన సామాన్య ప్రయోజనాలకు ఉద్దిష్టమైన మహోన్నత కృషి

నాడు-నేడు 'గోలకొండ' ఉత్తమాదర్శాలు

శ్రీ ఆదిరాజు వీరభద్రరావు

"ప్రతిబంధ యుక్తమైన క్లిష్ట చరిత్రితులందు మన స్వప్రయోజనములను విస్మరించి, సర్వజన సామాన్య జీవితపు ఘనప్రయోజనములకొరకు కృషిసల్పుట మహోత్కృష్టమైన ఘనకార్యమే' అని యొకానొక పాశ్చాత్య పండిత వర్యుడు ప్రవచించియున్నాడు. ఈ సూక్తి రత్నమునకు ఉదాహరణ పూర్వకమైన పురుష పుంగవుడు కీర్తిశేషులయిన నరవరపు ప్రతాపరెడ్డిగారు విశ్వవిద్యాలయములందు రెండు పట్టములను పొందిన విద్యాధికులు, సంస్కృతాంధ్రములయందు విశేష శేముషీ విభవ సంపన్నులు- తమ విద్యాధిక్యత చేతను, తమకు రాజకీయాధికారులలో గల పరిచయముచేతను, పలుకుబడి చేతను వాటిని స్వప్రయోజనముల కొరకు వినియోగించదలచి యున్నచో, ప్రతాపరెడ్డిగారు హైకోర్టు డిప్టీజంటి ఘనోద్యోగములను సంపాదించుకొని, భాగ్యవిభవ సంపన్నులై సుఖ సంతోష కలాపాలతో విహరించి యుండురు. తత్ఫలితముగా జన సామాన్యమునకు దూరజలై పోయి యుండురు. కాని ప్రతాపరెడ్డిగారు అట్టి పరకునకు చెందినవారు కారు. ఆజ్ఞానమునకు, అధర్మమునకు గురిఅయి నానా కష్టములు పడుచున్న జనసామాన్యపు వికట పరిస్థితులు రెడ్డిగారి మనమును కలంచెను, అంత ప్రతాపరెడ్డిగారు స్వప్రయోజనమును విస్మరించి, తెలంగాణ జనుల భావిభాగ్యోదయమును సఫలీకరించి ప్రజాసేవకు తమ జీవితమును సంకితముచేయ సంకల్పించిరి. ఆంధ్ర పితామహ మాడపాటి హనుమంతరావు, తెలంగాణ నాయకులు కొండా వెంకట రంగారెడ్డిగార్లయొక్క సలహా సహాయ సంపత్తులను గ్రహించి, రాజా బహద్దరు వెంకట రామారెడ్డిగారి ఆశీర్వాదములను పొంది గోలకొండ పత్రికను స్థాపించిరి.

గోలకొండ పత్రికకు మొదట ప్రతాపరెడ్డిగారును, వారి సహధర్మచారిణి వంకరము నరోత్తమరెడ్డిగారును కర్ణధారులై యుండుట అదియొక భగవద్విలాసము. గోలకొండ పత్రికకు ప్రారంభ దినములలో ప్రతాపరెడ్డిగారు పరోక్షదకులుగా నుండుటసరిగా నే యుండెను. ఏలయన, ఆ కాలములో పత్రికా వ్యాసంగమునకు, అత్యంత అనుకూల పరిస్థితులు రాజకీయముగ నుండెను. కలమే ఖడ్గములుగా ధరించి, దుష్ట శక్తులతో యుద్ధము చేసి ప్రతాపము చూపవలసిన సమయమది. ప్రభుత్వ సర్పంధములవల్లను, ప్రజల అజ్ఞానవల్లను గోలకొండ పత్రిక కార్య రంగము ఏటి కెదురీతగా నుండెను. అయితేనేమి ప్రతాపరెడ్డిగారు బహు చాతుర్యముతో, దూరదృష్టితో కర్తవ్యమును నెరవేర్చి ప్రజలను మేల్కొలిపిరి. నిర్భయవాదమునకు పెట్టిన పేరుగా ప్రతాపరెడ్డిగారు ప్రసిద్ధి కెక్కిరి.

పత్రికా రచనకు ఒరవడ్డు దిద్దినది

గత ముప్పదియారు ఏండ్లనుండి గోలకొండ పత్రిక చేసిన సేవ అమోఘమయినది. ఆకాలములో పత్రికలంటే యేమో, పత్రికలలో ఏమి వ్రాయవలయునో, ఎట్లు వ్రాయవలెనో ఎందుకు వ్రాయవలెనో ప్రజలకు తెలియదు. వ్రాసినచో ప్రభుత్వమువారు ఎట్టి దండనీతి యవలంబించెదరోయని ప్రజలు భయపడుచుండిరి. వాక్స్వాతంత్ర్యము, రచనా స్వాతంత్ర్యము లేని రోజులుగదా అవి అట్టివారికి ధైర్యము కల్పించినది గోలకొండ పత్రిక. గోలకొండ పత్రికకు వచ్చు జాబులను, వ్యాసములను మేము స్వయముగా చదివి యున్నాము. వ్రాత సరిగా నుండదు. వాక్యములు అకటా వికటముగా నుండి భావము బోధపడునది కాదు. కొందరు అనంపర్య విషయములనుగూడ ఎట్లెట్లో వ్రాసినారు. ఇప్పటి కాలములోనైతే అట్టి వాటిని చెత్త బుట్టలో పారవైచెదరు. కాని అట్లు చేయక, ప్రతాపరెడ్డిగారి అధ్వర్యమున ఆఫీసులో వాటిని అన్నింటిని సరిచేసి ముద్రించుచుండెడివారు. మొదట మొదట అవకతవకగా వ్రాసినవారు రాను రాను చక్కగా వ్రాయుట కలవాటు పడిపోయిరి. తెలుగు భాషకు స్థానములేని ఆ దినములలో తెలుగుభాష బాగా రాని ఆ దినములలో తెలుగు భాషాభివృద్ధికి చేసిన కృషి అమూల్యమయినది.

"పిరికి పందులు" ఉదంతం

ఆ కాలములో రాజకీయముగ, సాంఘికముగా, ఆంధ్రభాషా విషయమున పురోభివృద్ధి చెందుట కాటంకములుగా నుండిన పరిస్థితులపై గోలకొండ పత్రిక నిర్దాక్షిణ్యముగ దండయాత్ర సాగించెను. రాజకీయ సమస్యలు గడ్డు విషయములుగా నుండెను. ప్రజల కనుకూలముగా నుండునవి ప్రభుత్వపు రాజనీతికి విరుద్ధములు. ప్రభుత్వమున కనుకూలముగా నుండునవి ప్రజలకు కంటక ప్రాయములు. అట్టి సందర్భములలో గోలకొండ పత్రిక ప్రజల పక్షము వహించి నిర్భయముగా వాదింపసాగెను. గోలకొండ పత్రిక సంపాదకీయ వ్యాసములను ప్రభుత్వమువారు గుండెలదరుతో చూడసాగిరి. ప్రతాపరెడ్డిగారిని ఎన్నోసారులు పిలిచి సంజాయిషీ కోరుచుండేవారు. బెదరించేవారు. కాని ప్రతాపరెడ్డిగారు జంకలేదు. మీరు మిక్కిలి విమర్శన మరింత తీక్షణముగా చేయుచుండెడివారు. ముఖ్యముగా మంత్రులను, అధికారులను, ప్రభుత్వమును విమర్శించుట సర్కారు వారికి రుచించేది కాదు. సర్కారువారి భయాందోళనములు ఒక్కొక్కసారి విపోదమునకు పాలగుచుండెను. ఒకసారి ప్రతాపరెడ్డిగారు సంపాదకీయములో "పిరికి పందులు" అని వ్రాసినారు. ఆ పదములకు సమచార శాఖలోని తర్జుమా వారు "పిరికి పందులు" అని అర్థము వచ్చునట్లుగా "టిమిడ్ పిగ్స్" అని యి గ్లీషు భాషలోనికి మార్చి అధికారి యొదుట పెట్టినాడు. అట! మమ్ములను "పిరికి పందులు" అంటాడా అని ఆ యధికారి ఆగ్రహోదగ్రుడై "అప్పెద్దబహదూరు శాఖీదు" ప్రతాపరెడ్డిగారికి పంపినాడు. ప్రతాపరెడ్డిగారు విషయమేమని యడిగిరి. ఇంగ్లీషులోనికి తర్జుమా చేయబడిన ఆ వ్యాసమును జూపి "ఇదేమి! ఇట్లు వ్రాశావని అధికారి గర్జించెను. ప్రతాపరెడ్డిగారు నవ్వి తర్జుమా జారుచేసిన తప్పును వివరించి "అయా! మీకు తెలుగురాదు. మీ ఆఫీసులోనివాండ్లు తెలుగురాని తెలుగు పండితులు. అట్టి పండితులు చేసే తప్పుడు తర్జుమాలను నమ్మి మీరు మోసపోతున్నారు. ఇది ప్రభుత్వమునకు, ప్రజలకు క్షేమకరముగాదు" అని యేమేమో హితవు బోధించి అధికారి మిన్నకుండవలసి వచ్చెను. తరువాత గోలకొండ పత్రికను తమ అదుపు ఆజ్ఞలలో నుంచుట కలవికాక, ఇకముందు సంపాదకీయములే వ్రాయగూడదని శాసించిరి- సరే- అలాగే చేస్తానని సంపాదకీయములు వ్రాసెడు భాగమునంతయు ఖాళీగానుంచి, మధ్య పూర్వకవి ప్రణీతమైన ఒక పద్యమును ముద్రించేవారు- సలుబది పంక్తులు వ్రాసి వ్యాసమునకన్న బలవత్తరమైనదీ కాలులు పంక్తుల పద్యము- ఆ పద్యమునకు యెంతో వ్యాఖ్యానము వ్రాయవచ్చును- ఇట్టి సందర్భములను జూచి మనులలు ఉత్సాహమును, వినోదమును పొందుచుండెడివారు- తెలివి తేటలులేని జబర్దస్తీ ప్రభుత్వమని ప్రభుత్వమునకు విరుదమిచ్చారు ప్రతాపరెడ్డిగారు-

ప్రబోధాత్మక కృషి

సాంఘిక విషయములలో హరిజనోద్ధరణము, అస్పృశ్యత, స్వదేశోద్యమము, మద్యనిషేధము, రజస్వలా సంతర వివాహములు, వర్ణ విభక్తత- ఇత్యాది మూరారు విషయములమీద ఎన్నో వ్యాసములు, ఎన్నో చర్చలు, ఖండన మండనాదులు గోలకొండ పత్రికయందు ప్రకటితములగుచుండెను- ఇవన్నియు ప్రబోధాత్మకములై విజ్ఞాన విశారమునకు దోహదములుగా నుండుచుండెను. రచనా పాటవము కూడ పెరుగుచుండెను.

ఆంధ్రభాషాభివృద్ధి విషయములో గూడ గోలకొండపత్రిక అత్యంత ప్రతిభాన్వితముగ కృషి సలిపినది. గ్రంథాలయములన్న ప్రతాపరెడ్డి గారికి అత్యంత అభిమానము. గ్రంథాలయాల అభివృద్ధికి సతమ నిర్వహణకు ప్రతాపరెడ్డిగారు గోలకొండ పత్రికద్వారా కృషిసల్పినారు. ఆ కాలములో పాఠశాలలందు ఉర్దూ భాషయే బోధనాభాషగా నుండెను. ప్రైమరీ తరగతిలో విద్యాబోధనము మాతృభాషద్వారా జరుగవలయునని సర్కారువారి నిబంధనలో కలదు అయితే అందరి మాతృభాష ఉర్దూ అనియే సర్కారువారి భావము. ఆకాశవాణిలో తెలుగునకు స్థానమే లేకుండెను ఇత్యాది విషయములలో గోలకొండపత్రిక వాదించి కొంతవరకు గెలుపొందినని చెప్పవచ్చును. చరిత్రాత్మకములు, విజ్ఞానాత్మకములు అగు వ్యాసము లెన్నియో ప్రతాపరెడ్డి గారు స్వయముగా వ్రాసియు, ఇతరులచే వ్రాయించియు గోలకొండ పత్రికను విశాసమవంతము గావించియున్నారు. ఈ పత్రిక పక్షమున పుస్తకరూపమున వార్షిక సంచికలుగా కొన్ని ప్రకటితములైనవి. ఒకానొక సంచికలో "నిజాము రాష్ట్రములో కవులు లేరు"అని యొకరు వ్రాయగా, ప్రతాపరెడ్డిగారు పడ్డ బాధ ఇంతా అంతా కాదు. తెలంగాణమునుగూర్చి ఎవరయిన ఏ మాత్రపు ఈసడింపు వాక్యము పల్కినను, ప్రతాపరెడ్డి గారు సహించెడువారు కారు కవులు లేరాఅని "గోలకొండకవుల సంచిక" అను పేరుతో ఒక బృహద్గ్రంథమునే ప్రకటించివారు. అది యిప్పటికిని. ఎప్పటికిని విలువగల గ్రంథము గోలకొండ కవుల సంచికమూలమున తెలంగాణములో అజ్ఞాతముగానున్న కవితాశక్తి విజృంభణమైము ప్రోకలు పోయి ప్రకాశించినది. నవకవితోద్యమమునకు పురుడులు వేసినది. ఏతద్గ్రంథ నిర్మాణమునందు ఈ వ్యాసరచయితకును పాల్గొను భాగ్యము లభించినది.

రజాకారు ఉద్యమ సంరంభములో రజాకారుల క్రూరదృష్టి గోలకొండ పత్రికపై బడినది అందుకు కారణము వారి చర్యలను గోలకొండ పత్రిక నిర్దాక్షిణ్యముగా ఖండించుచుండుట యే. గోలకొండ పత్రిక పక్కలో బల్లెమువలె నుండసాగెను. రజాకారులు ఆ కాలములో స్వేచ్ఛా విహారులు గదా! పల్లెటూళ్ళలోనుండు జనులను, గ్రంథాలయములను, సంఘములను రూపుమాప కలిగిరిగాని గోలకొండ పత్రికను ఏమిచేయజాలక పోయిరి. మాట్లాడకూరుకున్న తన పౌరుషమునకు భంగమని ఒకవాడు గోలకొండ పత్రికపై దాడివేసి, ఆ ప్రెస్సులో పనిచేయుచున్న శ్రీ పి. వెంకటస్వామి గారిని పట్టుకొనిపోయిరి. ఈ వార్త తెలియగానే శ్రీ ప్రతాపరెడ్డిగారు క్రోధావేశులై, పరుగెత్తిపోయి శ్రీ పి వేంకటస్వామిగారిని విడిపించుకొని వచ్చిరి. ప్రతాపరెడ్డిగారి ప్రతిభ యెట్టిదో, గోలకొండపత్రిక ప్రభావ మట్టిది.

ప్రస్తుత యాజమాన్యం

కాలమొక్కతీరుగ నుండదుకదా ప్రతాపరెడ్డిగారి మరణానంతరము శ్రీ నరోత్తమరెడ్డిగారు సంపాదకులుగా యాజమాన్యము వహించిరి. ఈమార్పు ఎంతో సహజంగా, సముచితంగా నున్నది నరోత్తమరెడ్డిగారు విద్యాధికులు చక్కనిరచయితలు. శాంతులు, వీరు పత్రికను చేపట్టినతరువాత పత్రిక యొక్క రూపురేఖాగమనములు కాలానుసారముగా మారినవి. మన దేశమునకు స్వాతంత్ర్యము లభించినది ప్రజాప్రభుత్వము ఏర్పడినది కావున నరోత్తమరెడ్డిగారి యాజమాన్యమున అర్ధవారపత్రికగా నున్న గోలకొండ పత్రిక దినపత్రికగా మార్పబడినది సంపాదకీయములు నిర్మాణాత్మకమయిన విషయ విమర్శనములతో దనరారుచున్నవి రాజకీయముగ, సాంఘికముగ, సాహిత్య విషయకముగ ప్రజలలో గొప్ప చైతన్యము కనబడసాగెను. రాజకీయ సంస్థలు, సాహిత్య సంస్థలు, సమాజపురోభివృద్ధి సంఘములు. మహిళా సంఘములు, విద్యార్థి సంఘములు- ఇట్లు ఎన్నో సంఘములు ఇప్పుడు నిర్విరామముగ కృషి సల్పుచున్నవి ఇట్టి సమస్త ఉద్యమములకు గోలకొండ పత్రిక అండగా నిలువబడి ప్రోత్సాహ మిచ్చుచున్నది ప్రజలును తమ కష్ట సుఖములను నోరువిప్పి గోలకొండ పత్రికద్వారా తెల్పుకొనుచున్నారు గోలకొండపత్రిక ప్రాంత దినములలోని రచనలను జూచిన వారికి ఇప్పుడు గోలకొండ పత్రికలోని ఇప్పటి రచనలనుజూచి ఆశ్చర్యచకితుడనగుచున్నాను ఇంత బాగుగా నేను వ్రాయగలనాయని వాకు తోచుచుండును. రచనా విషయమునందు గోలకొండ పత్రిక ప్రభావ మమోఘమైనది.

ఇప్పటి గోలకొండ పత్రిక ముద్రణమునందును వ్యాసపరంపరను గూర్చుట యందును. వార్తలను చేకరించుటయందును మంచి పరిశ్రమ చేయుచున్నది పత్రికలో శిశువులకు, స్త్రీలకు, పడుచువారికి, ముదుసళ్ళకు ఉపయోగకరములగు వ్యాసములు ప్రకటితములగుచున్నవి. విజ్ఞానశాస్త్ర విషయములు, చారిత్రకోదంతములు, వ్యవసాయ విషయములు, హాస్యరచనములు-మున్నగు సకల సాహిత్య రంగములయందు విహరించుచు, కన్నుల పండువుగ, చెవులకింపుగ, హృదయాందకరముగ గోలకొండ పత్రిక వర్ధిల్లుచున్నది గోలకొండ పత్రిక యొక్క ధ్యేయము ఆంధ్రాభ్యుదయము-ముఖ్యముగా తెలంగాణ ప్రజాసముదాయపు అభ్యుదయము. ఆ కర్తవ్యమును గోలకొండ పత్రిక చిత్తశుద్ధిగ, మెలకువతో నెరవేర్చుచున్నది దేశసేవ, మానవసేవ అదర్శములుగా గొని పనిచేయుచున్నది ఇప్పుడున్న దైనికపత్రికలలో ఒక ఉత్తమ పత్రికగా అది పరిగణింపబడుచున్నది

శ్రీ నరోత్తమరెడ్డిగారి యాజమాన్యమున గోలకొండపత్రిక ఉత్తమ పథమున నడచును. ఉత్తమమైన ఆదర్శమును ప్రజలయెడుట బెట్టుచు చిరకాలము వర్ధిల్లుగాక యని నేను మనసార వాంఛించుచున్నాను.

గోలకొండ పత్రిక సంపాదకులకు, ఉప సంపాదకులకు, కార్యనిర్వాహకులకు నా హృదయపూర్వక అభినందనములు.

అనర్ఘ చరిత్ర: నిరాడంబర సేవ

హైదరాబాద్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేరళ-యు. పి. మాజీ రాజ్యపాల్ డా॥ బూర్గుల రామకృష్ణరావు సందేశం



"గోలకొండ" పత్రికకు 35 సంవత్సరములు నిండి 36 వ సంవత్సరమున పదార్పణము చేయుచున్నది. తెలంగాణా ప్రాంతమున వెలువడిన పత్రికలలో సుస్థిరత్వమునొంది నిరంతరాయముగా ప్రజాసేవ గావించుచున్న పత్రికలలో నగ్రగణ్యమగునది "గోలకొండ పత్రిక" యే.

అది ప్రబుద్ధముగా వెలువడిన కాలము మిగుల క్లిష్టమైన పరిస్థితులచే గూడియుండెను. ఒక వంక నలువైపులు స్వాతంత్ర్యోద్యమ శంఖారావములచే మారుమోగుచుండ, వాక్స్వాతంత్ర్యము సంపూర్ణముగా నరికట్టబడి ఈ ప్రాంతపు ప్రజలు నోళ్ళకు తాళములు వేసుకొని పడియుండుటకు నిర్బంధితులై మూలుగుచుండిరి. ఇట్టి వాతావరణములో శ్రీ॥ శ్రీ॥ నురవరం ప్రతాపరెడ్డిగారు కొందరు పెద్దల ప్రోత్సాహమును బడసి పత్రికను నెలకొల్ప సాహసించిరి. వారపత్రిక దినపత్రికయై దిన దిన ప్రవర్ధమానమై తెలంగాణా ప్రజల యొక్క సర్వతోముఖాభివృద్ధికి ప్రతీకయై వారి స్వాతంత్ర్య దీక్షకు సాక్షియై వర్ధిల్లినది. ఆంధ్రోద్యమము యొక్క బహుముఖమైన అన్నిరంగములలో ప్రజాభిప్రాయమును నిర్మించి అండగా నిలిచినది. తొలుదొల్త సాహిత్యాభిరుచిని పెంపొందించి పత్రికలను చదివి ప్రపంచ జ్ఞానమును సంపాదించు యభిలాషను పేపొనను ప్రజలలో కల్గించినది. ఆంధ్రోద్యమయుయొక్క ముఖ్యాంగమైన గ్రంథాలయోద్యమమును వ్యాప్తి పొందుటకు మిక్కిలి తోడ్పడినది. యువకులను, రచయితలను ప్రోత్సహించి సాహిత్య కృషికి తావలమగు నుత్సేతమై కడుంగడు సేవగావించినది. "గోలకొండ పత్రిక" తెలంగాణాలో కవులు లేరను ప్రవాదము నొకరెవరో లేవదీయగా నీ పత్రికయే శ్రీ॥ శ్రీ॥ నురవరంవారి యాజమాన్యమున నొక "గోలకొండ కవుల సంచిక" యను ప్రత్యేక సంచికను వెలువరించి మారుమూలల నుండి ఈ ప్రాంతమయొక్క కవుల వివరములను సేకరించి (800) కంటె ఎక్కువ రచయితల పట్టికలను ప్రకటించి యాప్రవాదమును ఖండించినది. నురవరము వారి కలము కదముద్రొక్కుచు దన ప్రత్యేక శైలిలో నడ "పహ్వా" యనిపించుకొని రాజనీతిజ్ఞుల చేతను శరక కంఠమును పొందినది. ప్రతాపరెడ్డిగారి యఖండ ప్రతాపము పలుసారులు పరిస్థితులకు గురియై చల్లబడియుండవలసి వచ్చినను, అనేకసార్లు పునర్జీవితమై నూటిగా నిరంకుశ ప్రభుత్వాధ్యమను నెదురుకొన్న విషయము అస్మదాదుల స్మృతి మధురమైన యంశము. సాంఘిక సమస్యలపై తీవ్రమైన వాద ప్రతివాదములను ప్రకటించి పరిజ్ఞాభిప్రాయమును నుత్తేజిత మొనర్చుటయందును సంస్కార ప్రియత్వమును కలిగించుట యందును "గోలకొండ పత్రిక" యొక్క సేవ అపారము అనర్ఘము- నురవరం వారి నురలోక యాత్రానంతర మీ పత్రిక కొంత కాలమువరకు చిక్కులకులోనైనను త్వరగా తేరుకొని నేటివరకును జాతీయ సిద్ధాంతాలపై కాంగ్రెసు ప్రభుత్వములకు సమర్థకమైన సూత్రాలను వలబించి నిరాడంబరమైన సేవచేయుచున్నది- ఆంధ్రదేశమునందలి పత్రికా రాజములలో సువిఖ్యాతమై కృషి చేయుచున్నది- ఆధునిక యుగం యొక్క అవసరాలన్నిటిని పూర్తి చేయుటకును ఇతోధికముగా ప్రజల నాకర్షించు రీతిగా సర్వాంగ సుందరముగా వెలువడవలెనన్న ధనవ్యయమని వార్యము- పత్రికా నడపాలక వర్గము యాజమాన్యము ఈ యవసరమును గుర్తెరిగి ఈ పత్రిక యొక్క స్థోమతను పెంపొందించి వయస్సుకు దగిన సౌష్టవమును సౌందర్యమును చేకూర్చెదరుగాక యని యాశించుచు నా హృదయపూర్వకమైన బోహార్లను, శుభాకాంక్షలను అందజేయుచున్నాను-

(సం) బూర్గుల రామకృష్ణరావు.

.....

సముద్ర జలంనుంచి మంచినీరు పరిశోధన

ఇతోధికంగా జరుగాలని కెనెడీ విజ్ఞప్తి

వాషింగ్టన్, జూన్ 2

అంతరిక్షంలోకి ముందుగా ప్రయాణాలు చేయగల్గిన దేశాలకంటేకూడా తన ప్రజలకు సముద్ర జలంనుంచి మంచినీటిని చౌకలో తయారుచేసి అందియ్యగల పద్ధతులను రూపొందించగల్గిన దేశం మానవకోటికి ఎక్కువ సేవ సేసినదవుతుందని ప్రెసిడెంటు కెనెడీ అనుకుంటున్నారు.

శుక్రవారంనాడు వైట్ హౌస్‌లో జరిపిన సహజాధారాల రక్షణ నిపుణుల సమావేశంలో మాట్లాడుతూ- బహుశా వచ్చే పదేళ్లలో-ఈ లక్ష్యాన్ని సాధించగలగవచ్చునని, బహుశా విజ్ఞాన శాస్త్రంవల్ల మానవులకు కలుగగల గొప్ప ప్రయోజనం ఇదే కావచ్చునని అన్నారు.

భూగోళంలో ఇంక ఎక్కువ శాతం నేల ఇంత కొద్ది మందికే సరిపోతుందను కొన్నప్పుడు మధ్యధరా హిందు మహా సముద్రాలను తడితరి సాగరాలను చుట్టి ఉన్న ఎడారి ప్రదేశాలను ఆ సముద్రాల బలంతో సాగులోనికితే గలగటమే జరిగితే అది ఎంత అసాధారణ విజయమో స్పష్టమవుతుంది అన్నారు.

ఇది శక్తిని మించినది కాదని,మనతరంలోనే, ఈ దశాబ్దాలలోనే సాధ్యమవుతుందని అను కుంటున్నాను. సుదీర్ఘ ప్రపంచ చరిత్రలో ప్రజలకు సమున్నత జీవితాన్ని సాధించటంలో విజ్ఞాన శాస్త్ర ప్రముఖ విజయం ఇదే అవుతుందనిపిస్తున్నది,, అన్నారాయన.

ప్రెసిడెంటు కెనెడీ, దేశంలోనికి 500 మంది కన్సర్వేషన్ నిపుణులను ఆహ్వానించి ఈ సమావేశం జరిపారు. సహజాధారాలను పదిలపరచటం ద్వారా "ఈ దేశ ప్రజల యావన్మందికే గాకుండా, ప్రపంచ ప్రజలందరికీ" ప్రయోజనం కల్గించటంలో మరొక ముందడుగు" గా ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది.

"వర్ధమాన దేశాలు తమ తమ సహజాధారాలను తెలివిగా వాడుకొనటం వల్ల కలుగ గల గొప్ప ప్రయోజనమాన్ని" గురించి వాటికి అమెరికా అచ్చ చెప్పటానికి కృషి చేయటం అవసరమని ప్రెసిడెంటు కెనెడీ నొక్కి చెప్పారు.

ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలలో అనేక దేశాలు తమ ప్రజల సౌఖ్యాభివృద్ధికిగాను వాటి సహజాధారాల గురించి పెరి ఎత్తున పరిశీలన జరపటంలో అమెద్దకాతో చేయి గలపటానికి సుముఖత చూపినది" అని శ్రీ కెనెడీ అన్నారు.

శతమానమ్

శ్రీ సి. నారాయణరెడ్డి

మన "గోలకొండ" పుట్టిన రోజు పండుగే వచ్చెనట
తెలంగాణ సిగలోన తెలి మల్లెదండయే విచ్చెనిట
ఒక ముప్పదారు ఏండ్లకు ముందటి విచిత్రి చరితమ్ము
చలన చిత్రము రీతి సాగిపోయినది నా కట్టెదుట.

తెలుగన్న నిమ్నజాతుల బాసయనుకొన్న రోజులవి
ఉరుదూ తురాయిపై మరులు పెరిగిన వింత మోజులవి
పెరటి లోపలి కల్పవృక్షమ్ము కనరాని వేళయది
కర్మదుష్పాకమ్ము కాటువేసిన పీడకాలమది.

అపుడు నిల్చెను సురవరపు వంగడపు వెన్నెల కొతారు
తెలుగు కలమునకున్న చిలుము దులిపిన మేటి సరదారు
అతని చెయిచల్వతో అలరారు పత్రికా పుత్రికను
"శతమాన"మంచు అక్షర సుమమ్ములను దీవించెదను.

చిత్ర-సీమ

శ్రీ సారథి స్టూడియోస్ వారి 'ఆత్మబంధువు'

చంచలమైన లక్ష్మి కటాక్షంలో బట్లు ఓడలౌతాయి. ఓడలు బండ్లవుతాయి. బ్రతికి చితికిన వాళ్ళదే బాధ. ఐశ్వర్యంపోతే అఖరికి కన్నబిడ్డలైనా ఆపేక్షలు పోతాయి. డాబుగా బ్రతకాలని పిల్లలు, వున్నంతలో పొదుపుగా బ్రతకాలని పెద్దలు.

ఈ అంతర్యుద్ధంలో బంధువు కాని వాళ్లు ఆత్మీయులవుతారు. ఈ ఆత్మబంధువుకు తానెవరో, తనవారెవరో తెలియదు. తననునమ్మి, తాను నమ్ముకున్న వారికోసం ఆత్మ త్యాగం చేస్తాడు. తనను అవమానించిన వారిని చిరునవ్వుతో క్షమిస్తాడు. ఎంతటి కాల కూటమైనా కడుపులో దాచుకొని, కన్నీళ్లు కంట క్రుక్కుకొని భర్త శాంతి సౌఖ్యాలకోసం పాటుపడే సహనశీల ఆత్మ బంధువు భార్య.

అయినవారంతా నిర్దయులై అవతలికి గెంటివేస్తే ముక్కు, మొగం ఎరుగని అపరిచిత వ్యక్తి ఆసరలో ఆదుకొని ఆదరించి, నిలువనీడిచ్చి, ఉద్యోగం కూడా ఇప్పించిన ఆప్యాయాధవుడు. బహుముఖమైన ప్రపంచంలో ఆదర్శవాదులు, అవకాశవాదులు, ఇంటి దొంగలు, ఎందరో వ్యక్తులు, ఎన్నో ప్రవృత్తులు, ఇదే జీవితం. శ్రీ సారథీ స్టూడియోస్ వారు నిర్మించిన సాంఘిక చిత్రం "ఆత్మ బంధువు"కు ఇతిహాసం.

చితికిపోయిన శ్రీమంతుడుగా రంగారావు, ఆత్మబంధువుగా రామారావు, ఆపత్ బాంధవుడుగా రేలంగి, సహనశీలమైన ఆత్మబంధువు భార్యగా సావిత్రి, ఆదర్శ మాతృమూర్తిగా కన్నాంబ యీ చిత్రంలో అద్భుతంగా నటించారు. "కలనివుంటే కలదు సుఖం"వంటి నిత్య జీవిత సమస్యలను సూటిగా, సునిశితంగా చిత్రించడములో సిద్ధహస్తులయిన శ్రీ సారథి సంస్థ మరొక మహోజ్వల సాంఘిక చిత్రాన్ని మీకు అందజేస్తున్నది. ఈ చిత్రానికి భరణీ స్టూడియోస్ అధినేత శ్రీ పి. యస్. రామకృష్ణ దర్శకత్వం వహించారు. మీ అభిమాన తారాగణంతో, ఆరితేరిన సాంకేతిక నిపుణులచేత సర్వాంగ సుందరంగా తయారు చేయబడి త్వరలో నిడుదలకానున్న ఈ చిత్రాన్ని ఆంధ్ర ప్రేక్షకలోకం తప్పక ఆదరించి, అభినందిస్తుందంటే అతిశయోక్తి లేదు.

స్వర్ణగౌరి

శ్యాంప్రసాద్ మూవీస్ వారి స్వర్ణగౌరి తెలుగు చలన చిత్రం యీ నెల 31 న జంటనగరాలలోని ఆలోక్, మనోహర్ లలో శ్రీ జగత్ పిక్చర్స్ ద్వారా విడుదల చేయబడుచున్నది. మనస్సుల నాకర్షించే సన్నివేశాలు, నృత్యాలు, మంచి సెట్టింగులు కోకొల్లలుగా దీనిలో వున్నాయి.

ఈ చిత్రంలో కాంతారావు, కృష్ణకుమారి, పద్మనాభం, సంధ్య లక్ష్మీదేవి ఉదయకుమార్ మొదలైనవారు ప్రధాన భూమికలను నిర్వహిస్తున్నారు. శ్రీ వై. ఆర్. స్వామి దీనికి దర్శకులు. శ్రీ యం. వెంకట్రాజు సంగీతాన్ని చేకూర్చారు.

భారతీయ వార్తా చిత్రం

మే 25 వ తేదిన విడుదల అయిన భారతీయ వార్తా చిత్రంలో రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ రాష్ట్రపతి భవనంలో వారానికి రెండు సార్లు ప్రజలను కలుకునే సన్నివేశాలకు ప్రాధాన్యం ఇచ్చారు. డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ పదవీ విరమణ అనంతరం పాట్నాకు తిరిగి వచ్చినపుడు ప్రజలు ఇచ్చిన ఘనస్వాగతం తాలూకు దృశ్యాలుకూడా ఇందులో చేర్చారు.

మహారాష్ట్రలోకాయినా ప్రాజెక్టుకు ప్రారంభోత్సవం పోర్చుగీసు జెజ్జిళ్లలో బమారాలు మగ్గి గోవా దేశభక్తులు మాతృదేశానికి తిరిగి రావడం, హైదరాబాదులోని రేడియమ్, సాన్సర్ ఆసుపత్రికి కొలంబో పర్యాటకుల క్రింద కెనడా కాబాలు చికిత్సాలయ యూనిట్ బహూకరణ వంటి ఆసక్తికరమైన అంశాలు కూడా ఇందులో ఉన్నాయి.

భద్రత సంఘం కాశ్మీరుపై జరిపిన చర్చలు, అందులో ప్రసంగించిన భారత రక్షణ మంత్రి శ్రీ కృష్ణ మీనన్ ఉపన్యాస భాగాలు కూడా ఈ వార్తా చిత్రంలో చేర్చారు.

జాజ్ మహల్

ఈస్టుమన్ కలర్‌లో జాజ్‌మహల్ చిత్రాన్ని తయారు చేస్తున్న పుష్పా పిక్చర్సు ప్రసిద్ధిచెందిన పాలి మార్ గార్డెన్స్ సెట్టును నిర్మించింది. ఈసెట్టింగును ఇటలీ కౌన్సిల్ డా.ఎ.ఆల్బినీ గత సోమవారంనాడుసందర్శించారు. చిత్ర నిర్మాత శ్రీ ఎ. ఎస్. నడియాద్వాలా ఫారెన్ సెట్సుఎగ్జిక్యూటివ్ శ్రీరమేశ్ రాయ్ అతిథికి స్వాగతం చెప్పారు. డా.ఆల్బినీ జాజ్‌మహల్ చలన చిత్రం రషెస్ చూసిన తర్వాత దాని కథా సంవిధానాన్ని చిత్రాన్ని మెచ్చుకొని బినారాయ్, ప్రదీప్ కుమార్‌లను అభినందించారు. ఈచిత్రానికి యం.సాదిక్ దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ రోషన్ సంగీత బాణీలను, శ్రీ సాహిర్ సంభాషణలను రూపొందిస్తున్నారు. శ్రీ జి. బాలకృష్ణన్ ఛాయాగ్రాహకులుగా వున్నారు.

తెలివితేటల్ని తెలుసుకోవడానికి ఎలక్ట్రానుమైక్రోస్కోపు

మెదడు కణాల్ని పరీక్షించడంలో నూతన మార్గం (కార్ల్ మాల్లిస్టర్)

మ్యూనిచు (డాడ్), జూన్ 2

1916 లో పశ్చిమ జర్మనీలోని మ్యూనిచు నగరంలో మానసిక వ్యాధుల్ని గూర్చి పరిశోధనలుచేసే సంస్థ నొకదానిని స్థాపించారు. దాదాపు గత ఏభై ఏళ్ళలో నూ మానసిక విజ్ఞాన రంగంలో అమికృషి సల్పి పెక్కు ఫలితాల్ని బయలు పెట్టింది. ఇటీవల ఈ సంస్థను ప్రభుత్వము గుర్తించి మానసిక విజ్ఞాన కేంద్రంగా రూపొందించడానికి పథకాన్నొక దానిని తయారు చేశారు. ఈ సంస్థకు జెందిన డాక్టరు అలెగ్జాండరు సిస్సెలు నాడీ మండల వ్యాధి నివారణ యందు ప్రవీణుడు. ఈయన పరిశోధన కృషి ప్రపంచఖ్యాతిని గడించింది.

మానవుని చిత్త ప్రవృత్తి, మనిషి మెదడు ఇత్యాది విషయాల్ని గూర్చి సర్వమూ తెలుసుకోడానికి గాను జపాను, స్పెయిన్, అమెరికను విజ్ఞాన బృందం కృషి సాగిస్తున్నారు. మానసిక వ్యాధి కలగడానికి కారణం ఏమిటో తెలుసుకోవాలని అనేక మెదడు కణాల్ని ఎలక్ట్రాన్ సూక్ష్మదర్శిని సహాయంతో పరీక్ష చేస్తున్నారు. మూర్ఖ, పుట్టుకురుపు (కేన్సరు) వంటి రోగాలవల్ల మెదడులో వచ్చే మార్పులను కూడ గమనిస్తున్నారు. ఏకాగ్రంగా కాయ కష్టం చేస

నిజాంరాష్ట్ర విముక్తికి గోలకొండ పత్రిక చేసిన అనన్య సేవ

శ్రీ భాస్కరభట్ల కృష్ణారావు

1947 ఆగస్టు 11 వ తేదీన, "గోలకొండ" దైనిక పత్రిక రూపొంది, పత్రికా ప్రపంచంలో ఒక నూతన శకాన్ని ప్రారంభించింది. ఆనాటివరకూ, అది, ద్వైవారపత్రికగా నిజాంరాష్ట్ర ప్రజలకు అమోఘమైన సేవచేసింది, "గోలకొండ" ద్వైవార పత్రికకు. కీర్తిశేషులైన శ్రీ నరవరం ప్రతాపరెడ్డిగారు సంపాదకులు-వారు గొప్ప వక్తలూ, వ్యుత్పన్నులూనూ-సంపాదకీయాలూ, ప్రత్యేక వ్యాసాలు వ్రాయడంలో వారిది అందవేసిన చెయ్యి. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా వారి లేఖిని, ఎంతో ఉత్తేజకరంగా నడిచేది. అప్పటి నిజాం ప్రభుత్వాన్ని విమర్శించడమన్నా వారికి మతపాక్షిక శక్తుల్ని రుయ్యబట్టడమన్నా, వారిలేఖిని ఎంతో పదునుగా ముందుకుపోగేది వారి ప్రత్యేక వ్యాసాలకోసం, సంపాదకీయాలకోసం, గ్రామీణ ప్రజలు ఎంతో ఆతురతతో ఎదురుచూస్తూ వుండేవారు. వారిభాష తెలంగాణా నుడికారానికి, కడుదగ్గరగా వుండేది. కాగా వారు ప్రగతి శీలురూ, గొప్ప సంస్కరణాభిలాషులూనూ-వారి సంపాదకత్వం క్రింద, గోలకొండ పత్రికకి ఒక విశిష్టత ఏర్పడింది. ఒక ప్రత్యేకత అమరింది, 1947 వ సంవత్సరారంభంలోనే శ్రీ నూకల నరోత్తమరెడ్డిగారు గోలకొండ పత్రికలో చేరారు. అప్పటికి, వారు ఎం. ఏ. పట్టాన్ని పొంది, కొంత కాలంపాటు బోంబే క్రానికల్‌లో పని చేసివచ్చారు, నరోత్తమరెడ్డిగారు ఆగర్భ శ్రీమంతులు. అందువల్ల ఏ ప్రభుత్వోద్యోగానికి కూడా ప్రయత్నం చెయ్యక స్వతంత్ర జీవితాన్ని గడిపి, ఇతోధికంగా ప్రజాసేవ చేసే ఉద్దేశంతో "పత్రికా రచన" వృత్తిగా స్వీకరించడానికి నిశ్చయించుకున్నారు. అనుభవం గడించడానికి, కొంతకాలంపాటు శ్రీ నరోత్తమరెడ్డిగారు "బాంబే క్రానికల్"లో పనిచేసినా, ఆంగ్ల దినపత్రికలో పనిచేయడం, వారికి ఏ మాత్రం మనస్కరించలేదు. దేశంలో ఆంగ్ల విద్యాధికులు బహుకొద్దిమంది అంగ్ల దినపత్రికల వ్యాప్తికూడా పరిమితమే అ గ్ల దినపత్రికలో పనిచేస్తే ఏ కొద్ది మందికో సేవ చేయగలుగుతామనీ అదే కేవభాషా పత్రికల్లో పనిచేస్తే, అసంఖ్యాక ప్రజలకు సేవ చేయగల్గుతామనీ వారి అభిమతం-అందువల్లనే నరోత్తమరెడ్డిగారు "బాంబే క్రానికల్"ని వదలివేసి "గోలకొండ" పత్రికను వరించారు. అప్పటికి వారి వయస్సు ఏ ఇరువయ్యో మూడో లేక ఏ ఇరవైనాలుగో-అంత చిన్న వయస్సులో వారికి పత్రికా రచనని గూర్చి అంతటి నిర్దిష్టభావాలు కలిగివుండడం నిజంగా శ్లాఘనీయమైన విషయం. నరోత్తమరెడ్డిగారు ద్వైవార పత్రికగా ఉన్నప్పుడే గోలకొండ పత్రికలో చేరడంతోనే, పత్రిక ఆర్థిక పరస్థితిని పరిశీలించారు, వారి ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా గోచరించలేదు. ఆర్థిక బలంవుంటేగాని, పత్రిక బాగుపడదని వారికి తోచింది. వెంటనే ఉదారులైన కొందరు మిత్రులను కలుసుకొని పత్రికకు వలసిన ధనాన్ని సమకూర్చారు. కాగా "గోలకొండ"ను దినపత్రికగా మార్చవలెననే సంకల్పం కూడా కలిగింది శ్రీ నరోత్తమరెడ్డిగారికి. ఈ విషయంలో పెద్దలను సంప్రదించి కూడా చూచారు. పెద్దలందరూ తమ ప్రతిపాదనకు సుముఖంగా వున్నట్లు తోచింది. "గోలకొండ"ను దినపత్రికగా మార్చడానికి సంకల్పించాము. తాము వెంటనే దయచేయవలసి. దని అప్పుడు పిలుపుపెట్టి స్వగ్రామంలో ఉంటున్న శ్రీ నరవరం ప్రతాపరెడ్డిగారికి ఉత్తరం వ్రాశారు. ఆ ఉత్తరానికి ప్రతాపరెడ్డిగారి దగ్గరనించి సమాధానం రాలేదు. ఆ తరువాత మరి రెండు ఉత్తరాలు వ్రాసినట్లు నాకు జ్ఞాపకం- వాటికి కూడా సమాధానం రాకపోవడంతో "ఏమిచేశామన్న" జిజ్ఞాస పట్టుకున్నది. శ్రీ నరోత్తమరెడ్డిగారిని.

దినపత్రికగా మారిన దినాలు

శ్రీవారు "గోలకొండ" పత్రికను తీర్చిదిద్దడానికి చేస్తున్న కృషిని నేను కొంతకాలంనుండి గమనిస్తూనే ఉన్నాను. వారు నరోత్తమరెడ్డిగారంటే ఒక విధమైన అభిమానంకూడా ఏర్పడింది. వారిని పలుకరించి, ఎంతటి కష్టపడి వారితో మాట్లాడవలెనని నేను ప్రయత్నం చేస్తూనేవున్నాను అప్పట్లో నేను "గోలకొండ" పత్రికకు కథలు వ్రాస్తూ వుండేవాడిని. ఆ నెపంతో పత్రికా కార్యాలయానికి తరచు వెడుతూవుండేవాడిని- నాకు ప్రతాపరెడ్డిగారి దగ్గర చాలా చనువు వుండేది. ఎమివ్రాసినా వారు ప్రకటనకు ముందు నాకు వినిపించేవారు. కొన్ని సమయాల్లో వారి వ్రాతలను నేను విమర్శించడం కూడా కద్దు నన్ను కుర్రవాని క్రింద లెఖ్ఖట్టి నా విమర్శలను వారు ఏమాత్రం లక్ష్యం చెయ్యకపోయేవారు. ఎందువల్లనంటే నేను అల్లరి చేయడంతోసంతూడా వారిని అప్పుడప్పుడు విమర్శించడ కద్దు- అవిధంగా నేను "గోలకొండా" పత్రిక కార్యాలయానికి వెళ్ళడానికి అలవాటుపడ్డాను. ఆ రోజులలో ఎందుకో అక్కడికి వెళ్ళకపోతే ఏమీతో చేదికాదు. ప్రతాపరెడ్డిగారు కలవు పుచ్చుకోవడంతోనే పత్రికను నడిపే భారం నరోత్తమరెడ్డిగారిపైన పడింది. ఏకధోరీనుకొని వారిదగ్గరికి కూడా వెళ్ళడం నేర్చుకున్నాను. వారు మితభాషి. అనవసరంగా ఎక్కువగా మాట్లాడె వారు కారు. పైకి ఎంతో గంభీరంగా కనబడుతారు. కాని వారు అమృత హృదయులని తెలుసుకోడానికి, నాకు అట్టే కాలం పట్టలేదు. ఇంత మితభాషీ, పత్రిక ఎల్లా నడుపు గలుగుతారని, ప్రతాపరెడ్డిగారు కలవు తీసుకున్న తొలిరోజుల్లో నాకు అనుమానం కలిగింది. కాని ఆ గాంభీర్యంతోనే వారు పత్రికను దక్షతతో నడుపడం చూచి నాకు ఆశ్చర్యం మేసింది. ఏదో సందర్భంలో ఒక నాడు "గోలకొండ పత్రికా కార్యాలయానికి వెళ్ళాను. అది జూనో, లేక జూలై నెలో జ్ఞాపకంలేదు. "గోలకొండ"ను దినపత్రికగానూరుస్తే ఎల్లా వుంటుందని, నరోత్తమరెడ్డిగారు నన్ను అడిగారు ఏవో మాటల సందర్భంలో. "అంతకన్నా కావల్సిందేమి"- టని నేను వెంటనే సమాధానం చెప్పాను. "మీరు పత్రికలో చేరుతారా?" అని అడిగారు. నేను నా బుర్రలోనుండి మనవి చేసుకొని, రాత్రిపూట పనిచెయ్యడానికి నాకు ఎట్టి అభ్యంతరం లేదని చెప్పాను. "ప్రతాపరెడ్డిగారు ఎప్పుడు వస్తున్నారని అడిగాను. "ఏమో చెప్పలేనని వారు అన్నారు. "ప్రతాపరెడ్డిగారు లేకుండానే దినపత్రికను ప్రారంభించడమా?" అని కూడా అడిగి చూచాను. "వారి రాక కోసం విశ్వ ప్రయత్నం చేస్తున్నాను. కాని రాకపోయినా నిర్ణీత తేదీకి దినపత్రిక ప్రారంభించవలసిందే"నని వారు తమ దృఢ సంకల్పాన్ని వెలిబుచ్చారు. "పత్రికా రచనలో వారు కొన్ని సత్సంప్రదాయాల్ని స్థాపించారు" అని నేను అన్నాను-"వాటిని పాటిస్తాం" అని నరోత్తమరెడ్డిగారు క్లుప్తముగా సమాధానం చెప్పారు. "వారి లేఖినిని అమోఘమైన శక్తి వుంది-ఆ శక్తి మనకు వస్తుందా?" అనే సందేహాన్ని వెలిబుచ్చాను. "ఏదైనా ప్రయత్నంమీద నే వస్తుంది. అందుకోసం మనం కూడా ప్రయత్నిద్దాం" అన్నారు. ఆ తరువాత నేను ఏమీ మాట్లాడలేక పోయాను కొన్ని రోజుల తర్వాత నేను పత్రికలో చేరాను. నరోత్తమరెడ్డిగారు ఆ పత్రిక సంకల్పంతో పని ప్రారంభించకపోతే, గోలకొండ ద్వైవార పత్రిక ఏనాటికైనా దినపత్రికగా మారి వుండేదా అని నేటికి కూడా నాకు అనుమానం వేస్తూ వుంటుంది.

ఉద్యమ బలానికి అది తరుణం

అంతేకాక నరోత్తమరెడ్డిగారు దిన పత్రికను ప్రారంభించడానికి సరి అయిన తరుణాన్ని ఎన్నుకున్నారని నానమ్మకం. ఆ తరుణాన్ని ఎన్నుకోవడంలో వారు ఎంతో దూరదృష్టిని కనపరిచారు. అప్పటికే భాంతావనిలో స్వాతంత్ర్య వాయువులు వీస్తున్నాయి. దినపత్రిక ఆగస్టు 11 వ తేదీన ప్రారంభమయితే భారతావనికి ఆగస్టు 15 వ తేదీన స్వాతంత్ర్యం లభించింది. అంటే కాలుసుకోజుల తరువాతన్నమాట దినపత్రికఅప్పట్లో ప్రారంభించకపోతే, ఆ తరువాత నిజాం ప్రభుత్వానుమతి దినపత్రికకు పొందడానికి లభించి వుండేదికాదు. దినపత్రిక లేకపోతే స్టేట్ కాంగ్రెస్ ఉద్యమానికి అంత ప్రచారం లభించి వుండేది కాదేమో?

1947 ఆగస్టు 15 వ తేదీన భారతావనికి స్వాతంత్ర్యం లభించింది. తత్ఫలితంగా దేశ విభజన జరిగింది. దేశం నుండి చీలిపోయిన ముక్కలు పాకిస్తాన్ పేరట స్వతంత్ర రాజ్యంగా ఏర్పడ్డాయి. దేశంలో మత కలహాలు విజృంభించాయి. ప్రజల మాన ప్రాణ రక్షణకు, భారత ప్రభుత్వం పూనుకున్నది. పెద్దపెట్టున జనాభా మార్పిడి ప్రారంభమైంది. లక్షలాది ప్రజలు పాకిస్తాన్‌లో తమ సర్వస్వాన్ని కోల్పోయి "బతుకు జీవుడా" అంటూ భారత దేశానికి రావడం మొదలెట్టారు కొందరు మునీంలు పాకిస్తాన్‌కు వెళ్ళిపోయారు. ఈ జనాభా మార్పిడిలో మత కలహాలు, పెచ్చుమెచ్చిపోయినాయి. పాకిస్తాన్ నుంచి వచ్చే శరణార్థులకి ఆవాసాలను కల్పించడము భారత ప్రభుత్వానికి ఒక గడ్డుసమస్యగా పరిణమించింది. ఒక వేపు దేశములో మతకలహాల్ని అణచివేయడం, ఇంకొకవేపు వచ్చే శరణార్థులకు వసతి సౌకర్యాలు కల్పించడమూతో భారత ప్రభుత్వము తలమునకలైంది. గోరుచుట్టుపైన రోకటిపోటు అన్నట్టు, ఈ సందర్భంలోనే స్వదేశ సంస్థానాల సమస్య వచ్చిపడింది. వాన్ని హితాన్ని బట్టి సంసాన ప్రజల అభిమతాన్ని బట్టి, ఏ సంస్థానమైనా భారతావనిలో గాని, పాకిస్తాన్‌లో గాని చేరవచ్చు. సంస్థాన విలీనీకరణ శాఖకు సర్దార్ పటేల్ అధిపతులైనారు. స్వాతంత్ర్య సముపార్జన జరిగిన వెంటనే వారు తమ దృష్టిని సంస్థానాల వేపు మరల్చారు. ఎందరో సంస్థానాధీశులతో సంప్రదింపులు జరిపి ఎన్నో సంస్థానాలను భారతావనిలో విలీనీకరణ చేశారు. కొన్ని సంస్థానాలుభారతావనిలో చేరడానికి అంగీకరించలేదు. అందులో ముఖ్యముగా చెప్పుకోదగ్గవి హైదరాబాదు, కాశ్మీర్, ట్రావన్‌కూర్ సంస్థానాలు- కొంతకాలానికి ట్రావన్‌కూర్ సంస్థానంభారతావనిలో చేరిపోయింది హైదరాబాదు, కాశ్మీర్ సంస్థానాలు భారత ప్రభుత్వముతో యుద్ధస్థితి ఒడంబడికల కుదుర్చుకున్నాయి. ఇంతలోనే పాకిస్తాన్ పాయుధ సేనలు, కాశ్మీరు సంస్థానంలో ప్రవేశించి, దురాక్రమణకు పూనుకున్నాయి. కాశ్మీర్ మహారాజు, అప్పట్లో కాశ్మీరును భారతావనిలో చేర్చి వుండడం వల్ల, పాకిస్తాన్ సాయుధదళాల దురాక్రమణను అరికట్టడానికయి, భారత సేనలు, కాశ్మీరులో ప్రవేశించాల్సి వచ్చింది భారత సేనలు ఆ సందర్భములో ఎంతో చాకచక్యముతో ప్రవర్తించి, కాశ్మీర్ ప్రజల మాన ప్రాణాల్ని రక్షించాయి. అప్పట్లో కాశ్మీరులోని కొంత భూభాగము పాకిస్తాన్ సేనల ఆధీనములో ఉండిపోయింది. ఆ భూభాగము నేటికి మన పరమశాలేదు. పాకిస్తాన్ దురాక్రమణను గూర్చి భారతావని సంయుక్త రాజ్యసమితికి ఫిర్యాదు చేసింది. ఆతరువాత నేటికీ సంయుక్త రాజ్య సమితిలోనే ఉంది. ఆతరువాత ఈ జటిలవరకూ పరిష్కారము కాలేదు. 1949 సెప్టెంబర్ మాసములో పోలీసు చర్య జరగడంతో నిజాం ప్రభుత్వము, భారతప్రభుత్వానికి దాసోహమనక తప్పింది కాదు. జనాగడ్ సంస్థానములో కూడా పోలీసు చర్య జరిగింది. ఈ రెండు పోలీసు చర్యలతో, సంస్థాన విలీకరణ సమస్య సంతృప్తికరముగా పరిష్కారమైంది. ఈ సమస్యా పరిష్కారానికి ముఖ్యముగా కారకులు సర్దార్ పటేల్-వారికి విషయములో భారత ప్రజ ఎంతో ఋణపడి ఉంది.

గోలకొండ పత్రిక చేసిన అనన్యసేవ

1947 ఆగస్టు నుంచి 1948 సెప్టెంబర్ వరకు గోలకొండ పత్రిక చేసిన సేవ అమోఘము- ఆంధ్ర దేశములోని ఏ ఇతర పత్రికలూ, అంతటి సేవ చేయలేదనడంలో ఏమాత్రము అతిశయోక్తిలేదు. కారణం, సంస్థానములోని ఆనాటి ప్రజా ఉద్యమానికి, గోలకొండ దర్పణముగా నిలువడమే- కాగా అప్పట్లో వార్తలను సేకరించడములో శ్రీ నరోత్తమరెడ్డిగారు ఎంతో నేర్పును కనపరిచారు. తెలంగాణాలోని వివిధ జిల్లాలనించి, ఎందరో విలేఖరులు వార్తలనుపింపిస్తూ ఉండేవారు. కాలను. ఎక్కడో చివరకాలములో క్రోసివేయక, వచ్చిన వార్తలలో ఏవి ముఖ్యమైనవో, ఏవి కావో ఎన్నుకునేవారు. ఉద్యమానికి సంబంధించిన వార్తలువస్తే, వాటి విషయములో ప్రత్యేక శ్రద్ధ కనపరిచేవారు. ఉద్యమానికి సంబంధించిన వార్తల్ని వ్రాసి పంపే విలేఖరులతో ప్రత్యేకముగా ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపేవారు. పత్రికకు ప్రచురణార్థము ఎట్టి వార్తలనుపంపిస్తే దానితోపాటు ఆ విలేఖరులకు సూచించేవారు. వచ్చిన వార్తలనుబట్టి ఉద్యమ స్వరూపాన్ని గ్రహించేవారు. వానినిబట్టి పత్రికలో పతాక శీర్షికల్ని పెట్టేవారు కొన్ని సమయాలలో ఏదో వార్తలను కల్పించి, దానికి ప్రాముఖ్యము ఇచ్చేవారు ఉద్యమము ఈ దారిని నడిస్తే విజయవంతమవుతుందని, స్టేటు కాంగ్రెసు కార్యకర్తలకు ఆ పతాక శీర్షికలవల్ల, ఒక క్లూ దొరికేది. ఒక వేపు ఉద్యమాన్ని తీర్చిదిద్దుతూ, రెండవ వేపు అధికారుల మనస్తత్వాన్ని అవగాహన చేసుకోడానికి, అధికారులలో కొందరిని, ఉద్యమముతో ఏమీ సంబంధము లేనట్లు మసలి కనపడి, అధికారులతో కలిసి మెలిసి తిరిగే మరికొందరు వ్యక్తుల్ని వినియోగించుకునేవారు. ఆ విధముగా అధికార వర్గములోకి చొచ్చుకొని వెళ్ళి గాలి ఎటు వీస్తున్నదీ కనిపెట్టేవారు. అధికారుల సంకల్పాన్ని పత్రికా ముఖముగా వెల్లడిచేసి స్టేటు కాంగ్రెసు కార్యకర్తల్ని హెచ్చరిక చేస్తూ ఉండేవారు.

చారిత్రక సంఘటనల చరిత్రకల పత్రిక

1947 ఆగస్టు 15 వ తేదీన అంటే భారతావనికి స్వాతంత్ర్యము లభించే రోజున, నిజాంరాష్ట్రి, ప్రజలు త్రివర్ణ పతాకాలు ఎగురవేసి, వెల్లివిరుస్తున్న తమ ఉత్సాహాన్ని ప్రకటించదలచారు. కాని ఆ క్రమము రోజునే, నిజాం ప్రభుత్వము, త్రివర్ణ పతాకను ఎగరవేయడం నిషేధిస్తూ ఒక సర్క్యులర్‌ని జారీ చేసింది. దానితో ప్రజల ఉత్సాహము చల్లబడింది. అక్కడికి కొందరు ప్రజలు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. పోలీసులు, ఆ పతాకాన్ని జప్తు చేసుకున్నారు. ఈ దురన్యాయాన్ని ఖండిస్తూ గోలకొండ పత్రిక సంపాదకీయాన్ని వ్రాసింది. త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తే దానితోపాటు నిజాం పతాకాన్ని ఎగురవేయవలెనని నిజాం ప్రభుత్వము ఆ సర్క్యులర్‌లో సూచించినట్లు జ్ఞాపకము- కాని ఈ సూచనను ఎవ్వరూ పాటించలేదు. కాని కొందరు రజాకార్లు మాత్రము ఆగస్టు 15 వ తేదీన నిజాంపతాకాన్ని ఎగుర వేశారు. ఆవిధముగా గోలకొండ దినపత్రిక చారిత్రిక సంఘటనలతో పుట్టింది. చారిత్రిక సంఘటనల బహుళ ప్రచారము పొందింది.

భారత దేశానికి స్వాతంత్ర్యము లభించిన తరువాత ఢిల్లీ, హైదరాబాదుల మధ్య హైదరాబాదు విలీనీకరణను గూర్చి సంప్రదింపులు ప్రారంభమైనాయి. ఎటికీ ఈ సంప్రదింపులు ఒక కొలికికి రాలేదు. ఈ పరిస్థితులలో విసిగిపోయి. అప్పట్లో, నిజాం రాష్ట్రానికి ప్రధానిగా ఉన్న సర్ మీర్జా ఇస్మాయిల్ కలవుపైన మైసూరుకు వెళ్ళిపోయి, మళ్లీ హైదరాబాదుకు తిరిగి రాలేదు. సర్ మీర్జాఇస్మాయిల్ తరువాత లాయఖలీ, ప్రధాని అయినాడు. లాయఖలీ, పదవీ స్వీకరణ తరువాత బాహాటంగా మతపాక్షిక శక్తులను ప్రోత్సహించడము మొదలెట్టాడు. తత్ఫలితంగా సంస్థానంలో మత పాక్షిక శక్తులు మరీ విజృంభించిపోయినాయి. ముస్లిలీగువలెనే బహుళ సంఖ్యాక ప్రజల కనీసపు కోరికలకు అది ఎప్పటికప్పుడు అడ్డుపడుతూనే ఉండేది. బహదుర్ యార్‌జంగ్ ఈ మతపాక్షిక సంస్థను స్థాపించాడు. ఆతను మంత్రిఅయిన తరువాత కొంతకాలానికి ఖాసింరజ్వీ దానికి అధ్యక్షుడైనాడు. నిజాం రాష్ట్రాన్ని ఒక స్వతంత్ర రాజ్యంగా స్థాపించాలని ఆతని అభిమతం- ఆతను నిజాం ప్రాపకాన్ని సంపాదించుకున్నాడు. లాయఖలీని బుట్టలో వేసుకున్నాడు. ఆ రోజులలో ఆతనికి ఆకాశదేవతగా, పాడిందే పాటగా వుండింది. భారత దేశాన్ని ఆతను శత్రుదేశంగా పరిగణించడం ప్రారంభించాడు. ఏనాటికైనా నిజాం రాష్ట్రాన్ని సర్వస్వతంత్ర రాజ్యం చేయడానికి భారతావనితో యుద్ధం చేయక తప్పదని ఆతను ప్రచారంచేస్తూ వచ్చాడు తదనుగుణంగా ఇత్తెహాదుల్ ముస్లిమీన్‌నుఒక సైనిక సంస్థగా మార్చాడు నగర వీధులలో ఎక్కడ చూచినా ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సభ్యుల సైనిక విన్యాసాలే ఎక్కడమాటినా పెరిగిపోయే. ఈ సైనిక విన్యాసాలను మాది ప్రజలు భీతావహులైనారు. అప్పట్లో గోలకొండపత్రిక ప్రజలకు అండగానిలిచి ఈసైనిక విన్యాసాల్ని లక్ష్యం చేయకూడదనీ ప్రజలు ధైర్యస్థయిర్యాలతో మెలగవలెననీ వారికి హెచ్చరిక చేసింది. ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సాయుధబలాలతో ఢిల్లీ పైకి దండెత్తగలవనికూడా ఖాసింరజ్వీ ప్రగల్భాలు పలికాడు.

స్టేట్ కాంగ్రెసు ఉద్యమం రోజులలో

ఇంతలోనే స్టేట్ కాంగ్రెసు ఉద్యమము సంస్థానంలో ముమ్మరంగా ప్రారంభమైంది. హైదరాబాదు నుంచి ఉద్యమం నడవడం ప్రమాద భరితమని భావించి స్టేటు కాంగ్రెసు నాయకులు సంస్థాన సరిహద్దులలో ఉద్యమాన్ని నడుపడానికి నిశ్చయించారు తదనుగుణముగా స్టేటు కాంగ్రెసులోని యువక నాయకులు సరిహద్దు ప్రాంతాలలోకి వెళ్లిపోయారు. పెద్దలు, అనుభవజ్ఞులు రాజధాని నగరంలో ఉండిపోయారు. రాజధాని నగరంలో సరిహద్దు ప్రాంతాలలో ఒక్కసారే సత్యాగ్రహోద్యమం ప్రారంభమైంది- వివిధ ప్రాంతాల నుంచి వార్తల్ని తెప్పించి, ప్రచురి తడం గోలకొండ దినపత్రిక తన బాధ్యతగా పెట్టుకున్నది. వివిధ సత్యాగ్రహ కేంద్రాలతో సంబంధాల్ని కల్పించుకున్నది- పోస్టాఫీసు భయంవల్ల పోస్టుద్వారా వార్తల్ని తెప్పించుకోవడం మానివేసింది- స్వయంగా వార్తల్ని అందజేయడానికి కొందరు కార్యకర్తలు నియమింపబడ్డారు. ఆ కార్యకర్తలపైన పోలీసు వారికి అనుమానం కలగడంతోనే, వారిస్థానే కొత్త కార్యకర్తలు నియమింపబడుతూ వచ్చారు. లిఖిత పూర్వకంగా వార్తల్ని పంపించడం ప్రమాదభరితమని, అనుభవంవల్ల తెలిసింది- మారు పేరులతో కార్యకర్తలు గోలకొండ పత్రిక కార్యాలయానికి వచ్చి అనువైన సమయం చూచుకొని ముఖతః వార్తల్ని చెప్పి వెళ్ళిపోతూ వుండేవారు. ఒకానొకసారి పత్రికా కార్యాలయంలో వార్తల్ని చెప్పడం కుదిరేదికాదు. అట్టిసమయాలలో బాధ్యత గల ఒక వ్యక్తి వారి వెంట ఏ పోలీసులకో వెళ్లి వార్తల్ని సేకరించి తెచ్చేవాడు- ఉద్యమానికి సంబంధించిన వార్తల్ని ప్రచురిస్తున్నందుకు పత్రికకు ఎన్నోసార్లు నిజాం ప్రభుత్వం దగ్గర నుంచి తాకీదులు వచ్చాయి- ప్రభుత్వం పత్రిక వారి దగ్గర నుంచి భరాతలను కోరినట్లు కూడా నాకు జ్ఞాపకము- గోలకొండ పత్రిక ఆ రోజులలో కాంగ్రెసు ఉద్యమాన్ని ఎంతో ప్రచారం చేసింది- ఒక రోజున గోలకొండ పత్రికకు ఒక వార్తవచ్చింది- ఏదో గ్రామంలో ఒక స్థానిక కార్యకర్త ఏవో కొన్ని ఈతచెట్లనూ, తాటిచెట్లనీ నరికివేయాడని అందులో సూచించబడింది- ఈతచెట్లనీ, తాటిచెట్లనీ నరికివేయడం, స్టేటు కాంగ్రెసు ఉద్యమ లోని ఒక భాగమోకాదో పత్రికలో పనిచేస్తున్న వారికి ఏమీ తెలియదు- అయినా ఉద్యమంలోని ఒక భాగంగా దానిని పరిగణించాము అప్పట్లో సత్యాగ్రహోద్యమం కాస్త సన్నగిల్లింది- ఆరెస్టులు తగ్గిపోయాయి- అప్పటికే వందలాది కార్యకర్తలు అరెస్టు అయినారు- ఉద్యమాన్ని కాస్త ఉత్తేజపరచడానికై పత్రికలో పని చేస్తున్న మేము అంతా కూడబలుక్కొని "స్టేటు కాంగ్రెసు ఉద్యమ చరిత్రలో ద్వితీయ దర్బార్ భంగ్" అనే పతాకశీర్షిక పెట్టి ఈతచెట్లూ, తాటిచెట్లను నరికివేయడానికి సంబంధించిన వార్తను డిస్‌ప్లే చేశాం- ఆ తరువాత గ్రామాలనుంచి వచ్చిన వార్తలన్నీ ఈతచెట్లూ, తాటిచెట్లను నరికివేయడానికి సంబంధించినవే-ఆవాంఛనీయ వార్తలన్నీజాగ్రత్తగా ఎడిటుచేసికొంతకాలం పాటు మొదటి పేజీలో రాస్తూ వుండే వాళ్ళం-దానితో మామూలు ప్రజలే, ఉద్యమ నాయకులై ఉద్యమాన్ని నడపడం మొదలెట్టారు.

రజాకార్ల అఘాయిత్యాలు

ఆ తరువాత రజాకార్లు అంటే ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సాయుధ బలాలు "లా"ను తమ చేతులలోకి తీసుకొని, కాంగ్రెసు కార్యకర్తల్ని హింసించడం, హత్యలు గావించడం ప్రారంభించారు. హోయబ్ ఉల్లాఖాన్ అనే జాతీయ ముస్లిం నాయకుడు నగరంలో రజాకార్లచే హత్య గావింపబడ్డాడు. సంస్థానంలో పెద్దఎత్తున మతకలహాలు ప్రారంభమైనాయి. రజాకార్లు దోపిడీలు, హత్యాకాండలు ప్రారంభించారు. ఆ రోజులలో రజాకార్లు ఈ గ్రామాన్ని నేలమట్టం చేశారంటే, ఆ గ్రామాన్ని నేలమట్టం చేశారనే వార్తలు రావడం మొదలెట్టాయి- ఈ గ్రామానికి నిప్పుపెంచారంటే ఆ గ్రామానికి నిప్పుపెంచారనే వార్తలు, కొల్లకొల్లలుగా రావడం ప్రారంభించాయి- ఇంతలోనే ఖాసింరజ్వీ "అసఫ్‌జాహీ" అనే నినాదాన్ని లేవదీశాడు- ఈ నినాదం ద్వారా తానే రాజునని ప్రకటించుకున్నాడు- తన నినాదం రజాకార్లలో పాకిపోయింది- ఎవరికి వారే తానూరాజులమని ప్రకటించుకుంటూ యావత్తు సంస్థానంలో గొప్ప అరాచకాల్ని బయల్దేరదీశారు. పరిస్థితులు హింసాస్వరూపాన్ని దాల్చడంతో సేనసత్యాహింసల పైన ఆధారపడిన స్టేటు కాంగ్రెసు ఉద్యమం పెద్ద పెట్టువెబ్బ తిన్నది. స్టేటు కాంగ్రెసు కార్యకర్తలుకి కర్తవ్యతా విమూఢులైనారు. సత్యాగ్రహోద్యమాన్ని కొనసాగిస్తే, దాన్ని రజాకార్లుహింసాత్మకముగామార్చి వేయడానికి సంసిద్ధముగా ఉన్నారు ఏ ఉద్యమము లేకుండానే వాళ్ళు, నిజాం రాష్ట్రాన్ని అంతకతలోలకు, హత్యాకాండలకు ఆలవాలంచేస్తున్నారు. ఇట్టి పరిస్థితుల్లో ఉద్యమముకొనసాగిస్తే, దాన్ని ఊతగాగొని ఎన్ని అనురకృత్యాలు జరుపుతారోననిస్టేటు కాంగ్రెస్ కార్యకర్తలు భయపడినారు. అందువల్ల వారు అప్పట్లో ఉద్యమాన్ని ఆపివేయడానికి నిశ్చయించుకున్నారు. గోలకొండ పత్రిక ఈ సందర్భంలో రజాకార్లు గావిస్తున్న హత్యాకాండలను తీవ్రంగా విమర్శిస్తూ నిజాం రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నది నిజాం కాదు, ఖాసింరజ్వీ అని సూచించింది. దానికి లాయఖలీ మంత్రిమండలి గోలకొండ పత్రికపైన ఆగ్రహావేశులైనారు. నిజాం రాష్ట్రి ప్రజలకు విముక్తి ఏదీ కనపడలేదు. దారుణ హింసాకాండలమధ్య బ్రతుకు నీడ్వడం వారికి దుస్సహమైపోయింది. ఏమిచేయడానికి మార్గం కనపడలేదు ఇంక ఏ సహాయమైనా వెలువలినించి రావలసిందే-తమకు తాము సహాయం చేసుకోలేని దుస్థితికి వాళ్లు వచ్చారు. సహజంగా వాళ్ళ దృష్టి ఢిల్లీకేపు మళ్ళింది. భారత ప్రభుత్వం సహాయం పంపితే నేనేగాని, వాళ్ళ కష్టాలు గట్టెక్కేటట్లు కనపడలేదు. చేసేదేమీలేక నిజాం రాష్ట్రి ప్రజలూ, స్టేటు కాంగ్రెసు కార్యకర్తలు, భారత ప్రభుత్వ సహాయంకోసం నిరీక్షిస్తూ కూర్చున్నారు. ఈ సందర్భంలో గోలకొండ పత్రిక పరిస్థితుల్ని చక్కగా విడమర్చి, భారత ప్రభుత్వ సహాయాన్ని అర్థించింది. ఇంతలోనే మూడువేపుల నించి భారత సేనలు నిజాంరాష్ట్రంలో ప్రవేశించాయి. జాలుగసకోజున రాజధాని నగరానికి చేరుకున్నాయి. ప్రజల కష్టాలు గట్టెక్కాయి ప్రజలు భారత సేనలకు ఘనమైన స్వాగతం చెప్పారు. భారత సేనలు రాజధాని నగరంలో ప్రవేశించినవాడు ప్రజల హర్షామోదాలకి అవధులులేవు. ఆనాడు ప్రజలు పెద్దపెట్టున పండుగ చేసుకున్నారు. శిష్టరక్షణ జరిగినందుకు, నిజాం రాష్ట్రంలోని ఆబాలగోపాలం, తన సంతసాన్ని వెలిబుచ్చింది. 1947 ఆగస్టునుంచి 1948 సెప్టెంబర్ వరకూ గోలకొండ పత్రిక చేసిన సేవ, నిజం విచారిస్తే, సువర్ణాక్షరాల్లో లిఖింపదగ్గది. ఎప్పటికప్పుడు నిజాం ప్రభుత్వ అరాచకాలకి గురిఅవుతూ, అటు ప్రజలకు అండగా నిలిచింది. వారి హక్కుల కోసం పోరాడింది. నిజాం రాష్ట్రి ప్రజలు విముక్తులు కావడం అని కళ్ళారా చూశింది. అప్పుడు బాబాపు ఒక సంవత్సరంవరకు రాష్ట్రి ప్రజలకు అది చేసిన సేవ అపారం, అమోఘం, అద్వితీయం.

మధ్యప్రదేశ్‌లో గ్రామపంచాయితీ సాధించిన ఘనవిజయం

బరోడ్ గ్రామానికి విద్యుచ్ఛక్తి సౌకర్యం

మధ్యప్రదేశ్ బరోడ్ గ్రామ పంచాయితీ చెరువులను స్వాధీన పరచుకొని మత్స్యపరిశ్రమను పెంపొందించడము గ్రామ్య విజయం. ఆ గ్రామంలో ఒక చెరువు ఫ్లాగు నుంచి గ్రామ పంచాయితీకి వప్పగించబడడంలో అది ఎంత లాభదాయకమైనదో తెలిసివచ్చింది. అందులో ఫ్లాగు నిబ్బంది రూ. 954 ఖరీదుగల 20,000 చేపలు నిలువ చేశారు. ఆ చెరువులు నిర్మాణానికి అయిన అసలు ఖర్చు వెల్లించి బరోడ్ గ్రామ పంచాయితీ దాన్ని స్వాధీన పరచుకొన్నది. అటు తర్వాత కొద్ది కాలానికే ఆ చెరువులోని చేపలమూలముగా రూ. 2048.25 లు లభించాయి. అటు తర్వాత ఇతర చెరువులను తమకు బదిలీ చెయ్యవలసిందిగా లోడ్ పంచాయితీ కోరడం జరిగింది. ఇప్పుడీ పంచాయితీ క్రింద పది చెరువులు ఉన్నాయి. వీటన్నిండా చేపలు ఉన్నాయి. వీటి మొత్తం విస్తీర్ణం 50 ఎకరాలకు మించి ఉన్నది.

మత్స్య పరిశ్రమ మూలముగా బరోడ్ గ్రామ పంచాయితీకి వచ్చే ఆదాయం 1958-59 లో రూ.2048లు మాత్రమే కాగా అది 1960-61 లో రూ. 3362 లకు పెరిగింది. ఇప్పుడీ చెరువులలో దాదాపు ఆరు లక్షల చిన్న చేపలను పెంచుతున్నారు. వీటి మూలముగా ఈ యేడు చేపలు క

సీరియల్ ★ నవల

"బ్రతుకుబాట"

★ రచన: "భరణి" ★

7

అరుణోదయం అయింది.

ఆ రోజు ఆదివారం. మామూలుగా కన్నా ఆ రోజు కాస్త ఆలస్యంగా నిద్రలేచి ఆవధానులుగారు కాలకృత్యాలు తీర్చుకొని పడకకుర్చీలో నడుంవాల్చి భగవద్గీత పారాయణం చేస్తున్నాడు. స్కూలు జవాను వీరన్న యింటి ఆవరణలోఉన్న పూలమొక్కలకి నీళ్ళు పోస్తున్నాడు. మల్లె సన్నజాజులు విరివిగా కాస్తున్నాయి గులాబి, చామంతి బాగా పెరగలేదు. సాయిట్లో వేసిన బంతిరకి లతలు బాగా అల్లుకొన్నాయి. పూలు పెట్టుకొంటే వనజ ఒక్కరోజుకూడా స్కూలుకిపోదు. వనజ కాఫీ తీసుకొచ్చి అవధానులకిచ్చింది. భగవద్గీత పఠనం కొద్దిసేపు ఆపేసి కాఫీ రెండు గుటకలేసి మళ్ళీ అందుకొన్నాడు- పెద్ద స్వరంతో శ్లోకాలు రాగంతో పల్లిస్తూ. "ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే" అని అంటూ వుండగా "అయ్యగారూ... రామశాస్త్రిగారు, సుందరంగారు, గౌరీదాధరంగారు తూడికి వస్తుండారు" అన్నాడు వీరన్న.

"ఓ! హో! అంతా మనవాళ్లేగా?"

"ఆ.....కొత్తోరు యేరూ లేరయ్యా"

"మూడు కుర్చీలేసి.....నాలుగు కాఫీలు పట్టుకురా" అని స్వరం పెంచి తనకి బాగా వచ్చిన శ్లోకాలు చదవటం మొదలుపెట్టాడు.

"ఏరా వీరన్నా! హెడ్‌మాస్టారు న్నారా'' శీఘ్రగా అడిగాడు రామశాస్త్రి.

"ఆ.....ఉన్నారయ్యా"

"ఏరా నన్నజాజులు బాగా కాస్తున్నట్టుందే'' అన్నాడు సుందరం.

"ఏం అలాపోయింది మనసు" అన్నాడు గౌరీదాధం.

"ఏ దో లే...మా...శ్రీ మతికి ఆవంటే యిష్టం''

ముగ్గురూ లోపలికి ప్రవేశించారు. ఏక కంఠంతో "నమస్కారం మాస్టారు" అన్నారు. స్వాగతం పలికి కూర్చోమన్నాడు-అవధాని"మిమ్మల్ని డిస్టర్బ్ చేసినందుకు క్షమించండి" అని సుందరహోసం చేశాడు రామశాస్త్రి. "ఏదో గ్రంథ పఠనంలో నిమగ్నులై ఉన్నారు" కాబోలు" అని అంటూ తిరుపప్పు తిలికాడు గౌరీదాధం.

"ఏం గ్రంథంలెండి. ఏదో కాసేపు భగవద్గీత పారాయణం. ఎంత బాగున్న దనుకొన్నారు. ఒక్కొక్క శ్లోకంలో యెంతెంత అర్థం భావం అమృతం అంటే నమ్మండి....."

"అవును మరి- యెంత అద్భుతం కాకపోతే యుగ యుగాలుగా యెన్ని కోట్లమంది చదివి తరించలేదు" అన్నాడు రామశాస్త్రి భగవద్గీత కాని పడపోసినట్లుగా.

"భగవద్గీత సంగతికేం లెండి మీకంతా తెలిసిందేగా...మీరేదో ప్రత్యేకమైన పనిమీద వచ్చినట్టున్నారు'' అన్నాడు అవధాని అసలు విషయం తెలుసుకో కోరుతూ.

"ప్రత్యేకమైన పనేముంది లెండి. ఊసుపోక యిలా వచ్చాం, మీ దర్శనం చేసుకొందామని" అన్నాడు రామశాస్త్రి, గౌరవాధం, సుందరం, వైపు కొంటెగా చూస్తూ.

"స్కూలు విషయాలు యెలా వున్నాయి'' అంటూ విషయాన్వేషనికి ప్రుపక్రమించాడు అవధాని.

"మీకు తెలియని విశేషాలేమున్నాయి లెండి? కొత్త మాస్టారు ప్రకాశరావుగారు చేరటమే విశేషం!" అన్నాడు గౌరవాధం.

"ఆ.....అన్నట్టు ఆయన యెలా వున్నాడు? కలుపు గోలతనంగా ఉన్నాడా?"

ఎవరూ రెండు క్షణాలపాటు మాట్లాడలేదు.

"ఏమోనండి ఆతని సంగతి..... అని అంటూ ఆగిపోయాడు సుందరం అవధానిగారి ఆ శక్తిని పరీక్షిస్తూ.

"సందేహిస్తున్నారేం? చెప్పండి సుందరంగారు....." అని ఆత్రుతగా అడిగాడు అవధాని.

"ఆయనికి కాస్త తెలివితేటలు యెక్కువగా ఉన్నట్టు ప్రవర్తిస్తాడు"

"అంటే"

"చాలా తెలివిగలవాడివని ఆయన ఉద్దేశం. పాఠాలు చెప్పడం ఆయన గారికి వచ్చినట్టుగా మరెవరికీ రాదన్నట్టుగా ఉంటాడండి. మొన్న రామశాస్త్రిగారితో....."అంటూ చటుక్కున ఆగి పోయాడు సుందరం. రామశాస్త్రి వైపు సుందరం చూడగానే రామశాస్త్రి యేదో బాధ పడుతున్నట్టుగా తలవంచుకొన్నాడు.

"చెప్పండి సంగతి యిస్తాలేం?"

ఒక్కక్షణం పాటు సుందరం మౌనం వహించాడు.

"మరేంభయంలేదులెండి వివరంగా చెప్పండి" అన్నాడు అవధాని. రామశాస్త్రి మెల్లిగా కన్నుగీటాడు సుందరంవైపు చూస్తూ.

సుందరం వూస గుచ్చినట్టుగా అంతాచెప్పేశాడు. చెప్పినదంతా విని "పాపం పిల్లలుగలవాడని దయతలచి ఉద్యోగంయిస్తే యింత తలపొగరుగా ప్రవర్తిస్తాడా" అని పటపటా పల్లుకొరికాడు అవధాని.

"ఏదో లెండి యువకుడు. అట్టే అనుభావంలేదు. మీరు అంతగా పట్టించుకోవలసిన అవసరంలేదు" అన్నాడు రామశాస్త్రి.

"తెలియని తనమా? పసివాడేం కాదుగా? తెలియనితనం కాదండి. పొగరుమోతుతనం"

"అక్షరాలా అదేనండి లేకపోతే రామశాస్త్రిగారికి యెదిరిస్తాడా" అన్నాడు సుందరం అగ్నికి ఆజ్యం పోస్తూ-

"ఈ రోజు మిమ్మల్ని రేపు వన్నూ" అన్నాడు అవధాని- "అవును" అన్నట్టుగా గౌరీదాధం తలవూపాడు-

"అంతే కాదండి- ఆయనకి తోడు పాపకంలో పుడకలా ఆ రామారావు కూడానూ" అన్నాడు రామశాస్త్రి-

"అమ్మ బాబోయి ఆ రామారావా! దేవాంతకుడు కడుపుటండి నీకున్న సర్వీసుకన్నా స్కూలు గోడలకి యెక్కువ సర్వీసుంది- అసలే మీకన్నా తెలివిగలవి" అని కూడా అన్నాడండి- అన్నాడు సుందరం-

"ఆ..... అంతమాటన్నాడా... ఇక వాళ్ళచని పడతాను" అని కళ్ళు ప్రజేసీ అందరి మొహాలు కలియజూశాడు అవధాని- వీరన్న నలుగురికీ నాలుగు కప్పులలో కాఫీ పోసుకొచ్చి యిచ్చాడు-

"ఎందుకండి యింత క్రమమీకు" అన్నాడు రామశాస్త్రి మాట వరసకి- నలుగురూ కాఫీ పుచ్చుకొంటూ కొన్ని క్షణాలపాటు నిశ్శబ్దంగా కూర్చున్నారు- "ఏదో దీర్ఘంగా ఆలోచిస్తున్నారు" అన్నాడు గౌరీదాధం- నిశ్శబ్ద వాతావరణాన్ని ఛేధిస్తూ-

"ఏం లేదులెండి- మొన్న జీతాలిచ్చిన రోజుకూడా యింత తక్కువ జీతం యివ్వటం ఏం న్యాయం అని అన్నాడని శర్మ చెప్పాడు- చూడబోతే న్యాయదక్షత ఇతగాడే వెలగబెట్టేటట్టుగా కనిపిస్తున్నాడు- ఎందుకైనా ఒక కంట కనిపెట్టి ఉండటం మంచిదని తోస్తున్నది"

"అవును-ఆతన్ని కనిపెట్టివుండటం యెందుకైనా మంచిది" అన్నాడు- గౌరీదాధం-

"ఏమోనండోయి ప్రెసిడెంటు గారికి కూడా వెళ్ళి మట్టిస్తాడేమో?" అని భయాందోళన ప్రదర్శించాడు సుందరం- నిజానికి అటువంటి సంశయం ఈ మాత్రమైనా లేకపోయింది.

"ఏడ్చాడు-ప్రెసిడెంటుగారికివెళ్ళి చెప్పటమా" ఎంతమాట- ఈ నాయనమ్మని ఆయన గడపలోకి కూడా రానివ్వడు. ఆ విషయం మీకు తెలియదు కాబోలు" అన్నాడు అవధాని నిమ్నగా-

"హెడ్ మాస్టారూ యిక శలవు తీసుకొంటాం. మీ భగవద్గీత పారాయణానికి అంతరాయం కలిగించినందుకు క్షమించండి." అని ముగ్గురూ లేచారు.

"సరేం పరవాలేదు. మిమ్మల్ని కలుసుకోవటం కాకూ ఆనందదాయకమేగా! మీకేదన్నా సహాయం కావలసివస్తే అడగటానికి సంకోచించకండి" అని భగవద్గీత చదవడం పెట్టుకొని లోపలికి వెళ్ళిపోయాడు అవధాని.

8

అది ఫోర్తుఫారం తరగతి. విద్యార్థులంతా కిక్కిరిసి కూర్చున్నారు. కొందరు స్థలంలేక నేలమీద కూర్చున్నారు. తరగతంతా నిశ్శబ్దంగావుంది. ప్రకాశరావుహిస్టరీ చెపుతున్నాడు- బ్రిటిషు పరిపాలన రాజ్యాంగ పద్ధతి గురించి చెపుతూ; భరతపురం కోట యేవిధంగా పట్టడి పబడిన విషయం ఉత్సాహంతో వివరిస్తున్నాడు. విద్యార్థులకు దేశభక్తి దేశభవిష్యత్తుకు యెంత అవసరమో అన్న సంగతి గ్రహించేటట్టుగా బోధిస్తున్నాడు. అతడు దేశంలోని చిన్న రాజ్యాలు వారికి దూరదృష్టి, లేకపోవటంవలన; దేశభక్తి లోపించటం వలన స్వామి ద్రోహంచేసి దేశాన్ని పరాయి వాడిచేతిలోకి పెట్టారు. భరతపురం కోట సామాన్యమైనదికాదు. కోటలోని బాళ్లు కొందరు డబ్బుకి గడ్డితిని కోటరహస్యం బయటపెట్టారు. ఈ విషయం గురించి ఉత్తేజపంతంగా చెపుతున్నాడు ప్రకాశరావు. ముందు కూర్చున్న విద్యార్థులు చెవులు నిక్కబొడుచుకొని వింటున్నారు మధ్యబెంచీలోని విద్యార్థులు అర్థంకాకపోయినా అర్థంఅయినట్టుగా బుర తిప్పుతున్నారు. మూలకూర్చున్న విద్యార్థి ఒకడు నల్లమందు సేవించినట్టుగా కునికిపాట్లు పడుతున్నాడు. అదేదో గొడవ మనకెందుకులే అని ఆఖరు బెంచీలో కూర్చున్న "పెద్ద మనుష్యులు" హాయిగా సినిమాచిత్రిక, అపరాధ పరిశోధక నవలలు తిరగేస్తున్నారు.

ఒక మూలనుండి మ్యావ్ మ్యావ్ అని అరుపు వినిపించింది. విసుగ్గా అటూ యిటూ చూచాడు ప్రకాశరావు గోడకు తగిలించిన మ్యాపువైపు తిరిగి భరతపురం చూపిస్తూంటే మళ్ళీ మ్యావ్ మ్యావ్ అన్న పిల్లికూతలు వినిపించినయ్. ఎంతో శ్రద్ధగా, ఉత్సాహవంతంగా చెపుతున్నాడు తన చిరాగ్గా ముందున్న విద్యార్థులు వెనక్కి తిరిగారు. "జాగ్రత్త" అన్నట్టుగా ఆఖరు బెంచీలో ఒకడు గుడ్లెర్రజేసి ఉరిమాడు. ప్రకాశరావు హెచ్చరిక చేశాడు. "ఆ అరుపు యెవరిదో నేకనిపెట్టాను. ఆ పిల్లికూతలు వ్యక్తిమరోసారి ఆ కూత లేస్తే దండించక తప్పదు" అని స్పష్టంగా అన్నాడు"

అయిదు నిముషాలు గడిచినయ్.

మళ్ళీ అరుపులు ప్రారంభమైనయ్. అనవసరంగా విద్యార్థిని దండించటం యెంత తప్పో అవసర పరిస్థితులలో ఉపేక్షించి దండించక పోవటంకూడా అంతే తప్పు. ఓర్పుతో ఎన్నోవిధాలు చెప్పి చూచాడు. కాని లాభ లేకపోయింది. మంచితనాన్ని అసమర్థతగా విద్యార్థులు అర్థం చేసుకొంటే; అది అగౌరవానికి దారితీస్తుంది-అనుగ్రహించాడు ప్రకాశరావు. అరుపులు వినిపించిన చోటికి చకచకా వెళ్ళి ఆ విద్యార్థిని చెవుపట్టి లేవదీసి ఆ చెంపకాయ, ఈ చెంపకాయ రెండంటించాడు. ఆ విద్యార్థి జేబులో దువ్వెన, మసిపర్సు యిరిగిపడింది. హిస్టరీ పుస్తకంలాగా వున్న "పడకటింటి రహస్యాలు" పుస్తకం మూడు గజాలు యెగిరి పడింది. బేజలీన్‌తో దువ్వుకొన్న జుట్టు చెరిగిపోయింది. ఇస్త్రీ మడతల చొక్కా నలిగిపోయింది. ఎర్రని మొహం కందగడ్డలా కందిపోయింది. నేత్రాల నుండి అశ్రువులు జలజలా నేలరాలినయ్ "పాఠం చెపుతూ వుంటే అల్లరి చేస్తావా- పోవెధవ పో" అని తరగతి నుండి తరిమి పరిపించేశాడు. విద్యార్థులంతా నిశ్చాంతపోయి చూస్తూ కూర్చున్నారు. హెడ్ మాస్టారు అబ్బాయి సుధాకర్‌ని యింతమటుకు ఏ ఉపాధ్యాయుడూ శిక్షించింది లేదు సరికదా మందలించింది కూడా లేదు. "మన హెడ్ మాస్టారు అబ్బాయిని కొట్టాడా" అని ఎవరో అన్నారు.

గంట మ్రోగింది పుస్తకం మూసేసి వెంటనే తరగతి నుండి వచ్చేశాడు. ఈ సంఘటన జరిగినందుకు ప్రకాశరావు మనసు మధనపడింది. అనవసరంగా పసివాడి మీద చేయిచేసుకోవటం జరిగిందేమోనని కొంతసేపు విచారించాడు. ఇకముందు జాగ్రత్తగా ఉండాలని నిశ్చయించుకొన్నాడు. కాని ప్రస్తుతం పరిస్థితి బాగుపడలేనంత యిదిగా చేయిదాటిపోయింది. సుధాకర్‌ని కొట్టటంవలన ఎటువంటి క్లిష్టపరిస్థితుల్లోకి దారితీస్తుందో అని అనుకున్నాడు హెడ్ మాస్టారు అబ్బాయి సుధాకరుని ప్రకాశరావు కొట్టాడన్న వార్త రోహిణీ కార్తిక రోజులలో పూరినుడిసెని నిప్పంటుకొన్నట్టుగా- ఉపాధ్యాయులు విద్యార్థిలోకంలో ప్రాకిపోయింది. ప్రముఖవ్యక్తి దేశంలో మరణిస్తే రాష్ట్రపతి నుండి మిహీళా సమాజం అధ్యక్షురాలు వెలిబుచ్చే సంతాప సందేశాలులాగా ఉపాధ్యాయులంతా సుధాకరుడి పట్ల తమ సానుభూతి వెలువరించి ప్రధాన ఉపాధ్యాయుల అభిమానాన్ని చూరగొన్నారు.

"ఎంత సాహసం- హెడ్ మాస్టారు అబ్బాయినే కొట్టడమా?" అన్నాడు గౌరీదాధం.

"గొడ్డును బాదినట్టుగా బాదాడు పసివాడిని. నిజానికి సుధాకరుడు అంత అల్లరివాడు కాదు" అన్నాడు రామశాస్త్రి.

"పాపం! ఆ సుధాకర్‌ని చూస్తే కడుపు తరుక్కుపోతోంది. వాడి మొహం యెర్రగా పండుటమాటాలా కందిపోయింది- అయినా నాకు తెలియక అడుగుతాను- విద్యార్థులు పిల్లికూతలు, గాడిద గాండింపులు యెందుకు అభినయిస్తారు? అయ్యవారలంగారికి పాఠాలు చెప్పే బోధనా పద్ధతి తెలుస్తే" అన్నాడు సుందరం అంతా విరగబడి నవ్వారు-

పైన్సు మాస్టారు మూర్తి సుధాకర్‌కి మొహంకడిగి, కాఫీ యిప్పించి, స్కూలు జవాన్ని వెంటనిచ్చి ఇంటికి పంపించాడు- పత్రికా విలేఖరి సంపాదకుడికి వార్తలు అందించినట్టుగా శర్మ అవధానికి అన్ని విషయాలు సవిస్తరంగా విన్నవించుకొన్నాడు. అవధాని అన్ని విషయాలు గ్రహించినన్న చిరునవ్వునవ్వాడు- అవధాని సౌమ్యదితనం శర్మకి ఆశ్చర్యంగా కనిపించింది- "శర్మా మీరెవరూ ప్రకాశరావుని యేమీ అనవద్దు- మనం సౌమ్యదిగా ఉండటం మనకే భవిష్యత్తులో మంచి కలుగుతుంది" అవధాని మాటలలోని రహస్యం శర్మ గ్రహించాడు. "పారపాటున ఆ దెబ్బ ప్రమాద స్థలంలో తగిలివుంటే?" "అలా జరిగివుంటే ఆట యింకా రక్తికట్టేది" అన్నాడు అవధాని సిగరెట్టు పొగ మెల్లిమెల్లిగా వదుల్తూ. అంతకు ముందు దాకా హెడ్ మాస్టారు గది ముందు వేచిఉన్న ప్రకాశరావు, శర్మ వెలువలికి రాగానే తెలవంచుకొని లోపలికి ప్రవేశించాడు.

"రండి ప్రకాశరావుగారు నిలుచున్నారేం? కూర్చోండి అన్నాడు" అవధాని. ప్రకాశరావు కూర్చోలేదు.

"నేను పొరబాటున సుధాకర్‌ని కొట్టాను క్షమించండి" అన్నాడు గద్గద స్వరంతో.

"క్షమించటానికి యిందులో యేముంది? వాడు అల్లరి చేశాడు మీరు దండించారు. అంతేగా మీరు కావాలని దండించలేదుగా"అన్నాడు అవధాని.

ఏమీ మాట్లాడలేక "మీ సహృదయానికి నేను కృతజ్ఞుడ్ని."

"ఎంతమాట- యింత చిన్న విషయానికి మీరు విచారించకండి. జరిగిందేదో జరిగిపోయింది. ఇకముందు జాగ్రత్తగా వుంటేచాలు" అన్నాడు అవధాని ప్రకాశరావు కళాహీనమైన మోహాన్ని పరీక్షిస్తూ.

అవధానికి అంజలి ఘటియించి నిష్క్రమించాడు ప్రకాశరావు. ప్రకాశరావు అమాయకతకి ఒక్క చిరునవ్వునవ్వాడు అవధాని.

(ఇంకా ఉన్నది)

చిన్నకథ:-

తీరినబాంధవ్యాలు

రైల్వే పోర్టర్ బెల్ కొట్టాడు. గార్డు విజిల్ ఊది ఆకుపచ్చదీపం చూపించాడు. రైలుపెట్టె గుమ్మం దగ్గర నిల్చున్న రవిని విష్ చేస్తూ అతని మిత్రబృందము వీడ్కోలు చెప్పారు. రైలు బిగ్గరగా కూతకూసి బయలు దేరింది. నెమ్మదిగా ప్లాట్‌ఫారందాటి క్రమక్రమంగా హెచ్చిన వేగంతో కారుచీకట్లను చీల్చుకుంటో గమ్యస్థానం వైపు పరిగెత్త సాగింది. రవి గుమ్మం దగ్గరనుండి బెర్తుదగ్గరకువచ్చి కూర్చొని కిటికీలోంచి బయటకుచూస్తూ ఆలోచించసాగాడు అతని హృదయం ఒక వైపు ఏదో తెలియని ఆవేదనతో ను, మరియొక వైపు ఆనందంతో ను నిండి ఉంది. సుదీర్ఘమయిన ఆయిదు సంవత్సరాలు అజ్ఞాతంగా గడిపాడు. తల్లికి తన క్షేమం గురించి ఎటువంటి సమాచారము అందచేయలేదు నిరాశ అనే గదిలో అమెను బంధించాడు- ఇప్పుడు తనని చూడగానే ఎంతో సంతోషిస్తుందో-అతని కళ్లు ఆనందంతో మెరిసాయి- అతని హృదయం సంతోషంతో నిండింది- అమ్మనిజంగా అమ్మలాంటిఅమ్మ- వెయ్యిజన్మలెత్తినా అటువంటి తల్లిని పొందగలడా? అతని కళ్లు చెమ్మగిల్లినాయి- మాతృవియోగము అతనిలో ప్రేమను అభివృద్ధి చేస్తోంది-

"అమ్మ అమ్మ-" అని మనస్సులో గొనుక్కున్నాడు. బాధగాకిటికీలోంచి బయటకు చూశాడు. క్షణ క్షణానికి దూరమైపోతున్న చెట్లు కొండలు సన్నటి నక్షత్రాల వెలుగులో కనబడసాగాయి. ఏదో తెలియని బాధ అతని హృదయములో నుడిగా లిలాగా లేశి అతని మస్తిష్కాన్ని నింపుతోంది ఆది తెర తెరలుగా వ్యాపించి అతనిని పిచ్చివాడ్ని చేస్తోంది.

మనస్సు క్రమ క్రమంగా గతంలోనికి పోతోంది. తల్లి దూరమైపోయిన తరువాత తల్లి విలువ తెలుసుకున్నాడు. పశ్చాత్తాపంతో దగ్ధమైపోసాగాడు. అంతర్గతంగా బయలు దేరిన బాధలు బహిర్గతం కాసాగింది.

అతని ఆలోచనలు భూతకాలంలోనికి పోయినాయి.

... ...

రవిని భూమిమీద వదలిపెట్టి కన్నుమూసింది కాంతమ్మ. రంగయ్యకు లేని చెడు వ్యసనాలులేవు పళ్ళుపంచి పని చేయవలసిన అవసరం అతనికిలేదు తగలబెట్టినా తరగని ఆస్తి అతనిది భార్య ప్రసవించి మరణించే వేళకు రంగయ్య ప్రక్క టేకీలో తప్పతాగి పేకాడుతున్నాడు...చివరకు అటలో ఓడిపోయి అర్ధరాత్రి తప్పటడుగులు వేస్తో ఇంటికి రాసాగాడు.

ఇంటి దగ్గరకు వచ్చేసరికి "శేర్... శేర్..."మని సన్నటి ఏడ్పు అతనికి వినబడింది. అది పసిగుడ్డు ఆర్తనాదంలాగా ఉంది. గుమ్మం దగ్గరకు వచ్చాడు. దూరంగా చెట్టుకింద ఎవరో మాట్లాడుకోవడం వినబడింది అస్పష్టంగా వాళ్ళ రూపాలు కనబడ్డాయి. వాళ్ళదగ్గరకు నడిచాడు.

అప్పటివరకు ప్రశాంతముగా ఉన్న ప్రకృతివిజృంభించింది. గట్టిగా ఉరుము ఉరిమింది. భారంగా ఆడుగులు ముందుకు వేయసాగాడు. పెద్ద మెరుపు మెరిసింది. ఆ వెలుగులో చెట్టుకింద ఉన్న స్త్రీ, పురుషుడు రంగయ్యను చూశారు. దగ్గరకు వచ్చారు. మంత్రసాని మంగమ్మ చెప్పింది..... కాంతమ్మ ప్రసవించి, మరణించి పదిహేను రోజులయిందని..... ఎవరూ బంధువులు రాకపోవడంవల్ల కాపేదహనం చేశామని....."

జవాబు రాలేదు రంగయ్య నోటి నుండి "మీరు అభ్యంతరం లేకపోతే వివాహం చేసుకొంటాను" అన్నాడు భయపడుతూ

సీతమ్మ అంగీకారం తెల్పింది-

+ + +

"సీతా తల్లివైనా తండ్రివైనా నీవే-ఆస్తిఅంతా నీదేనా ప్రజాలను. నాకు తెలుసు నీవు చాల మంచి దానివి. నేనిలా ఏక్సిడెంట్‌వల్ల చనిపోతానని తెలిస్తే నిన్ను చేరతీసే వాడినికాను సీత- ఈ బంధాన్ని బిగించేవాడినికాదు- రవి బాబును ఏ విధంగా చూసుకుంటవో అంతా నీదే భారం" అయన ఆగాడు సీతమ్మ కళ్ళలో నీళ్లు తిరిగాయి.

"అయిదు సంవత్సరాలనుండి స్వంతబిడ్డ కన్నా మిన్నగా పెంచావు- ఇకముందు ఏలా చూసుకుంటావో- మన రవి పెద్ద పదవులు చదివి పెద్ద ఉద్యోగం చెయ్యాలి- నాలాగ ఒక తప్పుతాగుడు మనిషిగా అంతరించకూడదు-ఏ విధంగా వాడిని అభివృద్ధిలోనికి తెస్తావో-అంతా నీదేభారం నేను పోతున్నాను-" అయన ఆగాడు సీత కళ్లలోకి చూశాడు-

"పట్టుమని పాతికేళ్ళినా లేకుండా నీకు" "ఆపండి ఆపండి" ఆయనవోరు మూసింది సీతమ్మ-

"నీవు పెళ్ళి" తరువాత మాటరావడంలేదు. ప్రేమ, ఆనుమానము, ఆశ్రిమానము, బాధ మొదలయిన పదాలు ఆడ్డువస్తున్నాయి- అంతే ఆగిపోయాడు.

ఘోల్లుమని ఏడ్చారు సీతమ్మ, రవి.

+ + +

తెల్లనిచీర కట్టుకొని, గాజులులేని మొండిచేతులతో అద్దంముందర నిల్చొని కళ్ళు తుడుచుకుంటోంది సీతమ్మ-

"ఏయమ్మో-అందం చూసుకోవడానికి అద్ద కావలసి వచ్చింది" అంది అప్పుడెప్పుట్టుపెట్టుకోవడానికి వచ్చిన దూరపు బంధువు వరుసకు అడబిడ్డ-

"అవును ఆ అందాన్నే వలకబోసి నల్లోపేసుకొని ఆస్తి వార్రాయించుకుంది-" అంది కసిగా కాంతమ్మకల్లి- రవి అమ్మమ్మ-

ఆ మాటలు వినలేకపోయింది సీతమ్మ- అంతే ఆ మర్నాడు రవి ఆస్తి అంతకు బ్రష్టిగా రవి అమ్మమ్మను నియమించి పత్రాలు వార్రాయించి వార్ళకిచ్చింది- వాళ్ళు రవిని తీసుకొని వెళ్ళిపోయారు- అడబిడు సంవత్సరాలు నిండని రవిలో చెడు ఊహలు పుట్టించి, సీతమ్మకు కాకుండా అక్కడ నుండి బలవంతగా తీసుకొనిపోయారు-

+ + +

(ఇంకావుంది)

శ్రీ మారెళ్ళ హనుమంతరావు

మంత్రసాని మాటలు వినబడడం లేదు. నుత్తితో ఎవరో మాట్లాడుతుంది రంగయ్యకు అవును ఎవరు వస్తారు తన ఇంటికి? తాగి తందనాలు ఆడుతో ఇరవైరోజుల కొకసారి ఇంటి ముఖంచూసే తనలాంటి వాళ్ళింటికి ఎవరు వస్తారు. బాధతో కృంగిపోయాడు అతని నయనాలు అశ్రుసిక్తాలయినాయి. చైతన్య రాహిత్యుడయాడు ఒక్క క్షణకాలం.

మంత్రసాని శెలవుపుచ్చుకొని వెళ్ళిపోయింది భర్తతో-

ఆ కాళ రాత్రిలో పసిగుడ్డును రంగయ్యకు అప్పగించి రంగయ్య ప్రతిమాలిన ఉండకుండా పనులు న్నాయని నిద్రయాణా వెళ్ళిపోయింది.

ప్రకృతి ఎదురుదెబ్బ తీసింది. విధి రంగయ్య జీవితంతో పరిహాసాలాడింది. రక్తపు ముద్దకేసి చూస్తో ఏమి చెయ్యాలో పాలుపోక శూన్యంలోనికి పిచ్చివాడిలాగా చూస్తో నిల్చున్నాడు. పిల్లవాడి ఏడ్పు హెచ్చింది చమురులేని దీపం తగ్గిపోసాగింది-

దూరంగా కుక్కలు మొరుగుతున్నాయి- భోరుమని గాలివాన క్షణ క్షణానికి సిడుగులు, ఉరుములు-

ఆంతిలో ఆ గాలివానలో తడుసుకుంటో ఒక యువతి గదిలోపలికి వచ్చింది- గాలి ఉధృతం హెచ్చింది- తలుపులు టక టక కొట్టుకోసాగాయి- రంగయ్య ఆమెకేసి చూశాడు- ఆ చూపులో ప్రేమ తొణికిసలాడింది- ఆమె తడిసిపోయిన చీరెతో వణికిపోతే గుమ్మంద్గగెర నిల్చింది- బెదురుతో అతనికేసి చూసింది-

ఆమె దగ్గరకువచ్చి "మీకు అభ్యంతరం లేకపోతేనా తలుపులు మూస్తానువాన లోపలికి వస్తోంది" అన్నాడు మర్యాదగా రంగయ్య-

"క్షమించండి మీకు శ్రమకల్గించాను వాన తగ్గగానే వెళ్ళిపోతాను" అందామె తలుపు వెయ్యడానికి అవకాశం కల్పిస్తో-

"ఎందుకులా తడిబట్టలతో వణికిపోతో నిల్చుంటారు- లోపల గదిలో చీరలున్నాయి కట్టుకోవచ్చు" అన్నాడు సభ్యతగా, తలుపులేస్తో. ఆమె సంశయిస్తూనే లోపలి గదిలోనికి వెళ్ళింది.

రంగయ్య లాంతరులో కిరసనాయిల్ పోసి వత్తి పెద్దదిచేశాడు-

ఆమె చీరకట్టుకు వచ్చింది- ఆ సన్నటి వెలుగులో కూడ మెరిసిపోతోంది-

అప్పుడే విచ్చిన మల్లెమొగ్గలా ఉంది. ఆమె ముఖంలో ఏదో తెలియని భయం ద్యోతకమవుతోంది-

రంగయ్య ఆమెకేసి చూస్తున్నాడు-

ఆమెకూడరంగయ్యకేసి చూసింది- జ్యాకులత స్ఫురింపచేసే ముఖంతో దీనంగా పసిగుడ్డుకేసి చూస్తున్నాడు-

రంగయ్య పిల్లవాడు ఉండి ఉండి ఏడుస్తున్నాడు-

"క్షమించండి పిల్లల్ని ఎలా సమదాయించాలో తెలియదు" అంటో మంచానికి దూరంగా ఉన్న కిటికి దగ్గరకు పోయాడు రంగయ్య-

ఆమె ఆ పసికందుని హృదయానికి హత్తుకుంది- తరువాత చెప్పింది తన విషాద కథనం-

"నేను ఒక కులవాని ఇంటిలో పుట్టాను- మా అమ్మ చిన్నప్పుడే చనిపోయింది- తల్లి ప్రేమకు నోచుకోలేకపోయాను" పట్టుమని పది సంవత్సరాలయినా నిండకముందే మా తండ్రి మరొక పెళ్ళి చేసుకొన్నాడు- మా మేనమామ పెంచకములో పెరిగాను- కాని నన్ను ఆయన ఒక ముసలివాడికిచ్చి పెళ్ళిచేసి ఆస్తి స్వాధీనం చేసుకోవాలని చూశాడు- ఈ పెళ్ళికి నేను ఒప్పుకోలేదు- స్వార్థపరుడైన మామయ్యబారినుండి తప్పించుకొని వచ్చాను" ఆమె ఆగింది- ఆమె పెదవులు వణికాయి- ఆమె కళ్లల్లో నీళ్ళు తిరిగాయి-

జాన తగ్గిపోయింది. గాలిమాత్రం వీస్తోంది-

పాశ్చాత్తాపంతో దగ్ధమవుతున్న హృదయంతో, గద్గద కంఠంతో తాను చేసినతప్పులు వివరించాడు రంగయ్య- తానిక ఎటువంటి చెడు వ్యసనాల జోలికి పోనని ఒట్టుపెట్టుకున్నాడు- బాబును చూసుకుంటో ఇక్కడే ఉండిపొమ్మని కోరాడు-

తాని సంఘం ఏమంటుంది-అని అడిగింది ఆమె-

జవాబు రాలేదు రంగయ్య నోటి నుండి "మీరు అభ్యంతరం లేకపోతే వివాహం చేసుకొంటాను" అన్నాడు భయపడుతో

సీతమ్మ అంగీకారం తెల్పింది-

+ + +

"సీతా తల్లివైనా తండ్రివైనా నీవే-ఆస్తిఅంతా నీదేనా ప్రజాలను. నాకు తెలుసు నీవు చాల మంచి దానివి. నేనిలా ఏక్సిడెంట్‌వల్ల చనిపోతానని తెలిస్తే నిన్ను చేరతీసే వాడినికాను సీత- ఈ బంధాన్ని బిగించేవాడినికాదు- రవి బాబును ఏ విధంగా చూసుకుంటవో అంతా నీదే భారం" అయన ఆగాడు సీతమ్మ

(8 వ పేజీ తరువాయి)

వల్ల మోసము, 3 బంధుదర్శనము, ధన వ్యవహారములో ఆలోచన, 8 బంధుదర్శనము, వర్తకజన స్నేహము, ఇష్టమిత్రగోష్ఠి, ఉల్లాసము.

కన్య:

ఉత్తర 2, 3, 4 పాదములు, హస్త, చిత్త 1, 2 పాదములు.

ఈ వారము వ్యాకులత్వముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము, కాని దరిద్రదశ, పీడ, కార్య విఘ్నములు, క్లేశము, అవమానము, దుఃఖము, భీతి సంప్రాప్తమవుతవి. 4,5 తేదీలు మంచివి హస్త-ఈప్సిత కార్య విఘ్నము, 4 ఇష్టమిత్రగోష్ఠి, అన్య సహాయాపేక్ష, 8 బంధుదర్శనము, క్రయ విక్రయ నైపుణ్యము, 9 ఇష్టమిత్రగోష్ఠి, ప్రియ వస్త్రధారణ, చిత్త - యత్నీకృత కార్యాలస్యము, 4 బంధుదర్శనము, ధన విషయమై ప్రయత్నము, 9 బంధుదర్శనము. అన్యస్థల నివాసము ఇష్టమిత్రగోష్ఠి, స్వేచ్ఛా విహారము.

తుల:

చిత్త 3, 4 పాదములు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదములు.

ఈవారము వ్యయముతో ప్రారంభమై ప్రమోదముతో అంతమవుతుంది. సంతోష ప్రదమైన కాలము, సంపద అవిచ్ఛిన్నముగా ఉంటుంది. స్త్రీ లాభము, ఒనగూడుతుంది. కాని ఇనుమడించిన అనారోగ్యము, హాని, కలహము, విరోధము సంప్రాప్తమవుతవి. 6,7 తేదీలు మంచివి. స్వాతి-క్రయ విక్రయమూలక ధన లాభము 5 ఇష్టమిత్రగోష్ఠి, శయ్యాభోగము, 9 బంధుదర్శనము, మానసోల్లాసము. విశాఖ-నూతనవ్యాపారప్రయత్నము. 5 బంధుదర్శనము, అప్రియ వార్తా శ్రవణము.

వృశ్చికం:

విశాఖ 4 వ పాదము, అనూరాధ, జ్యేష్ఠ.

ఈవారము లాభముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము, లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. సంపద ఎడతెగకుండా ఉంటుంది. కాని అనారోగ్యము, వ్యసనము, విడువని వ్యయము, భీతి, సంతాపము సంప్రాప్తమవుతవి. 3, 8, 9 తేదీలు మంచివి. అనూరాధ-ఆకస్మిక రాజ సన్మానము, 6 ఇష్టమిత్రగోష్ఠి, మనో వైకల్యము. జ్యేష్ఠ-మిత్రజన సహాయము, 6 బంధుదర్శనము, చంచల మనస్సు.

ధనుస్సు:

మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదము.

ఈ వారము ధనప్రాప్తితో ప్రారంభమై వ్యాకులత్వముతో అంతమవుతుంది. శత్రువులు నశించి

హైదరాబాద్ ఇంజనీరింగ్ ఇన్‌స్టిట్యూట్

న్యూసైన్స్ కాలేజీ ఆవరణలో

నారాయణగూడ, హైదరాబాద్ (ఆం. ప్ర.)

పై ఇన్‌స్టిట్యూట్ 16-6-1962 నుండి తెరువబడును. స్టూడెంట్ షిప్ మరియు ఎ. ఎమ్. ఐ. ఇ పార్టు ఎ తరగతులకు తెరువబడిన రోజు నుండి 25 న. పై. చెల్లించి ఇన్‌స్టిట్యూట్ కార్యాలయంలో లభించే నిర్ణీత దరఖాస్తుల పూర్తి చేసి 30-6-62 లోపు అందజేయవలెను.

ప్రవేశమునకు విద్యాయోగ్యతలు పాఠ్యగ్రంథములు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా, రెగ్యులేషన్స్ నిబంధనల ప్రకారం ఖాయపరుచబడును.

ఇతర వివరములను ఇన్‌స్టిట్యూట్ కార్యాలయమునుండి పొంద వచ్చును.

డైరెక్టర్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సాంకేతిక విద్యాశాఖ

హైదరాబాద్ సైఫాబాద్‌లోని ప్రభుత్వ హోమ్ సైన్స్ కళాశాలలో మూడు సంవత్సరాల హోమ్ సైన్స్ డిగ్రీ (బి. యస్. సి.) కోర్సులోని ప్రథమ సంవత్సరంలో ప్రవేశములు.

1. హైదరాబాద్ సైఫాబాద్‌లోగల ప్రభుత్వ హోం సైన్స్ కళాశాలలో మూడు సంవత్సరాల హోంసైన్స్ బి. యస్. సి. డిగ్రీ కోర్సులో ప్రథమ సంవత్సరంలో చేరదానికై స్త్రీ అభ్యర్థినులనుండి నిర్ణీత పారములలో దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తులు కళాశాల ప్రిన్సిపాల్‌కు 25-6-1962 తేదిన గాని అంతకు ముందుగాని చేరేట్లు పంపాలి

"ప్రిన్సిపాల్, ప్రభుత్వ హోమ్ సైన్స్ కళాశాల, సైఫాబాద్ హైదరాబాద్." కార్యాలయంలో 0.25 న. పైలను చెల్లించిగాని, అన్ని తపాలా బిళ్ళలను పంపిగాని నిర్ణీత దరఖాస్తు ఫారాలను పొందవచ్చు.

2. విద్యార్హతలు:- గుర్తింపబడిన విశ్వవిద్యాలయంలో సైన్సు సబ్జెక్టులలో వి. యు. సి. పరీక్షలో అభ్యర్థినులుత్తీర్ణులై వుండాలి. లేదా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దానికి సమానంగా గుర్తించిన మరొక పరీక్షలో సైన్సు ఉత్తీర్ణులై వుండాలి.

3. ఇప్పుడున్న 30 సీట్లలో 10 సీట్లు ఆంధ్ర ప్రాంతానికి చెందిన అభ్యర్థినులచే పూర్తి చేయబడతాయి తెలంగాణా ప్రాంతానికి చెందిన అభ్యర్థినులకు మిగతా 20 సీట్లు మాత్రమే వుంటాయి

4. సరిగా పూర్తి చేసిన దరఖాస్తులతోపాటు యీ క్రింది పత్రాలను జతచేసి పంపాలి.

(1) లోగడ ప్రాప్తమైన పరీక్షా ధృవపత్రము.
(2) పై పరీక్షలో అభ్యర్థినికి వచ్చిన మార్కుల జాబితా ధృవపత్రము.
(3) ప్రవేశానికి రిజిస్ట్రేషన్ ఫీజుగా రూ. 6 లను ప్రభుత్వ ట్రెజరీ లేక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేక దాని శాఖలలో గాని లేక స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ లేక దాని శాఖలలో గాని "XXII ఎడ్యుకేషన్--డి స్పెషల్ టెక్నికల్ స్కూల్, ప్రభుత్వ హోం సైన్సు కళాశాలలో ప్రవేశానికి రిజిస్ట్రేషన్ ఫీజు," అనే పద్దు క్రింద చెల్లించాలి.
(4) స్వంత చిరునామాగల కవరు
(5) తాసీల్దారుకు తక్కువ కాని రెవిన్యూ అధికారివద్దనుంచి పొందిన నివాసస్థల పత్రము.
(6) అభ్యర్థులు వెలువరిచిన తరగతులు, షెడ్యూలు జాతులు, షెడ్యూలు కులాలకు చెందిన పక్షంలో కమ్యూనిటీ సర్టిఫికెట్.
(7) జన్మతేది ధృవపత్రం.

5. కళాశాలకు హాస్టల్ వసతి వుంది. హాస్టల్‌లో చేరగోరే అభ్యర్థినులు ప్రత్యేకంగా దరఖాస్తులు పెట్టుకోవాలి. 0-25 న. పైలను చెల్లించిగాని, అన్ని తపాలా బిళ్ళలను పంపిగాని ఆ నిర్ణీత దరఖాస్తు ఫారాలను పొందవచ్చు. హాస్టల్ లో ప్రవేశానికి అనుమతింపబడిన వారు రూ. 50 లు డిపాజిట్ చెల్లించాలి. ఇంతేగాక వారు గడి అద్దెక్రింద నెలకు రు 8లు నుంచి రూ 8-50 న. పైల వరకు చెల్లించవలసి వుంటుంది. శాకాహార, మాంసాహార భోజనవసతికయ్యే ఖర్చు విభజన పద్ధతిపై వుంటుంది.

6. ఈ ప్రవేశాల నిర్ణయాల విషయంలో అభ్యర్థినులు ఏ విధమైన అధికార సంబంధమైన పలుకుబడిని తెచ్చినా వారి దరఖాస్తులు తృణీకరింపబడగలవు.

7. అవసరమైతే కళాశాల ఫీజులు మొదలైన వాటి వివరాలను ప్రిన్సిపాల్, ప్రభుత్వం హోంసైన్స్ కళాశాల, సైఫాబాదు, హైదరాబాద్ నుంచి పొందవచ్చు.

హైదర్‌గూడ, హైదరాబాద్ — సాంకేతిక విద్యాశాఖ డైరెక్టర్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ప్రకటన

ఉస్మానియా మెడికల్ కాలేజి అండ్ గాంధి మెడికల్ కాలేజీలలో ప్రవేశములు, హైదరాబాద్ - దక్కన్.

1962-63 సంవత్సరమునకు

1962 జూలైనుండి ప్రారంభించబడుచున్న ఇంటిగ్రేటెడ్ ఎమ్. బి. బి. ఎస్. కోర్సుకు హైదరాబాద్ ఉస్మానియా మెడికల్ కాలేజీ మరియు గాంధి మెడికల్ కాలేజీలలో ప్రవేశమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

"తెలంగాణ ప్రాంతములో మెడికల్ కాలేజీలలో ప్రవేశమునకు అభ్యర్థుల ఎన్నిక నిబంధనలు" మరియు దరఖాస్తు ఫారమును" పై మెడికల్ కాలేజీ కార్యాలయములలో నగదు లేక మనియార్డరుద్వారా రు. 1/- (ఒక రూపాయి) చెల్లించి పొందవచ్చును.

5-6-1962 నుండి 5-7-1962 వరకు "దరఖాస్తు ఫారములకు రిక్విజిషనులను ప్రిన్సిపాల్ ఉస్మానియా మెడికల్ కాలేజీ మరియు గాంధి మెడికల్ కాలేజీ హైదరాబాద్‌లకు అందజేయవచ్చును.

దరఖాస్తు ఫారములకొరకు పంపే రిక్విజిషను-పెంట స్టాంపులు, పోస్టల్ ఆర్డర్లు పరిశీలించబడవు.

విద్యా యోగ్యతలు, వయస్సు గురించిన వివరములు నిబంధనలనుండి పొందవచ్చును.

పూర్తి చేసిన దరఖాస్తుఫారములను దిగువ అడ్రసువారికి పంపించవలెను. పూర్తి చేసిన దరఖాస్తు ఫారములు మరియు కోరబడిన అన్ని సర్టిఫికెట్లతో అందుట - తేది 5-6-1962.

అప్జల్ గంజ్, హైదరాబాద్-దక్కన్, తేది: 31-5-1962 — (ఐ. చలపతి నాయుడు) ప్రిన్సిపాల్ ఉస్మానియా మెడికల్ కాలేజి.

నేటి రాత్రి — నేటి రాత్రి

వీనస్ పిక్చర్స్:

పెళ్ళి కానుక (తెలుగు)

తా: నాగేశ్వరరావు, బి. సరోజాదేవి, రేలంగి, కృష్ణకుమారి.

దర్శకత్వం:- శ్రీధర్.

దీపక్ మహల్ - హైదరాబాద్.

ఆటలు: 2-30, 6-00, 9-30.

—నవయుగ విడుదల.

షోంబే నమ్మదగిన వ్యక్తిగా లేడు

లోకసభలో శ్రీ నెహ్రూ ప్రస్తావన

న్యూఢిల్లీ జూన్ 2.

కాంగోలో అవసరానికి మించి ఒక్కదినం కూడా మన దళాల్ని ఉంచబోమనీ పనిపూర్తయినదిలేదీ తేల్చవలసిందని ఐక్యరాజ్య సమితి అనీ నిన్న లోకసభలో ప్రధాని శ్రీ నెహ్రూ అన్నారు.

షోంబే-అదౌలా చర్చల్లో కొద్దిపాటి అభిప్రాయభేదాలు కనిపిస్తున్నప్పటికీ అవి పరిష్కారంలోనైనా భగ్నం కావచ్చునని అసలు షోంబే నమ్మదగిన వ్యక్తి కాదని శ్రీ నెహ్రూ యీ సందర్భంగా ప్రస్తావించారు. గిబెంగా ప్రమాదములో ఉన్నాడన్న వార్త తమకందలేదని శ్రీ నెహ్రూ మరో ప్రశ్నకు జవాబుగా అన్నారు.

పాకిస్తాన్, చైనాలతో ఏర్పడిన సరిహద్దువివాదాల దృష్ట్యా ప్రభుత్వం కాంగోలోని తన దళాల్ని వాపసుపిలిపించడం సబబు కాదాని శ్రీ హేంబారువా ప్రశ్నించగా శ్రీ నెహ్రూ పైవిధానాలిచ్చారు.

అంతకు మునుపు మరో ప్రశ్నకు జవాబిస్తూ డిప్యూటీమంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ కాంగోలో షోంబే-అదౌలాల చర్చలు ఫలించనిదే పరిస్థితి కాగుపడినట్లు భావించే వీలుండదన్నారు.

దక్షిణ కొరియాలో తిరుగుబాటునకు విఫల ప్రయత్నం

41 మందిని అరెస్టు చేశారట

సియోల్, జూన్ 2

దక్షిణ కొరియా సైనిక ప్రభుత్వంపై తిరుగుబాటునకు ప్రయత్నించిన 41 మందినిఅరెస్టు చేశారనినిన్న ఒక అధికార ప్రకటన వెల్వడింది.

దక్షిణ కొరియా స్వాతంత్ర్యదినోత్సవం ఆగస్టు 15 కు జరగాల్సిఉంది ఆనాటికి సివిలియన్ ప్రభుత్వము ఏర్పాటుచేసే ఉద్దేశంతో ప్రస్తుతసైనిక ప్రభుత్వంమీద జూన్ 18 నాడు విప్లవము జరుపడానికి పన్నాగం పన్నబడిందనీ అవిషయం తెలిసి కారకులైన 41 మందిని అరెస్టుచేశారనీ తెలుపబడుతున్నది. ఈ విప్లవంలో 1500 సైనికుల్ని సమీకరించదలిచారట

పంజాబ్‌లో మిడుతల దండ్లు

5 లక్షల విలువ గల ప్రత్తిపంట నష్టం

లూధియానా, జూన్ 2

పంజాబులోని ఆరు రాష్ట్రాల్లో మిడుతల దండ్లవల్ల 3691 ఎకరాల్లోని పంటలు నాశనమయ్యాయి ముఖ్యముగా 5 లక్షల విలువగల ప్రత్తిపంట చెడిపోయింది.

పాకిస్తాన్‌మీదుగా యీ మిడుతల దండ్లు పంజాబ్‌లోకి గత మంగళవారంనాడు ప్రవేశించాయి రెండు దండ్లు పంజాబ్ నుండి హిమాచల ప్రదేశ్‌లోకి మరోదండు రాజస్థాన్‌లోకి చాటాయని తెలుస్తున్నది.

టర్కీ ప్రధాని ఇస్మత్ ఇనోనూ రాజీనామా

అంకారా, జూన్ 2

టర్కీలో ఏర్పడిన మిశ్రమ ప్రభుత్వానికి ఆరుమాసాలుగా నాయకత్వం వహించిన ప్రధాని ఇస్మత్ ఇనోనూ గతరాత్రి రాజీనామా చేశాడు, గత సెప్టెంబర్‌లో ఉరితీయబడిన మాజీ ప్రధాని అదనాన్ మెందెర్స్ వర్గానికి చెంది ఖయిదు శిక్ష అనుభవిస్తున్న అధికారుల భవిష్యత్తుకు సంబంధించిన వ్యవహారంపై ఏర్పడిన క్లిష్టపరిస్థితుల పర్యవసానంగా ఇస్మత్ ఇనోనూ రాజీనామా చేశాడు.

టర్కీ అధ్యక్షుడు కెమాల్ గర్సెల్ రాజీనామాను ఆమోదిస్తూ నూతన ప్రభుత్వం ఏర్పాటయ్యేవరకూ అధికారంలో ఉండాల్సిందిగా కోరాడు మళ్ళీ ఇనోనూనే కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిందిగా అధ్యక్షుడు కోరే అవకాశాలున్నాయట

మిశ్రమ మంత్రివర్గంలోని జస్టిస్ పార్టీవారు ఖయిదులో అనుభవిస్తున్న మాజీ ప్రభుత్వాధికారులను క్షమించాలని వాదిస్తుండగా ఇస్మత్ ఇనోనూకు చెందిన రిపబ్లికన్ పార్టీ అంగీకరించడము లేదు.

డిసెంబరులో టాంగనీకా రిపబ్లిక్ అవతరణ

దారెస్సలాం, జూన్ 2

వచ్చే డిసెంబర్ 9వ తేదీన స్వాతంత్ర్యానంతరం సరిగా ఏడాదికి-టాంగనీకా కామన్వెల్తులోనే రిపబ్లికుగా రూపొందనున్నట్లు ప్రధాని రషీద్ కనావా ప్రకటించాడు. వచ్చే అక్టోబరులో టాంగనీకా అధ్యక్షుని ఎన్నిక జరుగుతుంది.



హైదరాబాదు-ఎ

4 5.4 మీ (740 కిలోసై)

జూన్ 4 సోమవారం

ఉ: 6-30 సుప్రభాత్, 6-35 భక్తిరంజని, అన్నమాచార్య సంకీర్తనలు 3-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, (విజయవాడ నుండి రిలే) 7-30 వి హెచ్. కిమ్‌శంకరరావు: ఖయాల్ విభాస్, 7-45 గులాం మహమ్మద్ ఖాన్: సారంగి పర్ గుజారితో డి, 8-00 ఆం.వా. 8-15 హిం.వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ: రాగ బహార్, 8-45 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము. (విజయవాడ నుండి రిలే) 1-00 తె నటరాజన్, 1-30 విశ్వవిద్యాలయాలకు రవీంద్ర సంగీతము, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బి పరె 2-10 ఉ-వా. 2-30 హైదరాబాద్ బి పరె, 2 30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక వార్తలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కదంబకార్యక్రమము. (హిందీ) 7-00 తె-వా, 7-15 ఉర్దూలో కార్యక్రమం సోంగ్ - ఓ - సాజ్: తె. ఎమ్. బేగ్, 7-30 జయలక్ష్మి సంతానం, వేణు శ్రీరామ శర్మ: వయొలిన్ అటూరి వెంకటేశ్వరరావు: మృదంగం, 8-15 ఢిల్లీనుండి రిలే. 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 అహ్మద్ ఖాన్ తిరకావా: తబ్లా 9.45 రసమయి సాహిత్యకార్యక్రమము. (విజయవాడ నుండి రిలే). 10-00 విజయవాడ పరె, 10-30 వాతావరణ సూచన ప్రసారసమాప్తి

హైదరాబాదు-బి

30.12 మీ (4990 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాదు ఎవరె, 7-45 ప్రసార సమాప్తి.

ప్రసారము 1 (తరువాయి)

49 02మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాదు ఎవరె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ: 12-30 హైదరాబాదు ఎవరె, 2-00 తె. నటరాజన్, 2-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

30.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాదు ఎ పరె 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం. 7-30 హైదరాబాద్ ఎ పరె, 9-15 లలిత్ సంగీత్: ఎమ్. చిత్తరంజన్ 9.30 హైదరాబాద్ ఎ పరె, 10-30 వాతావరణసూచన. ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 సుభోదయం, 6-35 భక్తిరంజని: 6-55 ప్రసార విశేషాలు. 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 హైదరాబాద్ పరె 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము, చారిత్రక దృష్టిలో ఐక్యభారతము. చక్రవర్తుల యుగము, ఫిల్మ్ సంగీతము, గ్రామిక విశేషాలు 1-00 ఎస్. కృష్ణస్వామి: గోటువాద్యం 1.30 విశ్వవిద్యాలయాలకు 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, ఫిల్మ్‌గీతం గ్రామకచేరీ విజ్ఞానతరంగాలు. ఆరోగ్య సూచనలు. దొంగలుజాగ్రత్త: వేరుశెనగ తెగుళ్ళ నివారణ. ప్రకటనలు. ధరలు. వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, ఫిల్మ్‌గీతము విశేషాలేమిటి? చేయంగల విన్నపాలు 7-30 సంగీత కచేరీ 8-55 పార్లమెంటులో నేడు, 9-00 ఆం-వా, 9-15 ఆంగ్ల ప్రసంగం 9-30 తాళవాద్య కచేరీ సమర్పణ. చింతామణి బైవ్ 9-45 రసమయి సాహిత్య కార్యక్రమము, తిక్కన పాత్రరచనాశిల్పం ప్రసంగము 10-00 భక్తిరంజని: 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

యు.ఎ.ఆర్. కు అమెరికా అప్పు

కైరో, జూన్ 2

ఐక్య అరబ్ రిపబ్లికు అర్థికాభివృద్ధి కార్యక్రమానికై వినియోగించుటకు డానికి 20 మిలియన్ డాలర్ల అప్పును యునైటెడ్ స్టేట్స్ ఇస్తున్నది ఈ సందర్భంగా ఒప్పందంపై ఉభయ దేశాల ప్రతినిధుల సంతకాలు జరిగాయి. 7 సంవత్సరాల లోగా ఈ ఋణాన్ని కైరో ప్రభుత్వం తీర్చాలి.

విద్యుచ్ఛక్తి సరఫరా

హైదరాబాద్ జూన్ 2

కర్నూలు జిల్లా, హిందూపూర్ తాలూకా తూముకుంటలో 11 వ్యవసాయావసరాలకు, 8 గృహావసరాలకు విద్యుచ్ఛక్తి విస్తరించవలసే ప్రతిపాదనను విద్యుచ్ఛక్తిబోర్డు చీఫ్ ఇంజనీరు ఆమోదించి తత్సంబంధమైన పనుల ఖర్చుకై రు 34 550 లను మంజూరు చేశారు.

అలాగే మహబూబ్‌నగర్ సమీపాల్లోని బోయపల్లిగుడ్డు విరంపేటలలో 100 గృహావసరాలకు 8 వ్యవసాయావసరాలకు 50 వీధి దీపాలకు, పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు తాలూకా నిడదవోలులో మూడు వ్యవసాయావసరాలకు విద్యుచ్ఛక్తి సరఫరా ప్రతిపాదన నామోదించి ఖర్చులకై వరుసగా రూ 83,680లను రూ 17,800 లను మంజూరు చేశారు.

కరీంనగర్ జిల్లా సిరిసిల్ల తాలూకా వేములవాడ గ్రామంలో 11 వ్యవసాయావసరాలకు విద్యుత్ సరఫరాచేసే ప్రతిపాదన నామోదించి ఖర్చులకై రు. 20 430 లను మంజూరు చేశారు.

నెల్లూరుజిల్లా, కావలి, కొవ్వూరు తాలూకాలలోని చిన్నరాజులపాలెం (ఖువ్వాల సినిమిసరిహద్దు గ్రామం) ఇసుకపెల్లి గ్రామాలలో 16 వ్యవసాయసరులకు 57 గృహ అవసరాలకు, 10 వీధిదీపాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేసే పథకాన్ని విద్యుచ్ఛక్తిబోర్డు చీఫ్ ఇంజనీర్ ఆమోదించి దీనికై రూ 80,950 లను మంజూరు చేశారు

చిత్తూరు జిల్లా, పుత్తలపట్టులలో ఒక పారిశ్రామిక సంస్థకు విద్యుచ్ఛక్తి సరఫరా చేసే పథకాన్ని కూడా చీఫ్ ఇంజనీర్ ఆమోదించి దీనిఖర్చుకై రూ. 16 950 లు మంజూరు చేశారు.

కర్నూలుజిల్లా, నంద్యాలలో ఒక పారిశ్రామిక సంస్థకు విద్యుచ్ఛక్తి సరఫరా చేసే పథకాన్ని ఆమోదించి, దీనికై రూ. 11 210 లు మంజూరు చేశారు

అనంతపురం జిల్లా, ఘూటి తాలూకాలోని పెద్దవంకలో ఒక పారిశ్రామిక సంస్థకు, ఒక గృహ అవసరానికి విద్యుచ్ఛక్తిని సరఫరాచేసే పథకాన్ని కూడా ఆమోదించి దీనిఖర్చుకు రూ. 14,890 లు మంజూరు చేశారు.

అస్పృశ్యతా నివారణ ప్రగతి

పరిశీలనకు కమిటీ వేయాలని లోకసభలో తీర్మాన ప్రతిపాదన

న్యూఢిల్లీ జూన్ 2

దేశంలో అంటరానితనం ఏమాత్రం నిర్మూలింపబడిందో విచారించేందుకై పార్లమెంటు సభ్యులు, ఇతరులతో కూడుకొన్న ఒకకమిటీని వేయాలని కాంగ్రెసు సభ్యుడొకరు ప్రతిపాదించిన తీర్మానముపై నిన్న లోకసభ అసంపూర్తి చర్చను జరిపింది.

ఈ తీర్మానాన్ని కె.ఎల్. వాల్మీకి (కాంగ్రెసు) ప్రతిపాదించాడు ఈ తీర్మానంలో హరిజనులు అణచబడిన వర్గాలు ఆర్థిక సాంఘిక రాజకీయ విద్యారంగాలలో సాధించిన ప్రగతి నిగూఢాలు దీనివేయాలనికోరబడినది

వెండి, బంగారు ధరలు

నముదాలరాఘవులుగారిచంద్రయ్య

ఫోన్ నెం. 4980

హైదరాబాద్, జూన్ 2

బంగారం 10 గ్రాం	125.50
అశోక్ చిప్	"125-75
సవరను	99-00
వెండి (100)	218-00
వెండి విల్లర	2-27

ఉరగాయలకు పరిశుభ్రమైన

కారపు పొడి

పరిమళమైన ధరలకు లభించును.

మేఘజి జీవరాజ్ షా

బేగంబజార్, హైదరాబాద్

ఫోన్: 4294.

(Saba.)

జూన్ 4, 5, 6, 7 తేదీలు

మ॥ 2-30 గం.

ప్రత్యేక మ్యాట్నీలు

సంఘం (తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, వైజయంతిమాల, అంజలిదేవి.

కమల్ టాకీస్

చాదర్‌ఘాట్

ఫోన్ నెం: 5336.

పంజాబుపాఠశాలలందు తెలుగుతోపాటు మరో 6 భాషలు

బోధనాసౌకర్యాలు కల్పించనున్నట్లు విద్యామంత్రి వెల్లడి

చండీగర్, జూన్ 2

పంజాబు పాఠశాలలలో బెంగాలి, మరాఠి, గుజరాతి, అస్సామి, తమిళము, తెలుగు, మళయాళ భాషల బోధనకు సౌకర్యం కల్పించబడుతుందని పంజాబ్ విద్యామంత్రి శ్రీ యాష్ నిన్న యిచట విలేఖరులకు తెలియజేశారు. ప్రస్తుతం పంజాబు పాఠశాలలందు హిందీ, పంజాబి ఉర్దు ఇంగ్లీషు బోధనకు మాత్రమే సౌకర్యాలున్నవి.

పైన పేర్కొన్న 7 భాషల బోధనకు జిల్లా కేంద్రాలందలి పాఠశాలల ఉన్నత తరగతులలో మాత్రం సౌకర్యాలు కల్పిస్తారు. జాతీయ సమైక్యతా సాధనోద్దేశంలో యీ చర్యకు పూనుకొనున్నట్లుమంత్రి తెలియజేశారు.

అల్జీరియాలో ఓ.ఎ.ఎస్. విప్లవాత్మక చర్యలు

కొన్నిరోజులకై ఆపివేయ బడినట్లు ప్రకటన

అల్జీర్స్ జూన్ 2

ఓ. ఎ. ఎస్. తన విప్లవాత్మక చర్యలను కొన్నిరోజులకై ఆపివేసింది. యూరోపియన్ ముస్లిం జాతీయుల మధ్య అల్జీరియాలోని యూరోపియనుల భవితవ్యంపై ప్రాథమిక చర్చలు ప్రారంభం కాగానే పై నిర్ణయం ప్రకటితమైంది.

అల్జీరియా ప్రాంతీయ పాలక సంఘాధ్యక్షుడు అల్జెర్ రహమాన్ ఫేర్స్ ప్రతినిధులు యూరోపియన్ ప్రతినిధులు యింతవరకే సమావేశమై చర్చలు జరిపినట్లు నిన్న యూరోపియన్, ముస్లిం వర్గాలు ప్రముఖపరచినవి అల్జీరియా ప్రాంతీయ పాలకవర్గం అంగీకారంతో ప్రస్తుతం టునిస్‌లో చర్చలు జరుగుచున్నవని ముస్లింవర్గాల ద్వారా తెలిసింది

జగత్ప్రఖ్యాతినందిన

శతమూలికాదివేవ్వాము

లోహభ్రకసిందూరము 40 రోజులకు, రు/20-

మేహపొడ, సుఖవ్యాధులచే కలుగు బగ్గెమచ్చలు మాన్పి రక్తము శుభ్రపరచి, బలము, నరములపటుత్వము, పుష్టి కలిగించును. స్త్రీలఋతుబాధలు, నెప్పి నష్టసంతానము మాన్పి సంతానము కలిగించును.

శాస్త్రీయమైన ఆయుర్వేదౌషధములు లభించును

శ్రీ భుజంగరాజ్వైద్య శాల

తాళ్లరేవు (ఫోస్టు) తూర్పుగోదావరి జిల్లా.

7 వ సంయుక్త వారం

శ్రీలక్ష్మీ పిక్చర్స్ వారి

పాత్రయజ్ఞం (తెలుగు)

తా: ఎన్.టి. రామారావు, దేవిక, ఎస్ వి. రంగారావు, సావిత్రి, హంగయ్య, బాలకృష్ణ, పద్మనాభం, రాజశ్రీ, మీనాకుమారి.

సాగర్ - హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

లక్ష్మీ - వరంగల్

శశిమహల్ - రాయ్‌చూర్.

మోహన్ - నిజామాబాద్.

—రాజశ్రీ పిక్చర్స్ విడుదల.

8 వ సంయుక్త వారం

ఎస్. డి. నారంగ్స్

బాంబే-కా-చోర్

(8 రీళ్ళు గేవాకలర్‌లో)

దర్శకుడు: ఎస్. డి. నారంగ్

* కిషోర్ కుమార్, హెలెన్, మాలాసిన్హా.

నవరంగ్ — హైదరాబాద్

ప్యారడైజ్ — సికింద్రాబాద్

నేడు 3 ఆటలు: 3-15, 6-30, 9-30.

—మూవీస్ రిలీజ్

2 వ మహత్తర వారం!

క్రిక్కిరిసిన ప్రేక్షకులతో థియేటర్లు నిండిపోవుచున్నవి.

శరత్‌చంద్ర ఛటర్జీస్ అలోక్ భారతీ ప్రొడక్షన్స్:

సాతేలాఖాయ్ (హిందీ)

తా: గురుదత్, ప్రణతిఘోష్, రాజ్‌కుమార్, బిపిన్‌గుప్త, కన్హయ్యలాల్, ఎస్. ఎన్. బెనర్జి, హనీఇరాని, సరోజ్‌ఇరాని మొ:.

పాటలు: శైలేంద్ర — సంగీతం: అనిల్ బిశ్వాస్ — దర్శకత్వం: మహేశ్ కౌల్

ఖుసంత్ - హైదరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-15, 9-30.

మరియు — మోహన్ బారంగాబాద్ — రాజ్‌మహల్ జాల్నా

(Bahar) — త్రెమినీ విడుదల.

14 వ సంయుక్త వారం!

బి. ఎ. ఎస్. ప్రొడక్షన్స్:

భీష్మ

రీగల్ రాహత్‌మహల్

ఖైరతాబాద్ — ముషీరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

మార్కండేయ— వరంగల్

—పూర్ణ రిలీజ్.

నేటి రాత్రి — నేటి రాత్రి

శ్రీ ప్రొడక్షన్స్:

అభిమానము (తెలుగు)

తా: నాగేశ్వరరావు, సావిత్రి, రేలంగి.

అలంకార్- సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 2-45, 6-15, 9-30.

రేపటి నుండి 2 ఆటలు: 6-15, 9-30.

నేటి రాత్రి — నేటి రాత్రి

శ్రావ్యమైన పాటలు: అద్భుత సన్నివేశములు, సొంపైన నృత్యములతో ప్రేక్షకుల నాకర్షించుచున్న మహోజ్వల కథా వస్తువు.

శ్యామ్‌ప్రసాద్ మూవీస్ సమర్పించు

స్వర్ణగౌరి (తెలుగు)

తా: కాంతారావు, కృష్ణకుమారి, పద్మనాభం, సంధ్య, లక్ష్మీదేవి, ఉదయకుమార్.

దర్శకత్వం: వై. ఆర్. స్వామి (ఎమ్. ఎ.) — సంగీతం: ఎమ్. వెంకటరాజు

అశోక్ — హైదరాబాద్. — మనోహర్ — సికింద్రాబాద్.

ఆటలు: 3-00, 6-15, 9-30.

—జగత్ పిక్చర్స్ విడుదల.

ప్రకటన

మైసూర్‌లోని అఖిల భారత పట్టు పరిశ్రమ శిక్షణ సంస్థలోని పట్టు పరిశ్రమలో (సెరికల్చర్) శిక్షణ పొందడానికి దరఖాస్తులు కోరబడుచున్నవి. సంవత్సరము పాటు ఇచ్చే యీ శిక్షణ 1962 అక్టోబరు ఒకటవ తేదీనుంచి ప్రారంభమవుతుంది. కోర్సులు, వాటికి నిర్ణయించిన అర్హతలు మొదలైనవి యీ క్రింద ఇవ్వబడినవి.

1. హయ్యర్ కోర్సులు
   - అ. సీట్ల సంఖ్య ... 4
   - ఆ. అర్హతలు: గుర్తింపబడిన విశ్వవిద్యాలయంలో వృక్షశాస్త్రాన్ని గాని జంతుశాస్త్రాన్ని గాని ముఖ్య విషయముగా తీసుకొని బి. యస్. సి. (అగ్రికల్చర్)లో సైన్సు డిగ్రీని పొంది ఉండాలి.
2. లోయర్ కోర్సులు
   - అ. సీట్ల సంఖ్య ... 6
   - ఆ. అర్హతలు: మెట్రిక్యులేషన్ లేక హెచ్. యస్. సి. లేక యస్. యస్. యల్. సి.
3. ముల్కీ సర్టిఫికెట్టు ఉన్న తెలంగాణా ప్రాంతానికి చెందిన అభ్యర్థులు మాత్రమే పై కోర్సులకు దరఖాస్తు చేయాలి.
   - అ. 1-10-1962 తేదీ నాటికి అభ్యర్థి వయస్సు 28 సంవత్సరాలకు మించకూడదు.
   - ఆ. ఈ సంస్థలో ప్రవేశానికి అభ్యర్థులను తుది పారిగా నిర్ణయించే ముందు ఈశాఖ నిర్వహించే ఇంగ్లీషు పరీక్షలో అభ్యర్థులుత్తీర్ణులు కావాలి.
   - ఇ. ఎన్నికయిన అభ్యర్థులకు నెలకు రూ. 75 ల స్టయిఫండు, హైదరాబాదు నుంచి మైసూర్‌కు రానూ, పోనూ మూడవ తరగతి ఛార్జీలు ఇవ్వబడతాయి.
   - ఈ శిక్షణ పూర్తయిన పిదప క్షేమకరమైనా ఉద్యోగము ఇచ్చినట్లయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వములో 5 సంవత్సరాలకు తక్కువ గాకుండా సేవచేయగలమని అభ్యర్థులు నిర్ణీత ఫారములలో ఒక బాండ్ రాసి ఇవ్వాలి.
   - ఉ. హయ్యర్ కోర్సులలో శిక్షణ పూర్తయిన అభ్యర్థులు రూ. 125-200 ల వేతనముపైన, లోయర్ కోర్సులలో శిక్షణ పూర్తయిన అభ్యర్థులు రూ. 80-4-100-5-185ల వేతనముపైన ఉద్యోగాలలో నియామకానికి అర్హులవుతారు.
   - ఊ. షెడ్యూలు జాతులు, షెడ్యూలు కులాల అభ్యర్థులకు ప్రాముఖ్యత ఇవ్వబడుతుంది.

అవసరమైన అర్హత సర్టిఫికెట్ల అటెస్టెడ్ కాపీలతో దరఖాస్తులను ఈ [illegible] 1962 జూన్ 15 వ తేదీన గాని అంతకు [illegible] పంపాలి

వాణిజ్య పరిశ్రమల డైరెక్టరు,
ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు-1.

మంచి అనుభవము గల
జంట్స్ టైలర్
కావలెను
సంప్రదించండి:
రామ్ డ్రెసెస్
21/1 ఇండస్ట్రియల్ ఏరియా,
అబిడ్స్, హైదరాబాద్.
[A. A.]

ఎవరెస్టు శిఖరారోహణకు యత్నించిన 2వ భారతజట్టు

మంచు - తుఫాను, అననుకూలవాతావరణంవల్ల తిరుగుముఖం

న్యూఢిల్లీ, జూన్ 2

ఎవరెస్టు శిఖరారోహణకు ప్రయత్నించిన భారతీయ రెండవ జట్టుశిఖరము నధిరోహించుటలో విఫలమై తిరుగుముఖం పట్టిందని యిచటికి సమాచారమందింది.

మేజర్ జస్ డియాస్ నాయకత్వాన శిఖరారోహణజట్టు 28,600 అడుగుల యెత్తుకు వెళ్ళగలిగింది. ఇంకా 428 అడుగులుముందుకుపోగలిగినచో శిఖరాన్ని అధిరోహించేవారే కాని వాతావరణం అనుకూలించక భారీమంచు తుఫానుగూడా మొదలైనందున తిరుగుముఖంపట్టాల్సివచ్చింది.

శిఖరారోహణకు తుదిప్రయత్నం చేయుటకు భారతీయ బృందం 28,000 అడుగుల యెత్తున మూడు రాత్రులు గడిపింది- మే 28న 27,900 అడుగుల యెత్తున శిఖరారోహణ బృందం 7వ శిబిరాన్ని నెలకొల్పి వాతావరణం అనుకూలించనందున మే 30 వరకు వేచియుండి వాతావరణం యెంతకూమారనందున ఆరోజు ఉదయం 7 గంటలకు పురోగమించుటకు యత్నించారు. వాతావరణం యింకా విషమించినా మధ్యాహ్నం 2 45 వరకు ప్రయత్నం సాగించారు. చివరకు విసిగి రాత్రి 10 గంటలకు 7వ శిబిరానికి తిరిగి రావల్సి వచ్చింది.

గతరాత్రియే సహాయకబృందంతో శిఖరారోహణజట్టు అడ్వాన్సు బేస్ క్యాంప్‌ను చేరగలిగింది- ఈ రోజు వాతావరణం యింకా విషమించనున్నందున తిరిగి ప్రయత్నించుటకు బృందనాయకులు పూనుకోలేదు-

గత 40యేండ్లలో ఎవరెస్టు శిఖరారోహణకు 12 పర్యాయాలకుపైనే ప్రయత్నం జరిగింది- 1953లో బ్రిటన్ నాయకత్వాన ఒక బృందం, 1956లో స్విస్ శిఖరారోహణబృందం, 1960లో చైనాబృందం శిఖరాన్ని అధిరోహించాయి- 1960లో శిఖరారోహణకు యత్నించిన భారతీయబృందం 28,800 అడుగుల యెత్తువరకు వెళ్ళి వాతావరణం అనుకూలముగా లేనందున తిరిగి వచ్చింది-

భారతీయ రెండవ శిఖరారోహణ బృందం ఫిబ్రవరి 14న న్యూఢిల్లీనుండి బయలుదేరి యుండెను-

పరిషత్ సోషల్ వెల్ఫేర్‌శాఖ కృషి

మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్తు అధ్యక్షుని సమీక్ష

మహబూబ్‌నగర్, జూన్ 2

మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్తు సాంఘిక సంక్షేమశాఖ స్థాయీసంఘం తనకు సంక్రమించిన అవకాశాలమేరకు పురస్కరించుకొని జిల్లాలోని గ్రామీణుల జీవనస్థాయిని పెంపుచేయుటకై కృషి చేస్తున్నది.

జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ కె. రామచంద్రారెడ్డి ఎం. ఎల్. సి. అధ్యక్షతన గతనెల 29 న జరిగిన పరిషత్తు సాంఘిక సంక్షేమశాఖ స్థాయీసంఘ సమావేశంలో ఈశాఖ నిర్వహిస్తున్న [illegible] కృషిని ఆయన సమీక్షించి యీక్రింది వివరాలను అందచేశారు.

జిల్లాలో అమలుపరచ నిర్దేశించిన సాంఘిక సంక్షేమ పథకాలు వాటి నిర్వహణకు ప్రత్యేకించిన నిధులు ఈ సంవత్సరంలో ఆయా పంచాయతీ సమితులకు బదిలీ చేయబడతాయి. మంచినీటిబావులు త్రవ్వడానికి రు. 14 వేలు వెచ్చింపబడతాయి. స్వవసాయ పనుల కుపయోగపడే యెడ్లను రైతులకు సరఫరా చేయుటకు రూ 8400 లు, విద్యార్థులకు పుస్తకాలు స్టేషనరీ కొనుక్కొనుటకు రూ 8 వేలు ఆర్థిక సహాయంగా యివ్వబడుతాయి. హరిజనులకు కమిటీమంజూరుచేసిన నివేశన స్థలాలకు సంబంధించినభూమి స్వాధీనపు ప్రతిపాదనలను జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి స్థాయీసంఘ సమావేశంలో అందచేశారు- విద్యార్థులకు పరీక్షలతంత్రింద రూ 851 లు మంజూరుచేస్తూ పుస్తకాలు, స్టేషనరీ మొదలైనవాటికింద రూ 1340 లను స్థాయీసంఘం కేటాయించింది-

వెనుకబడ్డ తరగతులకుచెందిన విద్యార్థుల పాత స్కాలర్‌షిప్పులను పునరుద్ధరించుచూ వాటికొరకు రూ 6870 లను స్థాయీసంఘసభ్యులు మంజూరు చేశారు- షెడ్యూల్డు కులాలకుచెందిన విద్యార్థులకు కొత్తస్కాలరు షిప్పులు యివ్వడానికై రు12,012 లు, వెనుకబడ్డ తరగతులకు చెందిన విద్యార్థుల స్కాలర్‌షిప్పులుకొరకు రూ 1178) లు సమావేశంలో మంజూరు చేయబడినవి. జిల్లాపరిషత్తు అధ్యక్షులు మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో జరిగినకృషి ప్రోత్సాహకరంగా వున్నదన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు- భవిష్యత్తులో జిల్లా వాసుల జీవనస్థాయి యింకా పెంపుకావడానికి తగుకృషి జరుగగలదన్న ఆశాభావాన్ని ఆయన వెల్లడించారు-

సర్వోదయ మండలితో సాధుజీ తెగతెంపులు

మద్యనిషేధ ఉద్యమ ప్రచారం ఇతోధికం చేయడానికి

హైదరాబాద్, జూన్ 2

దండిపత్యాగ్రహి శ్రీ సాధుసుబ్రహ్మణ్యం భూదాన నవనిర్మాణ ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. సర్వోదయ మండలితో ఆయన తన సంబంధాన్ని కూడా వదులుకున్నారు.

తెలంగాణలో కూడా సత్వరము మద్యనిషేధం అమలుపరచడానికి సమర్థవంతగా ప్రజాభిప్రాయాన్ని సమీకరించడానికి తన కృషిని కేంద్రీకరించే నిమిత్తం ఆయన ఈచర్యలుతీసుకున్నానని తెలుస్తున్నది.

హిందూ మతాదాయ ధర్మాదాయ సంస్థల పరిశీలనసంఘం నివేదిక

కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖకు సమర్పణ

న్యూఢిల్లీ, జూన్ 2

హిందూమతాదాయ, ధర్మాదాయ సంస్థల పరిశీలన సంఘం నివేదికపై ఆ సంఘం సభ్యులు సంతకాలు చేశారు. ఇది దాదాపు ఏకగ్రీవ నివేదిక, ఈ నివేదిక కేంద్ర ప్రభుత్వ న్యాయ మంత్రిత్వశాఖకుఅందచేయబడింది. ఈ సంఘం అధ్యక్షులు డా॥ సి. పి. రామస్వామి అయ్యర్, మరోఇద్దరు ఇతరసభ్యులు ఈ నివేదికపై సంతకాలు చేశారు. మరోఇద్దరు సభ్యులు ఈ నివేదికకు ఇంతకుముందే తమ ఆమోదం తెలిపారు.

ముగ్గురుసభ్యులు ఈ నివేదికకు అనుబంధ వివరణలు అందచేసి ఉన్నప్పటికీ మొత్తంమీద ఈ నివేదికకు సర్వసభ్య ఆమోదం లభించింది.

3వ ప్రణాళికాకాలంలో అదనముగా 70లక్షల టన్నుల బొగ్గు

ఉత్పత్తిచేస్తామని ప్రయివేటు రంగం ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 2

బొగ్గుపరిశ్రమను ప్రైవేటు రంగం తృతీయ పంచవర్ష ప్రణాళికాకాలంలో అదనముగా మరో 70 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేస్తానని ప్రకటించిందని యిక్కడ తెలియవచ్చింది.

భారత ప్రభుత్వం శాస్త్రీయకరంగా యిందుకు ఆమోదం తెలిపిందనీ తదనుగుణంగా ప్రపంచ బ్యాంకు ఋణం కోటా యించగలదనీ తెలుస్తోంది.

తృతీయ ప్రణాళికాకాలంలో 8 కోట్ల 70 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిచేయాలని లక్ష్యంనిర్దేశించారు. ద్వితీయప్రణాళికలో లక్ష్యం కంటె యిదిరెండుకోట్ల 70లక్షలటన్నులు హెచ్చు.

తృతీయ ప్రణాళిక బొగ్గు ఉత్పత్తుల లక్ష్యాన్ని పునః నిర్దేశించే విషయాన్ని గురించి భారత ప్రభుత్వం పరిశీలన జరుపుతున్నట్లు తెలుస్తోంది.

బిర్లాభవనాన్ని జాతీయం చేయాలని సోషలిస్టులఅభ్యర్థన

లోకసభనుండి ముగ్గురుసభ్యుల వాకౌట్

న్యూఢిల్లీ, జూన్ 2

మహాత్మాగాంధీ హత్యచేయబడిన బిర్లా భవనాన్ని జాతీయంచేయాలను సంశయంపై లోకసభలో చర్చకు విఫలయత్నంచేసిన ముగ్గురు సోషలిస్టు సభ్యులు నిన్న వాకౌట్ జరిపారు.

పంజాబ్ తదితర ప్రాంతాలనుండి వచ్చినకొందరువ్యక్తులు బిర్లాభవనాన్ని జాతీయం చేయాలను అభ్యర్థన పత్రాన్ని పార్లమెంటుకు సమర్పించుటకురాగా వారిని భవనఆవరణలోకి రానీయలేదనిజేవణతెలుపుతూ వీరు వాకౌట్ జరిపారు.

200 మంది సోషలిస్టులు నిన్న నగర ముఖ్యవీధులగుండా "బిర్లా భవన్ హమారా హై" అను నినాదాలు చేస్తూవూరేగిఆతర్వాత భవనంముందు గూడా ప్రదర్శనలు జరిపారు. బిర్లా భవనాన్ని జాతీయం చేయాలనియే వీరు అభ్యర్థించారు.

జడ్చర్ల సమితి సాధించిన ప్రగతి

మహబూబ్‌నగర్, జూన్ 2

జడ్చర్ల పంచాయతీ సమితి 1961-62 లో 86 నూతులు మంజూరు చేసింది. సమితి గ్రామాలలో 5 ప్రైవేటు బోళ్ల పెంపకపు కేంద్రాలు నెలకొల్పబడినవి. 18,022 పశువులకు వైద్యచికిత్స చేయబడినది. 6 మైళ్ళ పొడవుగల అప్రోచ్‌రోడ్లు నిర్మించబడినవి. సహకార సంస్థలలోని సభ్యులకు రూ 1,85,947 లు మొత్తం ఋణంగా యివ్వబడినది రూ 8,517 లు సహకారసంస్థలకు షేరుధనంగా సేకరించబడినది. కుట్టు అల్లికపనులలో 20 మంది మహిళలకు శిక్షణ యివ్వబడినది. అభివృద్ధి కార్యక్రమాల అమలుకు వెచ్చించిన రూ 59,802 లలో రూ 9,585 లు మొత్తం ప్రజలనుంచి విరాళంగా స్వీకరించబడినది. సమితి గ్రామాలలో అమలు పరచబడ్డ వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలసహకారం పుష్కలంగా లభించింది.

1962 రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో జనవరి 26 నాటి రాత్రి జంటనగరాలలోని భవనాలను దీపాలతో అలంకరించుటలో హైదరాబాదు నిజాం క్లబ్, సికింద్రాబాదు ప్రాగా టూల్సు కార్పొరేషన్ ప్రథమ ద్వితీయ స్థానాలాక్రమించాయి. వీటిని ప్రథమ ద్వితీయ బహుమతులుగా రూ 150 లు, రూ 100 లు యివ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించింది.

(మొదటిపేజీ తరువాయి)

ఎం.ఏ. రివిజియన్, కల్చర్ [ఫయినల్]

240 రెండవ శ్రేణిలో ఉత్తీర్ణత

మరాఠి [ప్రీవియస్]

554 55 56 57.

ఫయినల్

ద్వితీయ శ్రేణి

146 47 48 49 50.

ఫిలాసఫి [ప్రీవియస్]

601 4 5 6 7

ఫయినల్

206 రెండవశ్రేణిలో ఉత్తీర్ణత-

తృతీయ శ్రేణి

202 3 4 5 8

బి.ఎస్.సి. పార్టు-2 [3వై.డి.సి.]

బి-ఎస్-సి- పార్టు-2 [3వై-డి-సి] పరీక్షలో ప్రథమశ్రేణియందు ఉత్తీర్ణులయిన వారి నంబర్లు మెరిట్ వారీగా దిగువ నియబడినవి:

5278 జి- ఆనంద్ స్వరూప్
5534 ఎల్- శ్రీనివాసరావు
3797 4347 4365 4330 4970 4343 4333 3845 3812 5220 4642 [4372 4379] [3842 3948 3949] 4332 5284 4344 4329 4340 5615 4073 5682 4337 4215 5616 4373 3919 5207 4565 3907 3795 4644 4726 [5378 4335]-

బి.ఎస్.సి. పార్టు-2(3 వై.డి.సి.) ఫిజిక్సు ఒక ఐచ్ఛికాంశంగా

1962 మార్చిలో ఉస్మానియావిశ్వవిద్యాలయం నిర్వహించిన బి.ఎస్.సి. పార్టు-2 [3 వై.డి.సి.] పరీక్షా (ఫిజిక్సు ఒకఐచ్ఛిక అంశంగా) ఫలితాలు దిగువ నియబడినవి:

ప్రథమ తరగతి

4073 4329 30 32 33 35 37 40 43 44 47 65 72 73 4642 44 5278 84 5534.

ద్వితీయ తరగతి

4067 69 71 77 4182 4336 38 41 42 51 58 76 4631 33 35 36 37 43 49 5248 64 79 85 5300 50 54 60 5529 5611 76 5703 4 5 78 6112 13 18 82.

పాస్ తరగతి

4066 68 70 72 76 86 87 91 92 94 96 99 4164 66 72 77 90 91 4339 50 53 67 4632 41 45 5244 50 52 53 54 55 57 58 68 71 76 77 86 89 91 5302 49 51 53 79 5538 5603 7 9 77 78 5737 45 46 47 48 51 77 79 5914 43 61 65 89 6114 23 27 34 45 47 49.

ఫిజిక్సు, కెమిస్ట్రీలో మాత్రమే ప్యాసయినవారు

4065 74 79 82 84 95 4183 99 4200 4345 48 52 60 71 4638 40 51 5287 95 5303 82 83 5535 40 5674 6121 75 6225 26.

ఫిజిక్సు, జియాలజీలో మాత్రమే ప్యాసయినవారు

5242 47 49 69 70 5355 61.

ఫిజిక్సు, లెక్కల్లో మాత్రమే ప్యాసయినవారు

5736 43 52.

లెక్కలు, కెమిస్ట్రీలో మాత్రం ప్యాసయినవారు

4090 4162 4647 5528.

లెక్కలు, జియాలజీలో మాత్రం ప్యాసయినవారు

5364 5739 49 6101.

ఫిజిక్సులో మాత్రమే ప్యాసయినవారు

4063 4356 4650 5345 46 56 5605 5964 6130 84.

కెమిస్ట్రీలో మాత్రమే ప్యాసయినవారు

4075 78 81 88 89 98 4165 76 80 86 88 89 97 4331 34 49 74 77 4634 5282 83 88 93 94 96 97 5380 5537 39 5675 79 5915 25 60 6050 6135 72 79 83.

లెక్కల్లో మాత్రమే ప్యాసయినవారు

5243 5358 5741 42 44 5919 6133.

జియాలజీలో మాత్రమే ప్యాసయినవారు

5359 6115 36.

బి.ఎస్.సి. నర్సింగ్

మొదటి పరీక్ష

ఉత్తీర్ణులైనవారు: 1 2 4 5 6 8 11 13 14 15 16 17 18 19 20 21 22 23 24 మరియు 25.

రెండవ పరీక్ష

ఉత్తీర్ణులైనవారు: 26 27 29 31 32 33 35 38 39 40 41 మరియు 42.

మూడవ పరీక్ష

ఉత్తీర్ణులైనవారు: 43 44 45 46 మరియు 47.

గత ఏప్రిల్ లో జరిగిన ఉస్మానియా ఎల్ ఎల్. బి. [ప్రీవియస్, ఫైనల్] పరీక్షా ఫలితాలు వార్తల తేదీ పత్రికలలో ప్రచురింపబడుతవి.

బోధన్ తాలూకా సహకార సంఘాల కార్యకర్తల సదస్సు

(మా విలేఖరి)

నిజామాబాద్, జూన్ 2

బోధన్ తాలూకాలోని సహకార సంఘాల కార్యకర్తల సదస్సు ఈ నెల 8 వ తేదీన స్థానిక గాంధీ పార్కులో ఏర్పాటుచేయబడినది. సహకార సంఘ ప్రముఖ కార్యకర్త శ్రీ పండిత శివలింగను సన్మానించుటకు కూడా ఏర్పాటుచేయబడినది. ఈసదస్సులో హైద్రాబాద్ ఎపెక్సు బ్యాంకు అధ్యక్షులు శ్రీ కె. అచ్యుతరెడ్డి. శ్రీమాధవరావు అవ్వారి, శ్రీకొండాలక్ష్మణ్, డా॥ కె.వి.రెడ్డి మొదలగు ప్రముఖులు పాల్గొంటారు.

సెంట్రల్ రైల్వే
టెండరు నోటీసు

నెం: 58/ 5/ 1962/ క్యాటరింగ్/ ఎస్ సి అండ్ కె. జి. కె/ 88

1-7-1962 నుండి ప్రారంభించి 8 మాసములకు విడివిడిగా సికింద్రాబాదువద్ద (కంట్రాక్టు అంచనా విలువ రు 8000/-) మరియు జాజీపేట క్యాటరింగ్ యూనిట్ వద్ద (కంట్రాక్టు అంచనా విలువ రు. 4000/-) గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ డైనింగ్‌కార్ సర్వీసులకు, ఉల్లిగడ్డ, అలుగడ్డ సప్లయి చేయుటకుగాను సెట్టుకు రు. 2/-చెల్లించి వ్యక్తిగతముగాను లేక పోస్టు ద్వారా సికింద్రాబాదు డివిజనల్ సూపరింటెండెంట్ (క్యాటరింగ్) కార్యాలయములో లభించు నిర్ణీత ఫారములో టెండర్లు కోరబడుచున్నవి.

నమూనాలతో టెండర్లు సీల్డు కవరులో పంపవలెను. టెండర్లు 15-6-1962 మధ్యాహ్నం 15-0 గం॥ తీసుకోబడి ఆదేరోజు మధ్యాహ్నం 16-15 లకు తెరువబడును.

సెంట్రల్ రైల్వే
నోటీసు

సికింద్రాబాదు అన్‌కనెక్టెడ్ గుడ్స్ ఆఫీసులోని నోటీసు బోర్డుపైన ప్రకటించిన జాబితా ప్రకారము, సికింద్రాబాదు గుడ్స్ ఆఫీసులో పడివున్నట్టి ఆక్షేపణ, హక్కులేనట్టి వస్తువులను భారత అధ్యక్షుని తరపున ఇండియన్ రైల్వేస్ చట్టపు 55 అండ్ 56 సెక్షన్ల ప్రకారము 24-6-1962 ఆదివారము ఉ॥ 10-0 గం॥ బహిరంగ వేలములో అమ్మబడును. రైల్వేవారు వేలమునకు సంబంధించిన వస్తువులరకము, పరిమాణము సరైనదని చెప్పుటకు బాధ్యత వహించరు. అయితే వేలమునకు గల వస్తువుల నిలిపి వేయుటకు హక్కు గలిగి ఉన్నారు. అమ్మకమునకుగల వస్తువులను 23-6-62 శనివారం ఉదయము 11-0 మంది 1-0 గం॥ సా॥ 2-0నుండి 5-0గం॥ మధ్య తనిఖీ చేసుకోవచ్చును.

8-6-62 శుక్రవారం గొప్ప విడుదల

"బైజుబావరా" గూంజ్ ఉఠీ షహనాయ్- విజయభట్

చిత్రముల నిర్మాతలు మరొక మహత్తర చిత్రమును సమర్పించుచున్నారు

హరియాలి-ఔర్-రాస్తా

చలనచిత్రరంగంలో ప్రముఖ సంగీత దర్శకుడు:
శంకర్ - జైకిషన్.

డా॥ మాలాసిన్హా, మనోజ్, శశికళ, ఓంప్రకాష్, హెలెన్.

ఐనంత్- హైదరాబాద్: ఫోన్: 84472.

ప్యారడైజ్- సికింద్రాబాద్: ఫోన్: 72964

ఉన్నత తరగతులకు ఉ॥ 10-0 నుండి 1-0 గం॥ మరియు ఆటల సమయములలో అడ్వాన్సు బుకింగ్.

—శ్రీ మన్ పిక్చర్స్ విడుదల.

శ్రీ ప్రకాశ్ పిక్చర్స్ కృత
హరియాలి ఔర్ రాస్తా

ఇంపైన పాటలు, సొంపైన నృత్యములు
ఆహ్లాదకరమైన వినోదము నిచ్చు
కమ్మని హాస్యరస చిత్రం.

భగ్ వాన్ బ్రదర్స్:

షోలా-జో-భడ్‌కే

డా॥ సురేష్, రాధిక, అన్వర్, భగ్‌వాన్, పూర్ణిమ.

దర్శకత్వం:- భగవాన్.

ప్రేక్షకులతో థియేటర్లు క్రిక్కిరిసి పోవుచున్నవి.

స్టేట్ టాకీస్ నయాపూల్. తాజ్‌మహల్ మల్లేపల్లి.

ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

బాక్స్ ఆఫీస్ తెరిచి.

4వ సంయుక్త వారం!

అధునాతన స్త్రీ యొక్క సాంఘిక సేవను అద్భుతంగా చిత్రించిన చిత్రం

రాజశ్రీ ప్రొడక్షన్స్

* ఆరతి *

దర్శకత్వం: పాణి మజుందార్ | సంగీతం: రోషన్ | పాటలు మజ్రూ

డా॥ అశోక్‌కుమార్, మీనాకుమారి, ప్రదీప్‌కుమార్, శశికళ, పీస్‌కన్‌వల్, జాగిర్దార్, రాజేంద్రనాథ్, విజయచౌదరి, మహమూద్.

రాయల్ హైదరాబాద్ | మినర్వా సికింద్రాబాద్

నేడు 3 ఆటలు: 3-00, 6-15, 9-30.

మరియు స్టేట్ బారంగాబాద్ | తీరందాజ్ గుల్బర్గా | దీపక్ లాతూర్

12 వ సంయుక్త వారం

1962 లో విడుదలయిన అత్యుత్తమ చిత్రం!

కమల్ హైదరాబాద్ | రాజేశ్వర్ సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-00, 9-30.

శ్రీనివాస్ వరంగల్ | అశోక్ నిజామాబాద్

8-6-62 శుక్రవారం మధ్యాహ్నం 12-30 కు

ప్యాలెస్‌లో ప్రారంభం

ఈ చిత్రము కొఱకు మీరు ఎంతోకాలము నుండి ఎదురుచూస్తున్నారు

ఉత్సాహము- వినోదము నిచ్చు చిత్రం

నిటి పిక్చర్స్ వహ్ క్యా బాత్ హై

డా॥ పద్మిణీకపూర్, బిహారీరాయ్, నిమి, అభిజిట్టాచార్య, కె. ఎన్. సింగ్, మోహన్ ఛోటి, మాయతి, టున్ టున్

నిర్మాత & దర్శకుడు: హరి వాలియా | సంగీతం: రోషన్

ప్యాలెస్- హైదరాబాద్ | చిత్రా- సికింద్రాబాద్

—రూపం పిక్చర్స్ విడుదల.

Edited Printed and Published by N. Narotham Reddy M.A. for the Golkonda Publication Ltd Golkonda Printing Press Hyderabad A P